సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com/leaderramanamurthy/

శనివారం • 24 ఫిబ్రవరి 2018 । సంపుటి : 20 సంచిక : 208 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

బాబు గొప్ప.. జాబు దిబ్బ





పేరు గొప్ప ఊరు దిబ్బ' అన్న సామెత విశాఖపట్నానికి అక్షరాలా వర్తిస్తుంది. ఏడాదికొక్కసారి కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇం డియన్ ఇండస్ట్రీ (సీఐఐ) పేరుతో కోట్లాది రూపాయల ఖర్చు వల్ల విశాఖపట్నానికి పేరు వచ్చింది గాని విశాఖకు ఒక్క పరిశ్రమ రాలేదు. వెయ్యి, లక్షల కోట్లు విశాఖకు పెట్టుబడులు వచ్చేస్తున్నాయని గత మూడేళ్లుగా దేశమంతా మారుమోగి పోతుంది. కానీ ఇక్కడ ప్రస్తుత పరిస్థితి చూస్తే ఒక్క పరిశ్రమ కూడా రాలేదు. ఉపాధి లేక యువత విల్లవిల్లాడుతున్నారు. ఇక ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ కోర్సులు చదువుకున్న విద్యార్థులైతే సెక్యూరిటీ ఉద్యోగాలు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. వేలాది మంది యువత ఉత్తరాంధ్రలో ఉద్యోగుల కోసం కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు. ఎక్కడ అవకాశం వస్తే అక్కడకు పొట్టకూటి కోసం వలస పోతున్నారు. పరిస్థితి ఈ విధంగా వుండగా, కొన్ని టీవీల్లోను, పత్రికల్లోనూ అబ్బో ఇన్ని కోట్లు పెట్టుబడులు, లక్షల ఉద్యోగాలు వస్తున్నాయని గత మూడేళ్లుగా ఊక దంపుడు వార్తలు వస్తున్నాయి. ఈ 24న జరిగే సదస్సుకు సంబంధించి గత వారం రోజులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు గాని, మంత్రులు గాని, రెండు ఏళ్లలో ఎన్ని పరిశ్రమలు, ఉద్యోగాలు వచ్చాయని చెప్పలేకపోతున్నారు.

ఉత్తరాంధ్రకు ఒక్క పరిశ్రమ రాలేదు

ఒక్క ఉద్యోగం కూడా నోచుకోని యువత • పెట్టుబడులన్నీ మాటల్లోనే

న్యూస్‌లీడర్ / విశాఖపట్నం

పరిశ్రమలతో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చు కుంటున్న అవగాహనా ఒప్పందాల తీరు చూస్తే.. ఎంతో ఆర్భాటంగా ప్రచారం చేసుకోవడం, ఖరీదైన వేదికలపై సూటు బూటు వేసుకున్న వాళ్లతో కాగితాలు మార్చుకోవడం తప్పితే ఇంత వరకు ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఒక్క పరిశ్రమ కూడా స్థాపనకు నోచుకోలేదు. అంతెందుకు కనీసం శంకుస్థాపన కూడా జరగలేదు. చంద్రబాబు నాయుడు ఎంతసేపు తనకు అనుకూలమైన పత్రికల్లో ప్రకటనలు మిగతా 3లో ▶

ఉద్యోగాలొచ్చినా ఉంటారన్న గ్యారంటీ లేదు



జాబ్ మేళాలు నిర్వహించి పరిశ్రమల్లో ఉద్యోగాలు వచ్చేలా చేసినా అభ్యర్థులు ఆ ఉద్యోగాల్లో ఎన్నాళ్లు ఉంటారో గ్యారంటీ లేకుండా పోయింది. ఇటీవలే నా కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించాం. చాలా మందికి వివిధ పరిశ్రమల్లో ఉద్యోగాలు వచ్చాయి. అందరూ జాబ్‌లో చేరారు. అయితే ఉద్యోగాలు ఎలా ఉన్నాయనేది తెలుసుకోవడానికి రెండు నెలల తర్వాత సమీక్ష చేస్తే ఆశ్చర్యపోయా. ఉద్యోగాలు వచ్చిన వారిలో 80 శాతం మంది వాటిని విడిచిపెట్టేశారు. విధులు బాగోకపోవడం వలనో లేక ఇస్తానన్న చోట కాకుండా దూర ప్రాంతాల్లో ఉద్యోగాలు ఇవ్వడం వలనో యువత ఉద్యోగాలను విడిచిపెడుతున్నారు. సంతృప్తికరంగా లేని ఉద్యోగాలు ఇవ్వడానికి మేళాలు నిర్వహించడం దేనికి. యువతకు వారివారి స్థాయి, అర్హతలు, అవసరాలకు అనుగుణంగా ఉద్యోగాలు ఇచ్చేలా జాబ్‌మేళాలు నిర్వహిస్తే బాగుంటుంది.

– కంభంపాటి హరిబాబు, విశాఖ ఎంపీ

లూలుపై అఖిలపక్షం ఆగ్రహం



లూలూ ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద అఖిలపక్ష నేతల నిరసన - ఫొటోగ్రాఫర్ / న్యూస్‌లీడర్

లూలు కోసం విశాఖ లూటీ

ఒప్పందం ప్రజా వ్యతిరేకం

• మంత్రులు, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిపై ఒత్తిడి తేవాలి
• అఖిల పక్ష నాయకులు డిమాండ్

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్:

లూలు కోసం విశాఖను లూటీ చేస్తున్న టీడీపీ ప్రభుత్వం గద్దె దిగాలని ప్రతిపక్ష నాయకులు డిమాండ్ చేశారు. వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీల నాయకులు నగరంలో జీవిఎంసీ గాంధీ పార్కులో శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వైకాపా తూర్పు నియోజకవర్గ నాయకుడు వంశీకృష్ణ మాట్లాడుతూ, సామాన్యలకు ఉపయోడపడని అంతర్జాతీయ షాపింగ్ మాల్స్ కోసం ప్రపంచంలోనే పేరుగాంచిన విశాఖ తీరప్రాంతం నడిబొడ్డున కోట్ల రూపాయాలు విలువచేసే స్థలాన్ని ధారాదత్తం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన ప్రభుత్వం, సిఆర్‌జెడ్ నిబంధనలకు వ్యతిరేకంగా తీరప్రాంతాల్లో భారీ నిర్మాణాలను ఎలా ప్రోత్సహిస్తుందని ప్రశ్నించారు. విశాఖ ప్రజలు లూలూ ఒప్పందాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని, ప్రభుత్వం దీనిని ప్రజాభిప్రాయంగా పరిగణించి తక్షణం ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అత్యంత విలువైన మిగతా 2లో ▶

ఇండిగో.. ఇగో..

సమయానికి ముందే వచ్చినా అనుమతించని సిబ్బంది

ప్రయాణికుడికి భంగపాటు



హైదరాబాద్: దేశీయ ఎయిర్ క్యారియర్ ఇండిగో మరో నిర్వాకం వెలుగులోకి వచ్చింది. సమయానికి ముందే వచ్చినా ఆలస్యమైందని చెప్పి విమానం ఎక్కకుండా వైమానిక సిబ్బంది ఓ ప్రయాణికుడిని అడ్డుకున్న వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఫిబ్రవరి 21వ తేదీన చోటు చేసుకోగా.. సిబ్బంది వైఖరిపై మండిపడుతూ బాధితుడు ఒక వీడియోను సోషల్ మీడియాలో మిగతా 2లో ▶

హెచ్1 బి వీసా మరింత కఠినం

వాషింగ్టన్ :

హెచ్ 1 బీ వీసాల విధానాన్ని మరింత కఠినతరం చేస్తూ అమెరికా ప్రభుత్వం కొత్త విధానాన్ని అమలు చేయనుంది. వీసా జారీ ప్రక్రియ మరింత కఠినతరం చేస్తూ ట్రంప్ ప్రభుత్వం కొత్త విధానాన్ని జారీ చేసింది. మూడు సంవత్సరాల పాటు అమలయ్యే వీసాలను జారీ చేసే సంప్రదాయాన్ని రివర్స్ చేస్తూ సంచలనం నిర్ణయం తీసుకుంది. ఈ విధానం జారీ చేసే వీసాలు కొంత కాలంమాత్రమే చెల్లుబాటయ్యేలా చేయన్నానున్నారు. కేవలం మూడు సంవత్సరాలలోపేనని స్పష్టం చేసింది. కొత్త విధానం ప్రకారం, వీసా పొడిగింపు సమయంలో థర్డ్‌పార్టీ వర్క్‌సైట్‌లో హెచ్ 1 బీ వీసా ఉన్న ఉద్యోగి ప్రత్యేక వృత్తిలో నిర్దిష్టమైన, మిగతా 2లో ▶



ఏసీబీ వలలో మైన్స్ సర్వేయర్

రూ.50 వేలు లంచంతో పట్టుబడ్డ వైనం



విశాఖక్రైం,న్యూస్‌లీడర్:

పరవాడ మండలం రావాడలో ఒక క్వారీ వ్యవహారానికి సంబంధించి 50వేల రూపాయల లంచం తీసుకుంటూ మైన్స్ సర్వేయరు ఒకరు శుక్రవారం ఏసీబీకి చిక్కారు. ఏసీబీ డీఎస్పీ రామకృష్ణ ప్రసాద్ అందించిన వివరాల ప్రకారం విశాఖ మైన్స్ ఏడీ కార్యాలయంలో మురళికృష్ణ అనే వ్యక్తి సర్వేయరుగా ఉన్నాడు. అయితే రావాడ గ్రామంలో మట్టి క్వారీకి మిగతా 2లో ▶

గ్రోయిన్లను పట్టించుకోకపోతే నీరెలా అందుతుంది : మాజీ మంత్రి దాడి

5లో

సామాన్యుడితో మూడుముక్కలాట

కేంద్రం కవిత్వానికి బ్యాంకుల పైత్యం తోడు

ఇబ్బందులు పడుతున్న ప్రజానీకం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్:

అమ్మగారి కవిత్వానికి అయ్యగారి పైత్యం తోడన్న చందాన కేంద్ర ప్రభుత్వ విపరీత నిర్ణయాలకు బ్యాంకులు సొంత భాష్యాన్ని జోడించి సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. మోదీ, బ్యాంకులు, వ్యాపారులు సామాన్యులతో మూడు ముక్కలాట ఆడుతున్నారు. వీరిలో సామాన్యులను ముప్పుతిప్పలు పెట్టడంతో బ్యాంకులదే పైచేయి. బ్యాంకుతో సంబంధంలేని ఆర్థిక లావాదేవీలను ప్రజలు కోరుకుంటున్నారు. బ్యాంకులు మూసేయాలని అత్యధిక మంది ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గతంలో మాదిరిగా ఎవరి డబ్బుకు వారే బాధ్యత వహించుకుని, ఎవరితిప్పలువారే పడడానికి సిద్ధపడుతున్నారు. సామాన్యులను మిగతా 2లో ▶

జగమే మాయ!



మనకన్నా దిగువ ర్యాంకులు సాధించిన దేశాలతో పోల్చితే మనం చాలా తక్కువ అవినీతికి పాల్పడుతున్నట్లే లెక్క..!

యతిరాజు అసలు యాక్టర్

గెడ్డలో నిర్మాణాల తొలగింపునకు జెడ్ఎం మోకాలడ్డు

ప్లాను లేకుండానే ప్లాటు రిజిస్ట్రేషన్ • దర్యాప్తునకు డిమాండ్





గాజువాక, న్యూస్‌లీడర్:

కంచె చేను మేసిన చందంగా ఉంది ఎపిఐఐసి జోనల్ అధికారులు పరిస్థితి. పెందుర్తి మండలం గుర్రంపాలెం ఐడిఎలోని కామన్ ఫెసిలిటీ సెంటర్‌లో కొండగెడ్డ కబ్జాకు గురైన విషయాన్ని లీడర్ వెలుగులోకి తెచ్చింది. అప్పటి వరకూ చూసినా చూడనట్టే ఉన్న గాజువాక ఐలా, ఎపిఐఐసి విశాఖ జోనల్ అధికారులు అఘమేఘాల మీద వెళ్లి ప్రహరీని తొలగించే పనికి శ్రీకారం చుట్టారు. అయితే ఈ వ్యవహారం మొక్కుబడిగా సాగడం పలు ఆరోపణలకు తావిస్తుంది. అందునా గెడ్డలో నిర్మాణాల తొలగింపు ప్రక్రియను జోనల్ మేనేజర్ యతిరాజులు మధ్యలో అడ్డుకోవడం తీవ్ర మిగతా 3లో ▶

యాతపాలెంలో దారుణం

నాలుగు రోజులుగా యువతిపై అత్యాచారం

బయటకు పొక్కనీయని గ్రామ పెద్దలు

విస్తుపోయిన పోలీసులు



గాజువాక / న్యూస్ లీడర్

జీవియంసి 51వ వార్డు యాతపాలెంలో గురువారం రాత్రి దారుణమైన సంఘటన జరిగింది. సభ్యసమాజం తలదించుకునే సంఘటన వెలుగు చూసినప్పటికీ పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం చూస్తుంటే చట్టాలపై ప్రజలకు అవగాహన లేదా లేక చట్టాలపై నమ్మకం లేదా అనే సందేహం మేధా వులకు సైతం అంతుచిక్కని సమస్యగా మిగతా 2లో ▶

SELL & BUY
Old & Used Home / Office Furniture, Sofas, Dining / Office Tables, Cots, Alamirah, Racks, TV, Fridge, Fans, Curious... and more on your behalf..
KKM's TRANSMIT SERVICES
Opp. Sampat Vinayaka Temple, Asilmetta Up Vizag-3.
Ph: 0891-2755866, 2701716
(BY AN EDUCATED SELF EMPLOYED)
9735 1/9-6/3

లోకేష్ గోల్డ్ లోన్స్
మీ బంగారం బ్యాంక్ / ప్రైవేట్ సంస్థల్లో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటుకు కొనబడును.
7799 22 3300
11137 11/2 - 11/8



LOANS..LOANS
వ్యాపారం/చదువు/పెళ్ళి అవసరాలకు 5 Crores వరకు House/Flat/ Vuda Sites పై Mortgage Loans. House/Flat/Site కొనుగోలు కొరకు Loans. Income tax లేనివారు Cibil Problem వున్నవారు కూడా సం॥
91330 19488
11334 10/2 - 13/3



WANTED
Freshers or 1 Year Experience Male/Female Nurses to Work in Hospitals
9394745566, 9396745566
11352 20/2-22/3

ఉద్యోగావకాశాలు
బ్యాంకుకు సంబంధించిన ఆఫీసులో పార్ట్ /ఫుల్‌టైం పనిచేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం 10 వేలు నుండి బస్ పాస్+మొబైల్ బిల్
8142485443, 8919992357
11354 21/2-23/3

కావలెను
మా IBL బ్యాంకులో పనిచేయుటకు టెలీ కాలర్స్ / ఆఫీస్ అసిస్టెంట్స్ రిసెప్షనిస్ట్ (F) 22 సం. ల లోపు వారు అర్జెంటుగా కావలెను. మంచి జీతం ఇవ్వబడును.
77939 03320
11353 21/2 - 28/2

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసీ
హోటల్ అరిటాకు ఏసీ వారిచే
ఎన్.ఎ.డి. జంక్షన్, వైజాగ్.
అతితక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్ ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్. హోటల్‌లో రూ. 79/-లకే 30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970
11338 11/2 - 11/8

HOME LOANS
ఆదాయంతో సంబంధం లేకుండా Home/Mortgage/ Business/ Loans (మీ ఆస్తి పై) అతి తక్కువ వడ్డీకి 5 రోజులలో లోను ఇవ్వబడును
SVL HOME LOANS
8886155155
11313 23/1-24/2

BUSINESS OFFER
ఇంటి వద్ద ఉంటూ ఎలాంటి మెషనరీ లేకుండా ఆడ, మగవాళ్ళు పవర్‌గార్డ్స్ తయారు చేయండి. మెటీరియల్ మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నెలకు అధిక ఆదాయం.
99896 83543
11055 16/2 - 19/3

స్థలం అమ్మకం
విశాఖ జిల్లా అచ్యుతాపురం వద్ద అపార్ట్‌మెంట్‌లకు అనువైన ఒక ఎకరం స్థలం అమ్మకంనకు కలదు.
96665 30999
11351 19/2-26/2

అద్భుత ఆదాయ మార్గం
ప్రముఖ సంస్థలో Agents గా చేరండి
Age:25yrs Qlf:10th/Inter
Retired Employees
Un Employed/House Wifes
Part Time/Full Time
82472 11877
11415 17/2-24/2

WANTED
XEROX OPERATOR
D.T.P. OPERATOR
Shop No.39, RTC Complex, Vizag
97007 16180
79935 00680
11063 19/2-26/2

కావలెను
శ్వేతా ప్లాస్టిక్ షాపు నందు పనిచేయుటకు
లేడీ వర్కర్స్ జీతం : 5000/-
లేడీ టైలర్స్ జీతం : 6000/-
93931 08015
99495 70033
9594 20/2 - 27/2

వెంటనే కావలెను
సిరి లేడీస్ హాస్టల్ నందు పనిచేయుటకు ఈ క్రింది స్టాఫ్ (స్త్రీలు) కావలెను.
- కుక్ (స్త్రీలు)
- అసిస్టెంట్ కుక్ (స్త్రీలు)

జీతంతో పాటు ఉచిత భోజన వసతి సౌకర్యం కలదు.
ద్వారకానగర్, విశాఖపట్నం
93934 54556
11059 16/2-3/3

WATER PURIFIER
Kent Aquaguard తో సహా అన్నిరకములైన మినరల్ వాటర్ మెషీన్స్ సర్వీస్ చేయబడును.
VIKAS AQUA SYSTEMS
85559 44881
11350 17/2-24/2

HOME LOANS
గృహ, కమర్షియల్, బిల్డింగ్ కొనుట లేదా నిర్మించుటకు మరియు తనఖాపై స్కూల్స్, హాస్పటల్స్, ఇండస్ట్రీస్, ప్రాజెక్ట్స్, అగ్రికల్చర్, ODటర్మ్‌లోన్స్. లోన్ ఏదైనా, ఎక్కడైనా, ఎంతైనా
79890 77965
11062 17/2-24/2

Plots for Sale
భోగాపురం NH 16కు ఆనుకొని భీమిలికి ఐఎన్ఎస్ఐ కళింగకు 2.5 కి.మీ. దూరంలో వుడా ఎల్‌పీ నెంబరుతో ప్లాట్లు అతి తక్కువ ధరకే అమ్మకమునకు కలదు. బ్యాంకు లోన్స్, స్పాట్ రిజిస్ట్రేషన్
8790816762, 9581570806
9592 20/2-7/3

BUSINESS OFFER
MLM లీడర్స్‌కు ఆహ్వానం
కేవలం రూ.1200/-లతో గోవా యాత్ర మరియు ప్రతి రోజూ రూ.3000/- ఆదాయం సంపాదించుకునే అవకాశం.
www.infiturisum.com
85005 09034, 77992 19789
11065 22/2 - 09/3

WATED
FANS, COOLERS, MIXI, MICROOVEN, Repairs చేయుటకు Experienced Field Technicians కావలెను. Two Wheeler Compulsary. Salary up to 12,000/-
ఏదైనా ITI చేసినవారు Helpers కావలెను. Gajuwaka & Madhurawada Area వారు కావలెను. Salary up to 8000/-
92926 50065
85002 63672
9589 18/2-25/2

WANTED
రిటైర్ అయ్యి బోర్ ఫీలవుతున్నారా? మరలా పార్ట్/ఫుల్‌టైంగా MNC లో పనిచేస్తూ అధిక ఆదాయం సంపాదించండి.
అర్హత : ఇంటర్ ఆపైన
వయస్సు : 25 సం॥ పైబడి
70956 90963
83409 24924
11062 17/2-24/2

కావలెను
మలేషియా స్టీల్ మిల్ నందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన 20 నుండి 40 సం॥ వయస్సు మధ్యగల పాస్‌పోర్ట్ కలిగి ఉన్నవారు సంప్రదించగలరు.
93978 22550
11417 20/2-27/2

టైలర్స్ కావలెను
నైటీస్ కుట్టుటకు అనుభవం గల టైలర్స్
మర్రిపాలెం ఏరియా, పిఎఫ్ ఆఫీస్ దగ్గరలో పనిచేయుటకు కావలెను.
89789 18337

WATER PURIFIER



మీ మినరల్ వాటర్ మీరే తయారు చేసుకోండి. మా ఆక్వా స్మార్ట్ వాటర్ ప్యూరిఫైర్‌తో EMI సౌకర్యం కలదు.
EMI నెలవారీ మినరల్ వాటర్ బిల్ మాత్రమే.
92464 47799
11351 17/2-25/2

PLOTS FOR SALE
మంచిపెట్టుబడి మరియు ఆదాయం ఇండ్ల స్థలం కేవలం గజం 2700/-లకే స్పాట్ రిజిస్టేషన్ కలదు. 150,300 sqy బిట్లు కలవు. 40-30 రోడ్లు, రిసార్ట్ కాన్సెప్ట్ అన్ని సౌకర్యంలతో కొత్తవలస, సోంపురం
83310 84369
11348 17/2-24/2

విశాఖ రెంటల్ ఏజన్సీ
ఇల్లు అద్దెకు కావాలన్నా/ఇవ్వాలన్నా
రెసిడెన్షియల్, ఆఫీసు, షాపులు, బ్యాచిలర్స్, గోడౌన్స్, గెస్ట్‌హౌస్, షోరూమ్స్ అద్దెకొరకు మరియు ప్రోపర్టీ అమ్మాలన్నా/కొనాలన్నా సంప్ర॥
9030208392, 8008335248
11349 17/2-24/2


To-let
జనావాసం అధికంగా ఉన్న ఇసుకతోటలో 3 షాపులు అద్దెకు ఇవ్వబడును.
97034 62100
99851 02969
9595 20/2 - 27/2

WALK IN INTERVIEW
G.E.T. TRAINEES- 30 Posts (M/F)
Engineers: (PG/ Degree/ Diploma) Mechanical, Civil, Electrical, Instrumentation, Chemical for Freshers & Exp.
MANAGEMENT TRAINEES / EXECUTIVE ENGINEERS - 20 Posts (M/F)
(M.Sc / B.Sc / Diploma) Organic Chemistry, In Organic / Bio- Technology/ Bio- Chemistry for Q.C / Q.A/ R&D / Production & Maintence Divisions
TECHNICIANS/ HELPERS/ ASSISTANTS/ DTP/ MECHINIST/ COMPUTER OPRATORS- 15 Posts (M)
(For ITI / Diploma) for Welders, Fitters, Boilor Operators, Mechinest, Turnors
SUPERVISORS / INSPECTORS/ LAB CHEMISTS, STORE ASST. - 10 Posts (M)
Above Relevant Field with experience 2 years & above
RECEPTIONIST / FRONT OFFICE EXECUTIVES / OFFICE ASSTS / TELE CALLER / FASHION DESIGNERS/ BEAUTICIANS/ COUNCELLLORS - 15 Posts (F)
For Freshers/ Experience 1 year in same field
ACCOUNTS & FINANCE OFFICERS / ASSISTS/ MARKETING EXECUTIVES - 15 Posts (M)
M.Com / B.Com (Freshers or Exp.in same field)
PERSONAL / ADMINISTRATIVE MANAGER/ OFFICERS / H.R. EXECUTIVES - 8 Posts (M)
LAISION / UTILITY/ LOGISTIC/ WELFARE / INTERIOR DESIGNER / INDUSTRIAL RELATION / P.R.O.S/ PLACEMENTS/ OFFICERS - 10 Posts (M)
(MBA / P.G. DIPM/ IRPM/ HRM / DPM or in relavent field. Freshers of Experinced) for Manager/ Officers/ Assistants/ Executive Posts.
CITY JOBS & PLACEMENT
Upstair DTDC Courier, Top Floor, NAD-X Road Jn., VSP-9
Ph: 0891- 2750216
9593 21/02 - 27/02

గార్డ్స్ కావలెను
ఓల్డ్‌గాజువాక, న్యూ గాజువాక, కూర్మన్నపాలెం సీతమ్మధార, ద్వారకానగర్ హెచ్.బి కోలనీ, పెదగంట్యాడ శ్రీకాకుళం, ఏళేశ్వరం ఏరియాలలో ప్రముఖ ఫైనాన్స్ కంపెనీకి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 గంటల డ్యూటీ. మరియు లేడి సెక్యూరిటి కావలెను.
9441283936, 8522095122
9596 21/2 - 28/2

కావలెను
ప్రముఖ హోటల్ పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ గల
- క్యాషియర్
- వెయిటర్స్

కావలెను.
దొండపర్తి జంక్షన్ విశాఖపట్నం.
95532 26222
9591 19/2-26/2



10th/INTER/DEGREE ONE SITTING ADMISSIONS
ALL DEGREE/DIPLOMA ADMISSIONS IN DISTANCE AND REGULAR MODE AVAILABLE FROM GOVT UNIVERSITIES
TEAMS 9885847768 8121527999
11410 14/2- 1/3

RAMANUJAN & RAMAN
Opp.R.T.C. Complex, Visakhapatnam
98850 80592
2018 IIT-NEET-BITSAT-EAMCET CRASH COURSE COACHING
11060 17/2-24/2

ఆర్యవైశ్య యువజన సంఘం
వధూ వరుల పరిచయ మహా వేదిక
తేది : 1-4-2018 ఆదివారం
వేదిక : కళాభారతి ఎ.సి ఆడిటోరియం
మద్దిలపాలెం, విశాఖపట్నం
వివరాలకు సంప్రదించండి :
92468 00766
93931 02766
92475 87818
94401 02899
11064 20/2-7/3

మద్యపానం మానేయడం ఎలా?
బరువు పెరగడానికి / తగ్గడానికి
షుగర్, ఆస్తమా, గ్యాస్, జాయింట్ పెయిన్స్‌కు మందులు
- విశాఖపట్నం : హోటల్ దాక్షాయని, చావులమదుం జంక్షన్, రైల్వే స్టేషన్ రోడ్, ప్రతీనెల 5,19 తేదీల్లో
- రాజమండ్రి : మెట్రో లాడ్జి, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ప్రతీనెల 3,17 తేదీల్లో
- కాకినాడ : శ్రీ రామప్ప లాడ్జి, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ప్రతీనెల 4,18 తేదీల్లో

ఆదివారం / పండగ శెలవులో కూడా మందులు అమ్మబడును
11039 18/2-25/2

ఇంటీరియర్
మీ యొక్క ఇల్లు/ఆఫీస్ అందముగా మీకు నచ్చిన డిజైన్‌లో Wall Papers కొరకై సంప్రదించండి.
50Sft With including Making Charge 2,500/-
89781 89450
11419 22/2 - 29/2

స్థలం అమ్మకం
అనకాపల్లి శంకర థియేటర్ దరి, కృష్ణసాయి మందిర్‌కి సమీపంలో 30 అడుగుల వెడల్పు రోడ్డు ఉన్న 205 చ.గ.ల నాలా కట్టిన ఇంటి స్థలం అమ్మకమునకు కలదు.
92475 75144
93984 19288
11417 18/2-25/2

లెక్చరర్ల శిక్షణా సంస్థ
ఐఐటిజెఇఇ-అడ్వాన్స్ /మెయిన్స్ & నీట్ లెక్చరర్లకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ & జువాలజీ లందు కంటెంట్ శిక్షణ + స్పోకెన్ ఇంగ్లీష్ + స్పోకెన్ హిందీ + స్పీడ్ మ్యాథ్స్‌లందు 75 రోజులు, 700 గంటలు ప్యాకేజీ ట్రైనింగ్ (హైదరాబాద్) బలరాం
94402 79283
98855 26890
11058 16/2-3/3

VIVO healthcare
SKILLING INDIA TO SAVE LIVES
ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
100% స్కాలర్‌షిప్ మైనార్టీ యువతకు
కోర్సుల వివరాలు :
ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్
డయాలసిస్ టెక్నీషియన్
ఫ్లెబోటోమి టెక్నీషియన్
డెంటల్ అసిస్టెంట్
జనరల్ డ్యూటీ అసిస్టెంట్
Call : 90150 46000
ద్వారకానగర్, విశాఖపట్నం
11054 10/2 - 26/2

BUY & SELL
Old House Hold/ Office/Shop/Hotel/ Furniture
{T.V., FANS, Zym Exercise Cycles, SOFAs, Cots Alamaras, Tabels & Chairs Frig.}
MASETTY & CO.
AUCTIONERS
Nehru Bazar, Dwarakanagar, Visakhapatnam -16.
Ph: 2798616, 2563759
11136 11/2 - 12/3

BUSINESS OFFER
"Extra Income Opportunity" With One -Time Shopping
REKHA
88853 23555
89198 32092
11420 22/2 - 29/2

లీడర్
చదవండి ! చదివించండి!!

బ్యాంక్ గోల్డ్ లోన్స్
- అకౌంట్ అవసరం లేదు
- అత్యధిక గ్రాము రేటు, అతి తక్కువ వడ్డీ.
- మీ బంగారు ఆభరణాలను ఇతర సంస్థల నుండి ఉచితంగా బదిలి చేయబడును

97041 91234
11057 15/2-2/3

హోమియో
చర్మ, కీళ్ళు, గ్యాస్ట్రిక్, షుగర్, బిపి, ఉలిపిర్లు, థైరాయిడ్, కిడ్నీ, గర్భాశయ, మానసిక, శారీరక వ్యాధులు, ఎలర్జీ, ఆస్థమా మొదలగు దీర్ఘవ్యాధులకు
అభినందన
హోమియో క్లినిక్
డా॥ మోటూరి శ్రీరామకృష్ణ MD
వారణాసి మెజెస్టిక్, 2వ లైను, ద్వారకానగర్, పిజ్జాహట్ ఎదురుగా, విశాఖపట్నం - 16
9290128515
8019141135
అన్ని వ్యాధులకు తక్షణమే సంప్రదించండి

NEW BATCH
RRB, GROUP-D, LOCO PILOT ARMY, NAVY, AIRFORCE
Excellent Coaching
Experienced Faculty
HARI COLLEGE
PML Complex 3rd Floor NAD Jn. VIZAG-27
98483 17625
90000 90431
0891- 2571674
Hostel available
11346 17/2-18/3

ఏసీబీ వలలో మైన్స్ సర్వేయర్

(మొదటి పేజీ తరువాయి)

అనుమతులు కావాలం టూ డి. నీలకంఠరావు అనే వ్యాపారి దరఖాస్తు చేసుకున్నాడు. ఆ మేరకు ఈ నెల 28వ తేదీన సర్వే చేయాల్సి ఉంది. గనుక సర్వే అనుకూలంగా చేసి క్వారీ మంజూరయ్యేలా నివేదిక ఇచ్చేందుకు 50వేల రూపాయల లంచాన్ని మురళికృష్ణ డిమాండ్ చేశాడు.అంత ఇచ్చుకోలేనని చెప్పినా వినకపో వడంతో నీలకంఠరావు చేసేది లేక ఒప్పుకుని ఏసీబీకి ఉప్పందించాడు. శుక్రవారం ఉదయం 11.30గంటల సమయంలో మురళికృష్ణ నీలకంఠరావు నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లంచంగా తీసుకోబోయిన నగదును సీజ్ చేశారు.

ఇండిగో.. ఇగో..

(మొదటి పేజీ తరువాయి)

పోస్ట్ చేశారు. ఇండిగో సిబ్బందిని అతడు నిలదీసిన విషయం ఈ వీడియోలో రికార్డయింది. దీంతో ఆ వీడియో వైరల్ అయింది. హైదరాబాద్ నుంచి గోవా వెళ్లేందుకు 6ఈ-743 ఎయిర్‌లైన్స్ బుక్ చేసుకున్నారు. విమానం బయలుదేరే సమయం ఉదయం 5.40గంటలు కాగా, అన్ని ఫార్మాలిటీస్ పూర్తి చేసుకుని 5.22గంటలకు ఎయిర్‌పోర్ట్ బస్సు ఎక్కి విమానం దగ్గరకి చేరుకున్నారు. కానీ అలస్యంగా వచ్చారని చెప్పి విమానం ఎక్కనీయకుండా సిబ్బంది తిరస్కరించడంతో వివాదం మొదలైంది. బోర్డింగ్ పాస్‌తో సహా, నిర్దేశిత సమయం కంటే ముందుగా చేరుకున్నప్పటికీ తనతోపాటు ఓ మహిళ, ఒక బాలుడిని విమానం ఎక్కడానికి అంగీకరించలేదంటూ బాధితుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. విమానం ఎక్కేందుకు సమయం కంటే ముందే వచ్చానని, అయినా తనను ఎక్కనీయకుండా అడ్డుకున్నారని వాపోయారు. అలస్యమైతే..బోర్డింగ్ పాస్ తీసుకొని, బస్సు ఎలా ఎక్కనిస్తారని, ఇది ఇండిగో, దాని సిబ్బంది అహంకార ధోరణికి నిదర్శనమని మండిపడ్డారు. మరోవైపు ఈ ఘటనను ధృవీకరించిన ఇండిగో తప్పును ఒప్పుకుంది. బోర్డింగ్ గేట్ సిబ్బంది నిర్లక్ష్యాన్ని అంగీకరించింది. బోర్డింగ్ మూసిన తరువాత విమానంలోకి అనుమతించకపోవడం తమ సిబ్బంది తప్పుగా పేర్కొంది. ప్రయాణికుడిని తరువాత ఫ్లైట్ ద్వారా గోవాకు ఉచితంగా తరలించడం సహా,ఇతర అవకాశాలను కల్పించామని వివరణ ఇచ్చుకుంది.

హెచ్1 బి వీసా మరింత కఠినం

(మొదటి పేజీ తరువాయి)

నాన్ క్వాలిఫైయింగ్ అర్హతలు కలిగి వున్నాడని నిరూపించుకోవాల్సి ఉంటుంది. ఏడు పేజీల విధానాన్ని అమెరికా సిటిజన్‌షిప్‌అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ బుధవారం జారీ చేసింది. ఇది భారత ఐటీ కంపెనీలు, వారి ఉద్యోగులను తీవ్రంగా ప్రభావితం చేయనుంది.

అమెరికాలో ఉద్యోగాలు- స్థానికులకు అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన డొనాల్డ్ ట్రంప్ తన హామీ నెరవేర్చే ప్రయత్నంలో హెచ్-1బీ వీసాల జారీ విధానంలో భారీ మార్పులకు ప్రయత్నిస్తున్నారు. మరికొద్ది వారాల్లో వీసా ప్రాసెసింగ్ మొదలుకానుండగా ఈ షాకింగ్ పాలసీ విడుదల చేయడం భారతీయ ఐటీ రంగాన్ని తీవ్ర ఆందోళనకు గురి చేసింది. హెచ్-1బీ వీసా నూతన నిబంధనల ఇటు భారతీయులకేకాకుండా, అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఎక్కువ నష్టం జరుగుతుందని నాస్కామ్ అధ్యక్షుడు , ఆర్.చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. అటు దీంతో స్టాక్‌మార్కెట్లలో ఐటీ షేర్లను ప్రభావితం చేసింది.

కావలెను
గాజువాక మరియు మధురవాడ ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ రోజుకి 12 గం॥
76589 85898
88868 64343
11066 23/2-02/3

today classfieds

లూలు కోసం విశాఖ లూటీ

(మొదటి పేజీ తరువాయి)

భూముల్ని ముఖ్యమంత్రి స్వార్థ ప్రయోజనాలకు కాకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా వినియోగించాలని సూచించారు. ప్రజలు, పర్యావరణ వేత్తలు, మేధావులు లూలూకి జరగనున్న భూ కేటాయింపులను వ్యతిరేకిస్తుండగా ప్రభుత్వం వాటిని విస్మరిస్తూ ముందుకు పోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. చంద్రబాబు ఒంటెత్తు పోకడలకు చరమగీతం పాడే సమయం వచ్చిందని, ఆయన తీరుతో ప్రజల ఆగ్రహాన్ని చవిచూడాలని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి, ప్రజల అభిప్రాయాలను విలువనిస్తూ లూలూ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వైకాపా నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలోనే పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న నెంబర్‌వన్ ఉన్న విశాఖ తీరప్రాంతానికి లూలూ ఒప్పందంతో ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. లూలుకు, మరో ప్రయివేటు సంస్థకు భూ కేటాయింపులను తక్షణమే రద్దుచేయాలన్నారు. లూలూ సంస్థకి స్థలం ఇవ్వాలనుకుంటే నగర శివారుల్లో వున్న స్థలాలను కేటాయించాలని సూచించారు. పంచభూతాలను కూడా విడిచిపెట్టకుండా వాటితో కూడా వ్యాపారం చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం తీరుమార్చుకోవాలి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. వంశీకృష్ణ యాదవ్ అన్ని పార్టీలను ఒక తాటిపైకి తీసుకొచ్చి పోరాటం చేయడం అభినందనీయమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జ్యోతీశ్వరరావు, వి. కృష్ణరావు, ప్రియాంక, సీపీఐ నాయకులు మరుపల్లి పైడిరాజు, అల్లి బాబూరావు, వామనమూర్తి, వి. చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పి. సతీష్ వర్మ, బొడిని సుధాకర్, వైసీపీ నాయకులు గుడివాడ అమర్‌నాథ్, సత్తిరామకృష్ణారెడ్డి, కొయ్యప్రసాద్ రెడ్డి, సనపల చంద్రమౌళి, పీతల మూర్తియాదవ్, కోలా గురువులు, తిప్పలగురెడ్డి, పక్కి దివాకర్, రవిరెడ్డి, ఆదిరాజ్, పసుపులేటి ఉషా కిరణ్, గరికిన గౌరి, బొట్ట సత్య, హనోక్, పీలా విజయదుర్గ, ప్రేమ్ కొండా రాజీవ్‌గాంధీ, కాంతారావు, బొద్దేటి నాగు, నయనం హేమంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుడితో మూడుముక్కలాట

(మొదటి పేజీ తరువాయి)

వెయ్యి రూపాయలకు ముప్పుతిప్పలు పెట్టే బ్యాంకులు బడాబాబులకు వేలకోట్ల రూపాయలను ఆయాచితంగా ఇచ్చేస్తున్నారు. దాచుకున్న డబ్బును ఇచ్చేందుకు తెగనీల్గుతున్న బ్యాంకు అధికారులు అప్పనంగా కట్టలకొద్ది సొమ్మును ఎగవేతదారులకు తీసుకెళ్లిమరీ ఇస్తున్నారు. ఏ బ్యాంకుకు వెళ్లినా ఖాతాదారులు మానసిక వేదనను అనుభవించాల్సి వస్తోంది. బ్యాంకులు పేరుచెబితే 'బాబోయ్' అంటూ బెంబేలెత్తిపోయే రోజులు వచ్చాయి. మాకొద్దీ బ్యాంకు సేవలు అంటూ ప్రజలు బహిరంగంగానే చెప్పుకొస్తున్నారు. ఒక రకంగా చెప్పుకోవాలంటే కేంద్ర ప్రభుత్వం పరోక్షంగా సామాన్య ప్రజల్ని బ్యాంకులకు దూరం చేస్తోంది. ఎంత డబ్బున్నా ఇంట్లో దాచుకోవడం తప్పితే బ్యాంకులో వేయడానికి మాత్రం ససేమిరా అనే పరిస్థితులు దాపురించాయి. మహాప్రభో అంటే మరో రెండు తగిలించండన్న చందంగా డబ్బులు కోసం బ్యాంకుకు వెళితే వాళ్లపరిధిలో వారు ఏడిపిస్తున్నారు.బ్యాంకు ఖాతాలో డబ్బులుండీ చేతిలో చిల్లి గవ్వ లేకుండా రోడ్డుపైన బికారుల్లా తిరగాల్సిన పరిస్థితి ప్రజలకు దాపురించింది.

సామాన్యుడి పాలిట గ్రహణం..

సామాన్యుడి మనుగడ పట్ల బ్యాంకులు గ్రహణంలా కమ్ముకున్నాయి. కానీ ఈ బ్యాంకు గ్రహణం జీవితాంతం వేధిస్తుంది. సూర్య, చంద్ర గహణాలు ఒకపూటలో తేలిపోతాయి. కానీ ఈ బ్యాంకు గ్రహణం ఎప్పుడు వీడుతుందో కూడా తెలియని పరిస్థితి. గ్రహణం వీడే వరకు సామాన్యుడికి దిన దిన గండమే.

కావలెను
మురళీనగర్ బేకరీలో పనిచేయుటకు అనుభవం గల సేల్స్ గర్ల్స్ సేల్స్ బోయ్స్ కావలెను.
91773 99985
11422 23/2-02/3

కావలెను
భాగ్య శ్రీ రామ్ జ్యూయలర్స్ ద్వారాక నగర్ జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా, వైజాగ్ నందు పనిచేయుటకు అనుభవం గల సేల్స్ గర్ల్స్ కావలెను.
72869 41849
70755 40641
11357 23/2-02/3

కావలెను
మాదవధార ఉడా కోలనీ బియ్యం (రైస్) షాపులో కలాసీ/డోర్ డెలివరీ బోయ్స్ కావలెను
79892 62386
73968 81444
11356 23/2-02/3

యాతపాలెంలో దారుణం

(మొదటి పేజీ తరువాయి)

తయారైంది. లోపాయికారిగా అందిన సమాచారం ఇలా ఉంది. యాతపాలెం గ్రామంలో స్థానికంగా నివాసం ఉంటున్న మహిళను నలుగురు యువకులు ఎత్తుకెళ్లి నాలుగురోజులుగా అత్యాచారానికి పాల్పడడం ఆమెను ఒక ఇంట్లో బంధించిన సంఘటన వెలుగు చూసింది. ఇంతలో స్థానికులు కొందరి ద్వారా ఆనోటా ఈ నోటా గ్రామం మొత్తం వార్త ప్రచారం జరిగింది. అప్పటికే ఈ భార్య కనిపించడం లేదంటూ గ్రామ పెద్దలకు భర్త తెలపడని తెలియ వచ్చింది. వెతికే పనిలో ఉన్న భర్తకు దిమ్మతిరిగే నిజం భయటపడిన సంఘటన వెలుగు చూసింది. జరిగిన సంఘటన గ్రామ పెద్దలకు చేరడంతో గ్రామ పెద్దలు రంగప్రవేశం చేసి సమస్యను నీరుగార్చే ప్రయత్నాలు చేసారని విమర్శలు వినిపిస్తున్నాయి. మహిళను నిర్బంధించిన వారిలో ఇద్దరు యువకులు బాధిత మహిళ సామాజిక వర్గం కావడంతో సమస్యను పరిష్కరించేదిశగా ప్రయత్నాలు సాగుతున్నాయి. భర్తకు జరిగిన సంఘటన విషయం స్పష్టంగా చూసిన భర్తను గ్రామ పెద్దల సమాధానంతో పనిలో పడవేసినట్లు తెలుస్తుంది. విశాఖలో సిటిజ సదస్సులు జరుగుతున్న నేపధ్యంలో పోలీసులు లేదని న్యాయం జరగదని భాధిత కుటుంబానికి గ్రామపెద్దలు హుకుం జారీ చేసినట్లు తెలియ వచ్చింది. మహిళను నిర్బంధించిన నాలుగు రోజులుగా ఆమెను బలత్కరిస్తున్న సంఘటన వెలుగు చూసినప్పటికీ ఎవరూ పిర్యాదు చేయకపోవడంతో పోలీసులు మౌనందాల్చడం వారి వంతుగా మారింది. యాతపాలెంలో జరిగిన సంఘటనపై తమకు ఎటువంటి సమాచారం రాలెదని, బాదితులు పిర్యాదు చేస్తే కేసునమోదు చేయడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారని గాజువాక ఎస్ అప్పలరాజు తెలిపారు. సిటిజ బంధోభస్తుకు పోలీసులు వెళ్లిన మాట వాస్తవమే అయినప్పటికీ కావలసిన పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉంటారని ఆయన తెలిపారు. మహిళపై అత్యాచారం జరిగినట్లు వస్తున్న పుకార్లు నిజమా కాదో తెలుసుకోవడానికి ప్రత్యేకంగా పోలీసులను పంపి విచారణ జరుపుతామని ఆయన తెలిపారు. తమ దృష్టికి ఇప్పటి వరకు ఎటువంటి సమాచారం అందలేదని వస్తే తప్పకుండా దార్యప్తు చేస్తామని ఆయన తెలిపారు.

ఉడా ప్లాట్స్ ఫర్ సేల్
విజయనగరం కలెక్టరేట్ ఆఫీస్ అతి దగ్గరలో ఉడా అప్రూవ్డ్ ప్లాట్స్ తక్కువ ధరలకే అమ్మకంనకు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్‌లోన్ సదుపాయం కలవు. విజయనగరం న్యూ బైపాస్ కి దగ్గరలో ప్రముఖ యూనివర్సిటీ అనుకుని ఉన్న లే అవుట్ లో 100 గజాలు ఇళ్ళ స్థలం కేవలం 2,80,000/- లకే (ఫిక్స్‌డ్ రేట్) స్పాట్ రిజిస్ట్రేషన్
9494518797,8501093538
9597 23/2-02/3

WALK-IN-INTERVIEW
A Fast Growing Organisation, Working A.P&Telangana. Open New Branches @Dwarakanagar, Madhurawada, Nad, Gajuwaka, Pendurthi. First Time in Vizag
1. AGM'S M/F-10 Posts
2. Probhitionary Officers M/F-10 Posts
3. Front Office Executives (F) -2 Posts

Interviewes On 25th on Wards
97010 24290
9598 23/2-02/3

కావలెను
విశాఖపట్నం రైల్వే న్యూ కాలనీలో త్వరలో ప్రారంభం కానున్న మల్టీ క్యుజిన్ రెస్టారెంట్ నందు పనిచేయుటకు అనుభవం గల సౌత్ ఇండియన్ మాస్టర్లు, వెయిటర్స్ కట్టర్స్ కావలెను
92466 69992
11355 23/2-02/3

పెళ్లిళ్ల సీజనులో ప్రత్యేక బస్సులు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: వివాహాల సీజన్ నేపథ్యంలో కొత్త బస్సులు అద్దెకి ఇస్తామని వాల్తేరు డిపో మేనేజర్ ఏ గంగాధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 7382913422, 7382918412 నంబర్లలో సంప్రదించాలిని కోరారు.

పరిష్కరించకపోతే రాష్ట్రాన్ని స్థంబింపజేస్తాం

విద్యుత్ కార్మికులకు వైసీపీ మద్దతు

సంఘీభావంగా సిఐటీయూ భారీ ర్యాలీ



ప్లకార్డులతో నిరసన చేస్తున్న విద్యుత్ కార్మికులు

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకపోతే విద్యుత్ పంపిణీను స్థంబింపజేసే కార్మికులకు మద్దతుగా నిలుస్తామని వైసీపీ పార్టీ నగర అధ్యక్షుడు మళ్ళ విజయప్రసాద్ తెలిపారు. శుక్రవారం నాల్గోవ రోజు జరిగిన విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల రిలేనిరహార దీక్షకు సీఐటీయూ, వైసీపీ నాయకులు సంఘీభావం తెలిపారు. అలాగే సిఐటీయూ ఆధ్వర్యంలో సర్వసతి పార్కు నుండి జీవిఎంసీ దరి దీక్షాశిభిరం వరకు బారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వైసీపీ నగర అధ్యక్షుడు మళ్ళ విజయప్రసాద్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాలు మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుందన్నారు. ఈ సమస్య ఇప్పటిది కాదని, తాను ఎమ్మెల్యేగా వున్నప్పుడు గత కిరణ్ కుమార్‌రెడ్డి ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందన్నారు. సమైఖ్యాంధ్రా ఉద్యమం గొడవలో జాప్యంతో మళ్ళీ సమస్య మొదటికొచ్చిందన్నారు. గత ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి అధికారం చేపట్టాక చంద్రబాబు మొండిచెయ్యి చూపుతున్నారని మండిపడ్డారు. హిట్లర్ పరిపాలన చేస్తూ విదేశాల్లో సూట్‌కేసులతో తిరుగుతూ రాష్ట్రాన్ని కేంద్రంకు తాకట్టు పెట్టి రాష్ట్రభవిష్యత్తును అంధకారంలోకి నెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఐటీయూ నగర కార్యదర్శి జగ్గునాయుడు మాట్లాడుతూ కాంట్రక్ట్ కార్మికులందరికీ క్రమబద్దీకరించడం లేదా విలీనం చేయాలన్నారు. ఉద్యోగ కల్పించాల్సిన భాద్యత ప్రభుత్వంపై వుందని వెల్లడించారు. ప్రతి నెల 1వ తేదీన బ్యాంకుల ద్వారా జీతాలు చెల్లించాలన్నారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులుకు పీస్‌రేట్ విధానాన్ని రద్దు చేయాలని, థర్డ్ పార్టీ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దీక్షకు మద్దతుగా వైసీపీ నాయకులు సత్తిరామకృష్ణ రెడ్డి, తిప్పల నాగిరెడ్డి, పసుపులేటి ఉషాకిరణ్, సిఐటీయూ నగర అధ్యక్షుడు ఆర్కేఎస్వీకుమార్, బి. జగన్, సుబ్బారావు, అప్పలరాజు, నూకరాజు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పడాల రమణ, జిల్లా కార్యదర్శి ఎం మన్మథరావు, బి. వెంకట్రావ్, రమణ మూర్తి, విద్యుత్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు పరుశురాం, కేదారిశ్వరీ, శారధ, అచ్చెంనాయుడు,జగదీష్, చంద్రశేఖర్, వాసు తదితరులు పాల్గొన్నారు.



మీటర్లతో ర్యాలీ చేస్తున్న కార్మికులు

26న గురుదేవులు రవిశంకర్‌తో రుద్రపూజ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంస్థ ప్రతినిధులు

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: పరమ పూజ్య గరుదేవులు రవిశంకర్ ఆధ్వర్యంలో రుద్రపూజ, దివ్యసత్సంగం కార్యక్రమం ఈ నెల 26వ తేదీన ఉదయం 6 గంటల నుండి ఏయూ కాన్వకేషన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు ద ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధులు, బీజేవైఎం నాయకులు ఆడారి కిషోర్ కుమార్ తెలిపారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయన విశాఖ వస్తున్న సందర్భంలో విశ్వశాంతిని, విశాఖ నగరానికి మంచి జరగాలన్నా ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. 158దేశాలు తిరిగి విశేష గరువుగా కీర్తి సంపాధించిన ఆధ్యాత్మిక గురువు రవిశంకర్ విశాఖకు రావడం మన అదృష్టంగా భావిస్తున్నామని వెల్లడించారు.

సంస్థ ప్రతినిధి రాధ కృష్ణ మాట్లాడుతూ ఈ రుద్రపూజలో పాల్గొని పూజ ఫలాన్ని ప్రతి ఒక్కరు స్వీకరించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రతినిధి రాధిక మోహన్, మీడియా కొ ఆర్డినేటర్ సవితా మహంతి, స్టేట్ టీచర్స్ కొ ఆర్డినేటర్ ఆరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరిగా ద విశాఖ కొ ఆపరేటీవ్ ఎన్నికలు



డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: ద విశాఖ కొ ఆపరేటీవ్ సొసైటీ లిమిటెడ్ ఎన్నికలు శుక్రవారం డాబాగార్డెన్స్ డివిజన్ సహకార శాఖ అధికారి కార్యాలయంలో హోరాహోరిగా సాగాయి. ఐదు సంవత్సరాల పాలనకు గానూ ఈ ఏడాది 17 మంది అభ్యర్థులు పోటీలో పాల్గొన్నారు. దీనిలో 9 మంది మాత్రమే డైరక్టర్లుగా నియమతులవుతారు. కాగా 341 మంది ఓటర్లు ఓటు వినియోగించుకోవల్సి వుండగా మధ్యాహ్నం 2 గంటలకు గానూ 260 ఓట్లు నమోదు అయ్యాయి. మిగితా ఓటర్లు సాయంత్రం లోగా వినియోగించుకుంటారని అంచనా. సాయంత్రం 7 గంటలకు ఎవరు నెగ్గారన్నా రిజల్ట్ తేలనున్నంది. ఓటర్లులో ప్రాథమిక సహకార సంఘాలు, షుగర్ ఫ్యాక్టరీ, టౌన్ ఎంప్లాయిస్ కొ ఆపరేటీవ్ సొసైటీ సభ్యులు తదితర సంస్థలు ఓటును వినియోగించుకోనున్నారు. వరుసుగా 1 నుండి ఆడేపల్లి నూకరాజు, అప్పల సూర్య ప్రకాశ్‌రావు, నక్కా ఈశ్వరరావు, ఎం శ్రీనివాస్, కె. పైడితల్లి దొర, కృష్ణ నాగిరెడ్డి, కోడిదాసు వరహానరసింహం, గవర వెంకటరమణ, పిచిక శంకరరావు, పి. వెంకటేశ్వరరావు, మడ్డు మహేశ్వరరావు, ఎం సత్యాన్నారయణ, రాపేటి విశ్వేశ్వరావు, వి. శాంబశివరావు, వై. వరప్రసాద్, ఎస్. హరికుమార్, ముక్కు శ్రీనివాసులు బ్యాలేట్‌లో వున్నారు.

ఇంటర్ పరీక్షల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు

ఏయూ,న్యూస్ లీడర్ : ఈ నెల 28వ తేదీ నుంచి వచ్చే నెల 19వ తేదీ వరకూ ఇంటర్ పరీక్షలను ఇంటర్ బోర్డు నిర్వహించనున్నది. పరిక్షల కేంద్రాలపై మానవ వనరుల శాఖ మంత్రివర్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు ఆంధ్రయూనివర్సిటిలోని అకడెమిక్ సెనేట్ మందిరములో విడియోకాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫిరెన్స్ లో భాగంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది పరీక్షలకు 10,26,891 మంది దరఖాస్తు చేసుకోగా. ప్రథమ సంవత్సరం పరీక్షలకు 5,09,898 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 5,16,993 దరఖాస్తులు చేసుకున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఇంటర్ పరీక్షల నిర్వహ ణకై 1423 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా వాటిలో 116 కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించినట్లు చెప్పారు. ఎటువంటి అవాంతరాలు జరుగకుండా విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని మంత్రి ఇంటర్ బోర్డు కార్యదర్శి ఉదయలక్ష్మికి సూచించారు. హాల్ టికెట్లను ఇంటర్‌బోర్డు వెబ్ సైట్ నుండి డైన్ లోడ్ చేసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం కలిపి సుమారు 10 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారు. పరిక్ష కేంద్రాలకు దగ్గరగా ఉన్నటువంటి జిరాక్ష్ సెంటర్లను మూసివేయించాలని కార్యదర్శి విజయలక్ష్మి వివరంచారు. ఈ కార్యక్రమంలో భాగంగా వర్సిటి ఉపకులపతి ఆచార్య జి నాగేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య వి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్రకు దగా చేస్తున్న కేంద్రం

ఉత్తరాంధ్ర భూబాగంతో వున్న జోన్ కావాలి - ఉత్తరాంధ్ర రక్షణవేదిక అధ్యక్షుడు శివశంకర్

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: ఉత్తరాంధ్ర జిల్లాలైన విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల మొత్తం భూభాగాన్ని విలీనం చేస్తూ రైల్వేజోన్ కావాలని ఉత్తరాంధ్ర రక్షణవేదిక అధ్యక్షుడు శివశంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం వీజెఎఫ్‌లో ఉత్తరాంధ్ర రక్షణవేదిక ఆద్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసవదర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ఇవ్వడానికి రైల్వేబోర్డు సాద్యాసాద్యాలను పరిశీలిస్తూ ఉత్తరాంధ్రకు కుట్ర చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. విశాఖ కేంద్రంగా రైల్వేజోన్‌ప్రకటించి ఉత్తరాంధ్రను మాత్రం ఈస్ట్‌కోస్టు రైల్వేలోనే వుంచాలని భావిస్తోందన్నారు. గుంతకల్, విజయవాడ, గుంటూరు డివిజన్లతో పాటు కేవలం విశాఖ రైల్వేస్టేషన్ ను మాత్రమే కొత్తజోన్‌లో విలీనం చేయాలని చూస్తోందన్నారు. రైల్వేజోన్ పూర్తిగా రాజకీయనిర్ణయమే అన్నారు. సాంకేతిక, ఆర్థిక అంశాలు ఏమాత్రం పరిగణలోకి తీసుకోవడం లేదన్నారు. వాల్తేరు డివిజన్‌ను ముక్కలు చేస్తే ఉత్తరాధ్రకు అన్యాయం చేసినట్లేనన్నారు. ఒడిశాకు ప్రత్యేక డివిజన్ ఏర్పాటుచేసి విశాఖకేంద్రంగా ప్రత్యేకజోన్ కేటాయించాలన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న శివశంకర్

బాబు గొప్ప...జాబు దిబ్బ

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చుకుంటూ, సీఐఐ సదస్సులకు భారీ ప్రచారం కల్పించుకుంటున్నారు. తీరా ఆ సదస్సుపై గంపెడు ఆశలతో అక్కడకు వెళ్లే యువ తకు ఎప్పుడూ నిరాశే. అవగాహన ఒప్పంద సదస్సుల్లో యువతకు ఉద్యోగాలు ఎలా ఇస్తారు, ఎలా సంపాదించుకోవాలి అనేదానిపై ఎలాంటి అవగాహన కల్పించరు. కేవలం కాకిలెక్కలతో

కాలక్షేపం చేసి సభ ముగించేస్తారు. చంద్ర బాబునాయుడు ప్రభుత్వం ఇప్పటికే రెండు పర్యాయాలు సీఐఐ సదస్సులను నిర్వహించింది.

ఇది మూడో సదస్సు. 2016,17 సంవత్స రాల్లో జరిగిన సదస్సులకు అనుగుణంగా ప్రభుత్వ అంచనా ప్రకారం రూ.15.3 లక్షల కోట్ల రూపాయల విలువైన ఒప్పందాలు జరిగాయి. అయితే వీటిలో ఇప్పటి వరకు కేవలం రూ.32,735 కోట్ల విలువైన పరిశ్రమలు మాత్రమే వచ్చాయని అధికారులే ఒప్పుకుంటున్నారు. కానీ నిజానికి ఇందులో నాలుగో వంతు కూడా కార్యరూపం దాల్చలేదనే చెప్పుకోవాలి. 2016లో 4.76 లక్షల కోట్ల రూపాయల విలువైన ఒప్పందాలు జరిగాయని ప్రభుత్వం ప్రకటిం చింది. తద్వారా 9.58 లక్షల ఉద్యోగాలు వస్తాయని చెప్పింది. 2017లో రూ.10.54 లక్షల రూపాయల ఒప్పందాలు చేసుకోగా 22.34 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని ప్రచారం చేసింది. కానీ అధికారిక లెక్కల ప్రకారం ఇప్పటి వరకు రాష్ట్రంలో కేవలం 137 పరిశ్రమలు మాత్రమే ఉత్పత్తుల స్థాయికి వచ్చాయి. అయినా వాటిలో భారీగా ఉపాధిని కల్పించే పరిశ్రమల సంఖ్య బహు స్వల్పం. 16 పరిశ్రమలు ఉత్పత్తులు చేస్తున్నాయని, 17 పరిశ్రమలు యంత్ర సామగ్రిని సమకూర్చుకునే పనిలో ఉన్నాయని, మరో 53 పరిశ్రమలు కట్టడాల స్థాయిలో ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. నిజానికి ఇవన్నీ కలిపినా కూడా 67,890కోట్ల రూపాయల పెట్టుబడులు మాత్రమే వచ్చినట్టవుతుంది. పైగా ఇవి ఎప్పటికి తుది రూపం దాలుస్తాయో కూడా చెప్పలేం.

పాత వాటికే కొత్త ప్రచారం...

చంద్రబాబు నాయుడు ప్రభుత్వం లెక్కల్లో చూపిస్తున్న పరిశ్రమల జాబితాలో చాలా వరకు పాత పరిశ్రమలే కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఉత్పత్తుల స్థాయిలో ఉన్నవాటిని, విస్తరణ దశలో ఉన్న వాటిని కూడా కొత్త పరిశ్రమలుగా చూపిస్తోంది. దేశ వ్యాప్తంగా వ్యాపారాలు చేస్తూ ఏపీలో కొత్తగా ఒక శాఖను ఏర్పాటు చేయాలను కున్నా అది కూడా కొత్త పరిశ్రమల లెక్కలోకే వస్తుందని బుకాయిస్తోంది. అంతే కాకుండా అలాంటి పరిశ్రమల్లో ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్న వారిని కూడా ఇక్కడ ఉపాధి పొందిన వారి జాబితాలోనే చూపించింది.

ఇవన్నీ దగాలే...

విశాఖలో రెండు దశాబ్దాల క్రితమే రూపుదిద్దుకున్న హిందుజ నేషనల్ పవర్ ప్రాజెక్ట్స్‌తో ఉమ్మడి ఏపీ ప్రభుత్వం ఎంఓయూ కుదుర్చుకుంది. ఇదే ప్లాంట్‌తో 2016 సంవత్సరంలో ప్రభుత్వం మళ్లీ ఒప్పందం కుదుర్చుకుని రూ. 5,545 కోట్ల పెట్టుబడులు వచ్చాయని, 700మందికి ఉపాధి లభించిందని చెబుతూ తన ఖాతాలో వేసుకుంది. అనంతపురం లో ఉన్న ఒక బేసిక్ మెటల్స్, ఎల్లాయిస్ పరిశ్రమకు దేశ వ్యాప్తంగా బ్రాంచిలు ఉండగా అన్ని చోట్ల పని చేసే వారిని కలుపుకొని ఇక్కడే ఉపాధి పొందుతున్నట్టు లెక్కల్లో చూపించింది. నెల్లూరులో గల గాయత్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు 2016లో సెంకార్బ్ అనే విదేశీ సంస్థ భాగస్వామి అయ్యింది.

దాని వలన కొత్తగా వచ్చిన పెట్టుబ డులు ఏమీ లేకపోయినా దానికి కూడా ప్రభుత్వం ఎంఓయూ కుదుర్చుకుంది. కృష్ణా జిల్లాలోని ఒక మెరైన్ ఎక్స్‌పోర్టు కంపెనీతో ఎంఓయూ కుదుర్చుకున్న ప్రభుత్వం మత్స్యకారులు, దినసరి వేతన కార్మికులను సైతం ఉద్యోగుల జాబితాలో చూపించింది. శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి గత భాగస్వామ్య సదస్సుల్లో కుదిరిన ఒప్పందాల మేరకు ఇప్పటికీ పరిశ్రమలు ఏర్పాటు కాలేదు. ఇంకొన్నింటికి భూ సంబంధమైన వివాదాలు న్నాయి. కోవలెంట్ లాబొరేటరీస్, రాజయోగ్ గ్రానైట్ ఇంటర్నేషనల్, హైసింత్ ఫార్మా, లాన్‌టెక్ ఫార్మాస్యూటికల్స్, లిక్వినాక్స్ గ్యాస్, ట్రైమాక్స్ శాండ్, ట్రిడెంట్ గ్రీన్‌టెక్, ఎన్‌సీసీ, నాగార్జున అగ్రికెమ్ సంస్థలు ఒప్పందాలు చేసుకున్నవాటిలో ఉన్నాయి. ఈ పరిశ్రమలన్నీ నెలకొల్పితే సుమా రుగా రూ.8 వేల కోట్ల పెట్టుబడులు జిల్లాకు సమకూరుతాయని, పది వేల మందికి వరకు ఉపాధి అవకాశాలు లభిస్తాయిని చెప్పారు. ఇప్పటి వరకు ఏ ఒక్కటీ ఆచరణలోకి రాలేదు. ఇలా ప్రతిదానిలో బూటకపు లెక్కలు తప్పితే ఎక్కడా వాస్తవంగా పెట్టుబడులు గాని ఉద్యోగాలు రావడం లేదు.

ఇప్పుడు మూడు లక్షల కోట్లు వస్తాయట...

ఈ ఏడాది భాగస్వామ్య సదస్సు ద్వారా మూడు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం చెబుతోంది. ఈసారి కార్యరూపం దాల్చే కంపెనీలతోనే ఒప్పందాలు చేసుకుంటామని చెబుతోంది. అంటే ఇంత వరకు జరిగినవి పనికిరాని ఒప్పందాలేనని ప్రభుత్వం పరోక్షంగా అంగీకరించినట్టే. ఇకపోతే వీటిలో కనీసం 60శాతం వరకు గ్రౌండింగ్ అయ్యేలా చూసుకుంటామని హామీ ఇస్తోంది. దీని నిర్వహణ బాధ్యతలను చూస్తున్న సీఐఐ ఒక్కో దేశాన్నీ నాలుగు కన్సెల్టెన్సీ సంస్థలకు అప్పగించింది.

మంత్రులకు చిత్తశుద్ధి కరవు...

ఉత్తరాంధ్ర మంత్రులకు నిరుద్యోగల భవిష్యత్‌పై పూర్తిగా చిత్తశుద్ధి కొరవడిందనే చెప్పుకోవాలి. ప్రభుత్వం కుదుర్చుకున్న ఎంఓయూలు చిత్తుకాగితాల్లా మారిపోతున్నా, పరిశ్రమల స్థాపన జరగకున్నా వారు మాత్రం కనీసం స్పందించడం లేదు. పొద్దస్తమాను చంద్రబాబు సంకీర్తనావళి తప్పితే నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయం గురించి వారు పట్టించుకోవడం లేదు. మంత్రుల నిర్లక్ష్యం కారణంగా ఉత్తరాంధ్ర పారిశ్రామికంగా, ఉపాధి పరంగా మరింత వెనుకపడిపోతోంది.

జీతాలు తక్షణమే చెల్లించాలి

ఏఐటియూసీ అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్



ధర్నా చేస్తున్న కార్మికులు

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: కింగ్‌జార్జి ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులకు బకాయిపడ్డ మూడునెలల జీతాలు తక్షణమే చెల్లించాలని ఏపీమెడికల్‌కాంట్రాక్టువర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బి.ప్రశాంత్ కుమార్ డిమాండ్‌చేశారు. శుక్రవారం కేజీహెచ్ పర్యవేక్షణాధికారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు చాలీచాలని జీతాలతో బతుకుతున్నారని, జీవో68, 108 ల ప్రకారం రూ.10వేలు వేతనంగా ఇవ్వాలని కాని కేవలం రూ.6వేలు మాత్రమే ఇస్తున్నారని శ్రామికశక్తిని దోచుకుంటున్నారన్నారు. కెజిహెచ్‌లో 400మంది కార్మికులుండాలి కాని కేవలం 250 మందితో పినిచేయిస్తూ కాంట్రాక్టర్ లాభపడుతున్నాడన్నారు. ముంబైకి చెందిన ఏవన్ ఫెసిలిటీస్ ప్రోపర్టీస్ మేనెజర్స్ సంస్థ కు ప్రభుత్వం వర్కు ఇవ్వగా ఈసంస్థనుంచి స్థానిక ఆరేటి.వరప్రసాద్ సభ్ కాంట్రాక్టు తీసుకుని కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఈసంస్థ కాంట్రాక్టు తీసుకుని 22నెలలు గడుస్తుందని ఇప్పటికి కేవలం 10నెలలుమాత్రమే ఈఎస్‌ఐ, పిఎఫ్ లుజమచేశారని ఆవేధన వ్యక్తంచేశారు. తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో అధికసంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

యతిరాజు అసలు యాక్టర్

(మొదటి పేజీ తరువాయి)

విమర్శలకు తావిస్తుంది. కొండగెడ్డ కబ్జాకు ప్రోత్సహించడంలో యతిరాజులు అత్యుత్సాహం చూపడం వెనుక అవినీతి కోణం వెలుగు చూస్తుంది. నిజానికి 2016వ సంవత్సరం నవంబర్ 29వ తేదీన బిఆర్‌టిఎస్ రహదారికి అవసరమైన గ్రీన్‌బెల్ట్‌ను విడిచి నూతన ప్లానును రూపొందించారు. ఈ ప్లాను ప్రకారం కేవలం 41సెంట్ల భూమికి రిజిస్ట్రేషన్ చేయాల్సిన జోనల్ మేనేజర్ అవిషయాన్ని మరుగునబెట్టి అవినీతి కూపంలో కూరుకుపోయాడు. 2017వ సంవత్సరంలో ప్లాటు రిజిస్ట్రేషన్ నిర్వహించినప్పటికీ 51సెంట్ల విస్తీర్ణానికి రిజిస్ట్రేషన్ చేయడం వెనుక జోనల్ మేనేజర్ యతిరాజుల పాత్ర ఉన్నట్టు తీవ్ర ఆరోపణలు విన్పిస్తున్నాయి. దీంతో ఇప్పుడు ఆయన ప్లాటు విస్తీర్ణం తగ్గకుండా కొండగెడ్డను సయితం ఫణంగా పెట్టి నిర్మాణాలకు అనుమతిస్తు న్నట్టు చెబుతున్నారు. ప్లాటు విస్తీర్ణం తగ్గితే ప్లాటు ఓనర్‌తో వివాదం మొదలై జెడ్ఎం బాగోతం బహిర్గతం అవుతుందన్నది ఆయన అవేదనగా చెబుతు న్నారు. ఈ మొత్తం వ్యవహారాన్ని పక్కదోవ పట్టించేందుకు మొక్కుబడిగా నిర్మాణాల్ని తొలగించి మమ అన్నించేందుకు జెడ్ఎం పడరానిపాట్లు పడ్తున్నాడంటున్నారు. జెడ్ఎం యతిరాజుల వ్యవహారంలో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తే వాస్తవాలు బహిర్గతమవుతాయంటున్నారు. విశాఖలో జరుగుతున్న సిఐఐ సమావేశానికి రాష్ట్ర పరిశ్రమలశాఖా మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి విచ్చేస్తుండట ఈ వ్యవహారం లీడర్‌లో ప్రత్యేక కథనం వెలవడంతో ఖంగుతిన్న అధికారులు తొలగింపు వ్యవహారానికి శ్రీకారం చుట్టారు. అయితే మొక్కుబడిగా తొలగింపు కార్యక్రమాన్ని ౦౦౦ముగించిన అధికారులు మంత్రికే మస్కా కొట్టారు. ఎపిఐఐసి జోనల్ మేనేజర్ యతిరాజులు ఈ మొత్తం వ్యవహారాన్ని మసిపూసి మారేడు కాయగా చేసి మంత్రిని తప్పుదోవ పట్టించినట్టు తెలుస్తుంది. కొండగెడ్డ వ్యవహారాన్ని పక్కనబెట్టి ప్లాటు విస్తీర్ణం పెరగలేదంటూ మంత్రికి వివరణ ఇవ్వడం కొసమెరుపు. నిజానికి 112మీటర్లు పొడవు, పది మీటర్లు వెడల్పు వున్న గెడ్డను పూర్తిగా మింగేసి ప్లాటును చదును చేసిన విషయాన్ని లీడర్ వెలుగులోకి తెచ్చింది. దీనిపై వివరణ కోరిన మంత్రిని జోనల్ మేనేజర్ యతిరాజులు పక్కదారి పట్టించి నట్టు తెలుస్తుంది. పెందుర్తి మండలం గుర్రంపాలెం ఐడిఎలో గాజువాక మాజీ ఐలా చైర్మన్ సత్యనారాయణ సి-3ప్లాటును పొందారు. అయితే బిఆర్‌టిఎస్ రహదారి ఏర్పాటు కావడంతో నిబంధనల ప్రకారం 15మీటర్ల వెడల్పుతో గ్రీన్‌బెల్ట్‌ను ఏర్పాటు చేశారు. దీని కారణంగా సత్యనారాయణ పొందిన ప్లాటు విస్తీర్ణం 51సెంట్లనుంచి 41సెంట్లకు తగ్గింది. అప్పటికే ఎపిఐఐసికి 51సెంట్ల భూమికి డబ్బు చెల్లించడంతో అధికారులు సయితం ఇరకాటంలో పడ్డారు. తగ్గిన విస్తీర్ణం పది సెంట్లకు తిరిగి డబ్బు చెల్లించా ల్సిన అధికారులు కొండగెడ్డను ఫణంగా పెట్టారు. విస్తీర్ణాన్ని ఎలాగోలాగ పెంచేందుకు గెడ్డమీద నిర్మాణానికి అనధికారికంగా అనుమతిచ్చారు. అయితే 7.53ఎకరాల్లో ఏర్పాటైన కామాన్ ఫెషిలిటీ సెంటర్‌లో ప్లాట్లు పొందిన వారికి ఇది అటంకంగా మారింది. కొండవాలు గెడ్డ కావడంతో ఎక్కడో కొండల్లో నుంచి వర్షం నీటి ప్రవాహం ఈ గెడ్డనుంచి వెళ్లాల్సి రావడంతో ప్లాటు ఓనర్లు అందోళనకు గురయ్యారు. ఈ విషయాన్ని అధికారులతో పాటు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో జోనల్ మేనేజర్ యతిరాజులు గెడ్డపై నున్న నిర్మాణాన్ని తొలగించేందుకు శ్రీకారం చుట్టారు. ఏదో మొక్కుబడిగా నిర్మాణాలు తొలగించి విడిచి పెట్టడం పలు విమర్శలకు తావిస్తుంది. జెడ్ఎం యతిరాజులు ఈ మొత్తం వ్యవహారాన్ని పక్కదారి పట్టించేందుకు యత్నిస్తున్నాడంటూ పలువురు ప్లాటు ఓనర్లు బహిరంగంగానే విమర్శలకు దిగుతున్నారు.

కొండగెడ్డ కోసం కోర్టుకు

కొండల్లోంచి వచ్చే నీటి ప్రవాహానికి అడ్డుగా నిర్మాణాలకు ఎపిఐఐసి అనుమతిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని పలువురు ప్లాటు ఓనర్లు చెబుతున్నారు. భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు మేరకు సహాజ వనరులైన వాగు,గెడ్డలలో నిర్మాణాలకు అనుమతించడం నేరం. ఇది తెలిసి ప్రభుత్వ రంగసంస్థ అయిన ఎపిఐఐసి అధికారులు నిర్మాణాలకు అనుమతిస్తే కోర్టులో సవాల్ చేస్తామని చెబుతున్నారు. గెడ్డలను సంరక్షించాల్సిన అధికారులే నిర్మాణాలకు అనుమతించడం కంచె చేను మేసిన చందంగా ఉందని పలువురు దుయ్యబడ్తున్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఎడిటోరియల్

పంచాంగం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిరరుతువు ఫాల్గుణ మాసం శుక్లపక్షం

తి.నవమి రా. 10:38 వరకు
రోహిణి ప.11:19 వరకు
వర్జ్యం సా. 4:32 నుండి 6:03 వరకు
దు.ము: ఉ. 6-20 నుండి 8-05 వరకు
రా.కా: ప. 9-14 నుండి 10-48 వరకు

విశాఖపట్నం
శనివారం 24-2-2018

దృష్టి మరలడానికే

అదో అగ్రరాజ్యం. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా యుద్ధ క్షేత్రంలో ఉపయోగించే స్థాయి ఆయుధాలను కూడా చాక్లెట్లు కొనుక్కున్నంత తేలిగ్గా చిన్న పిల్లలు సైతం కొనుక్కోవచ్చు. అటువంటి పరిస్థితుల్లో మతిభ్రమించిన వ్యక్తులు ఆయుధాలను ఉపయోగించి మారణకాండకు పాల్పడటం అమెరికాలో సర్వసాధారణ మైంది. సరిగ్గా అటువంటి సంఘటన ఫ్లోరిడా రాష్ట్రంలోని పార్క్‌లాండ్ పాఠశాలలో జరిగింది. ఆ పాఠశాలకే చెందిన విద్యార్థి ఒకడు తనతోపాటు తెచ్చుకున్న మెషిన్‌గన్‌తో విచక్షణా రహితంగా 17మంది విద్యార్థులను కాల్చేశాడు. అనేకమంది విద్యార్థులను గాయపరిచాడు. అమెరికాకు అదొక విషాదం. పార్క్‌లాండ్ పాఠశాలలో ఈ సంఘటన జరిగిన నాలుగు రోజులకు అమెరికన్ మీడియా ముఖ్యంగా న్యూయార్క్ టైమ్స్ ఈ జాతీయ విషాదాన్ని రష్యా వ్యతిరేక ప్రచారంగా మార్చటమే కాకుండా యుద్ధోన్మాదాన్ని రెచ్చగొడుతున్నది. గత వారాంతంలో అమెరికా న్యాయశాఖ కొందరు రష్యన్ వ్యక్తులు అమెరికాకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఆరోపించింది. ఈ విషయాన్ని సాకుగా తీసుకుని అమెరికా, రష్యా మధ్య ఘర్షణ వాతావరణాన్ని మరింతగా వేడెక్కించే ప్రయత్నం అమెరికా మీడియా చేస్తున్నది. ఈ ఆరోపణను మరింతగా విస్తృతపరిచి ఫ్లోరిడా పాఠశాలలో కాల్పులకు రష్యానే కారణమన్నట్టుగా మీడియా ప్రచారం చేస్తున్నది. అంతేకాకుండా అమెరికా సమాజంలో సామాజిక చీలికలు ఏర్పడటానికి రష్యా బాధ్యత వహించవలసి ఉంటుందనే వాదనను అమెరికా మీడియా ముందుకు తెచ్చింది. అమెరికాలోని సామాజిక చీలికలకు రష్యా బాధ్యతవహించాలనే వాదనలో ఏమాత్రం హేతువు లేదు. అది పూర్తిగా మూర్ఖమైనదనే విషయాన్ని దారుణంగా జరిగిన కాల్పులే తెలియజేస్తున్నాయి. అమెరికా సమాజంలో తీవ్రమౌతున్న అనేక వైరుధ్యాలకు ప్రగతిశీలంగా వ్యక్తీకరించే వీలు లేకపోవటంతో అవి హింసాత్మకంగా బహిర్గతమవు తున్నాయి. సమాజంలో నెలకొన్న హింసాత్మక ధోరణులు, మానసిక ఆరోగ్య కేంద్రాలు లేకపోవటం, కనీసం మనోవిజ్ఞాన శాస్త్రం కూడ అందుబాటులో లేకపోవటం వంటి సామాజిక కారణాలు ఈ కాల్పుల ఘటన వెనుక ఉన్నాయని ఎవరైనా విశ్లేషించే ప్రయత్నం చేస్తే వారిని అమెరికా సమాజంలో చీలికలు తీసుకురావటానికి ప్రయత్నించే 'రష్యా ఏజెంట్లు' అని ముద్ర వేస్తున్నారు. నిజానికి ఇతర దేశాల ఆంతరంగిక విషయాలలో జోక్యం చేసుకున్న చరిత్ర అమెరికాకు ఉన్నంతగా ప్రపంచంలో మరే దేశానికీ లేదు. లాటిన్ అమెరికా దేశాలలోను, మధ్య ప్రాచ్యంలోను ప్రభుత్వాలను హింసాత్మకంగా కూలదోసిన చరిత్ర అమెరికాది. అటువంటి హింస ఇంకా సిరియా, అఫ్ఘనిస్థాన్, లిబియా దేశాలలో కొనసాగుతున్నది. విదేశాలలో పనిచేస్తున్న అమెరికా జర్నలిస్టులలో చాలామంది వృత్తితోపాటు అమెరికా గూఢచారులుగా కూడా పనిచేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ మధ్యకాలంలో ముఖ్యంగా ఇరాక్ యుద్ధ కాలం నుంచి అమెరికా ప్రచార సాధనాలు అమెరికా గూఢచార సంస్థలతో మమేకమై పనిచేస్తున్నాయి. అంతేకాకుండా తమ శత్రుదేశాలపై అసత్య ప్రచారం చేయటానికి అమెరికా విదేశాంగ శాఖ సాధనంగా అమెరికా మీడియా పనిచేస్తున్నది. ఇందుకు ఉదాహరణగా న్యూయార్క్ టైమ్స్ రిపోర్టర్ థామస్ ఫ్రీడ్‌మన్‌ని తీసుకోవచ్చు. అమెరికా గూఢచార ఏజన్సీలకు ప్రతినిధి అన్నట్టుగా ఈయన మాట్లాడుతుంటాడు. ఈయన జీవిత చరిత్రకు పెట్టిన పేరు 'ఇంపీరియల్ మెస్సెంజెర్.' ఈ పేరు ఈయన పోషిస్తున్న పాత్రకు సరిగ్గా సరిపోతుంది. అమెరికాలోని ప్రజాస్వామ్య మనుగడకు రష్యాతో ప్రమాదం ఏర్పడిందని ఫ్రీడ్‌మన్ ఫిబ్రవరి 18న న్యూయార్క్ టైమ్స్‌లో రాశాడు. '2016లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో జోక్యం చేసుకున్న 13మంది రష్యన్లను గూఢచార సంస్థలలో పనిచేసిన అనుభవం గల రాబర్ట్ మ్యుల్లర్ గుర్తించాడు. వీరందరికీ రష్యా పాలనా యంత్రాంగంతో సంబంధం ఉన్నది. ఎన్నికలపై ఆధారపడిన మన ప్రజాస్వామిక వ్యవస్థపై జరిగిన ఈ దాడికి జవాబుగా మన జాతీయ రక్షక దళాలను సమీకరించాలి. మనకిప్పుడు కావలసింది వాటికి నాయకత్వం వహించే అధ్యక్షుడు.' అంటే ఫ్రీడ్‌మన్ అభిప్రాయంలో అమెరికా రక్షణకు గూఢచార, సైనిక నిష్ణాతులతో కూడిన బృందం పుతిన్‌పై దాడి చేయటానికి వ్యూహరచన చేయాలి. అంటే రష్యాపై యుద్ధం ప్రకటించాలి. సమాజంలోని అంతర్గత వైరుధ్యాలనుంచి ప్రజల దృష్టి మరల్చటమే లక్ష్యంగా ఇటువంటి ఆర్భాటంతో కూడిన అసత్య ప్రచారం కొనసాగుతున్నది. సామాజిక అసమానతలు, పరాయీకరణ, పోలీసు హింస, ఎడతెగని యుద్ధాలువంటి విషయాలకు వ్యతిరేకంగా కోపంతోవున్న కోట్లాది ప్రజల దృష్టిని మరల్చే లక్ష్యంతో ఇటువంటి ప్రచారం సాగుతుంది. పార్క్‌లాండ్ కాల్పుల ఉదంతంలో రష్యా ప్రమేయం ఉన్నదనే ప్రచారం ఈ కోవకే చెందుతుంది.

మాటలకు చేతలకు బోలెడు తేడా



నరేంద్ర మోదీ రెండోసారి అధికారంలోకి రాబోతున్నారా అనేది ఊహకందనిదే. కానీ మనం చెప్పగలిగేది అందరిలాగా ఆయనది ప్రథమ గెలుపు. కానీ ఆతర్వాత తన అనుచరణ గణంపై ఆధారపడిన ఆయన ఆచరణ, ఆయన మొదట్లో సాధించిన 282 మ్యాజిక్ ఫిగర్‌లో 50 స్థానాలు తగ్గించింది. ఇదే కొనసాగితే.. మునుముందు ఆయన ముందున్నది గెలుపుబాట కాదు, ఓటమి బాటే. జైట్లీ నేర్పిన మొదటి పన్ను ఎగవేత నిరోధక వ్యవస్థ అదే. వేబిల్ వెబ్‌సైట్ వైఫల్యంపై స్పందించిన కేంద్ర కస్టమ్స్, ఎక్సైజ్ బోర్డు ఎలక్ట్రానిక్ వే బిల్లుల జారీకి మరో తేదీని ఖరారు చేస్తామని, అప్పటినుంచే అది వర్తిస్తుందని సెలవిచ్చింది. ప్రభుత్వం చేపట్టే భారీ కార్యక్రమాలకు ఎంతటి సమర్థమైన మౌళిక వసతులు ఉన్నప్పటికీ అందులో చిన్నలోపము న్నా లక్ష్యం నెరవేరదు అన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. కానీ మోదీ హామీ ఇచ్చినట్లుగా ప్రభుత్వం వ్యవస్థాగతంగా సంస్కరణలు తీసుకురావటంలో అశక్తతను చూపుతున్నది.

ఈ మధ్య కాలంలో మోదీ ప్రభుత్వ పయనం ఏమిటన్న ది ఆయన ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ చెబుతున్న ది. బడ్జెట్ సందర్భంగా దేశవ్యాప్తంగా జరిగిన చర్చలు, ఊహాగానాలు మోదీ ప్రభుత్వ భవిష్యత్తుకు నిదర్శనాలుగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా గడిచిన పదేండ్లలో మొదటిసారి బడ్జెట్ ఏకకాలంలో బలహీనంగా, అస్పష్టంగా ఉన్నది. బడ్జెట్ అంటే అనేక విధాన నిర్ణయాలు, అనేక కొత్త అంశాలు, ప్రణాళికల సవరణలు ఉంటాయి. ఓ వారంపాటు అందరిదృష్టిని బడ్జెటే ఆకర్శించాలి. కానీ ఇవేవీ ఈసారి బడ్జెట్‌లో లేకుండా చాలా బలహీనంగా ఉన్నది. మరో విషయమేమంటే బడ్జెట్ రోజున ఎలాంటి భారాలు మోపబోతున్నారు, ఏ వస్తువులపై ఎలాంటి పన్నులు వేయబోతున్నారు అనేది బాగా చర్చ జరిగింది. కానీ ఇవేవీ లేకుండానే ఈ బడ్జెట్ ముగిసింది. అలాగే బడ్జెట్ రోజు దానికంటే ఎక్కువగా మరో రెండు అంశాలు అందరిదృష్టిని ఆకర్శించాయి. మొదటిది రాజస్థాన్‌లో జరిగిన ఉప ఎన్నికల గురించి, అక్కడ వచ్చిన ఫలితాల గురించి చెప్పుకో వాలి. అక్కడ బీజేపీకి వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. వాస్తవానికి ఈ వ్యతిరేకత ఏ రీతిన ఉన్నదో ప్రపం చానికి చాటిచెప్పింది. అల్వార్ నియోజకవర్గం స్థానాన్ని 2014లో బీజేపీ రెండు లక్షల మెజారిటీతో గెలుపొం దింది. కానీ 2018లో లక్ష ఓట్ల మెజారిటీతో ఆ స్థానాన్ని కోల్పోయింది. ఈ నియోజకవర్గంలో పందొ మ్మిది శాతం ఓటర్లు బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నారు. ఈ ఒక్క ఉప ఎన్నిక ఫలితం రాబోయే సాధారణ ఎన్నికల్లో ఉత్తరాన ఉన్న ఓటరు అభివ్యక్తిని చూపింది. అది అక్కడితో ఆగకుండా మిగిలిన ప్రాంతాలపై ప్రభావం చూపే ప్రమాద సంకేతాన్ని సూచిస్తున్నది. ఈ ప్రాంతా ల్లో జరిగిన ఎన్నికల ఫలితాలన్నీ మొదటిసారి మోదీ బీజేపీ కాదని కాంగ్రెస్ పార్టీలో బలమైన నేతలు లేకు న్నా ఆ పార్టీ బలపరుస్తున్నాయి. గుజరాత్ ఎన్నికల అనంతరం అభేద్యమైన మోదీ శరీరాన్ని అల్వార్, అజ్మీర్ ఫలితాలు శక్తివిహీనం చేశాయి.

రెండోసారి మోదీ గెలుస్తారా అని అందరూ అంచనా వేస్తున్నది వాస్తవమే. అయితే అందరూ అనుకుంటున్నట్టే మోదీ మరోసారి గెలువాల్సి ఉంది. అయితే మోదీ అతని మిత్రపక్షాల సామర్థ్యాలను నమ్ముకుంటున్నాడు. నిజానికి మోదీ యాభై స్థానాల కంటే ఎక్కువే కోల్పోతాడన్నది కనబడుతున్నది. ఎందుకంటే రెండు జాతీయ పార్టీలు పోటీపడనున్న ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీని తుడిచిపెట్టలేకపోవచ్చు. వాస్తవానికి మోదీ కూడా ఓటమి పాలు కావచ్చు. ఘోరంగా ఓడిపోవచ్చు. ఈ ప్రభావం ఢిల్లీ మొదలు మిగిలిన భారతదేశమంతా కనపిస్తే దానికి కారణం మోదీ అధికార యంత్రాంగం ఈ విషయాన్ని తీక్షణంగా పరిశీలించలేదని అర్థం చేసుకోవాలి. వ్యాపారవేత్తలు ఎంతమాత్రం చెప్పుచేతుల్లో లేరని అనుకోవాలి. ఈ పరిణామాల ఫలితాలు కాలమే నిర్ణయిస్తుంది.

ఈ వాస్తవం మోదీ, అమిత్‌షాలకు చాలాకాలం క్రితమే తెలుసని కచ్చితంగా చెప్పవచ్చు. వాస్తవానికి మనకు తెలువటానికి చాలాకాలం ముందే ఈ విషయం వారికి తెలుసు. దీన్ని దృష్టిలో ఉంచుకొనే వారి అనుయాయులు బడ్జెట్ ఎలా ఉండాలనే అంశాలను రూపొందించి ఉండవచ్చు. 2004లో వాజపేయి ప్రభుత్వం భారత్ వెలిగిపోతున్నది అనే నినాదం వల్ల ఎన్నికల్లో ఓడిపోయింది. ఇప్పుడు ఆ నీడలోనే గ్రామీణ బడ్జెట్‌ను రూపకల్పన చేశారని అనిపిస్తున్నది. కానీ విధానాలకు, కేటాయింపులకు అస్సలు సంబంధం లేని వ్యవసాయ కేంద్రీకృత బడ్జెట్‌ను చూశాం. ఓట్ల సాధనకోసం, గెలుపు కోసం మోదీ ప్రభుత్వం ఎంతగా ఆందోళనలో ఉన్నదో ఈ బడ్జెట్ తేటతెల్లం చేస్తున్నది.

రెండోసారి మోదీ గెలుస్తారా అని అందరూ అంచనా వేస్తున్నది వాస్తవమే. అయితే అందరూ అనుకుంటున్నట్టే మోదీ మరోసారి గెలువాల్సి ఉంది. అయితే మోదీ అతని మిత్రపక్షాల సామర్థ్యాలను నమ్ముకుంటున్నాడు. నిజానికి మోదీ యాభై స్థానాల కంటే ఎక్కువే కోల్పోతాడన్నది కనబడుతున్నది. ఎందుకంటే రెండు జాతీయ పార్టీలు పోటీపడనున్న ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీని తుడిచిపెట్టలేకపోవచ్చు. వాస్తవానికి మోదీ కూడా ఓటమి పాలు కావచ్చు. ఘోరంగా ఓడిపోవచ్చు. ఈ ప్రభావం ఢిల్లీ మొదలు మిగిలిన భారతదేశమంతా కనపిస్తే దానికి కారణం మోదీ అధికార యంత్రాంగం ఈ విషయాన్ని తీక్షణంగా పరిశీలించలేదని అర్థం చేసుకోవాలి.

దేశంలో మూడు దశాబ్దాల తర్వాత పూర్తి మెజారిటీతో ఏర్పడిన ప్రభుత్వం, అన్ని అనుకూలతలు ఉన్న ప్రభుత్వం ప్రకటిస్తున్న బడ్జెట్లలో అది ఎంతటి రాజకీయ, ఆర్థిక ఒత్తిడిలో ఉన్నదో తెలుస్తున్నది. ఈ బడ్జె ట్లు మోదీ ప్రభుత్వపు అశక్తతను బయటపెడుతు న్నాయి. అయితే రాజకీయ ప్రాధాన్యాలే ఉన్నప్పటికీ ప్రభుత్వం కొన్ని ఉపకారాలు చేసిందని అర్థం చేసుకోవచ్చు. మౌళిక వసతుల కల్పన, ప్రభుత్వ కంపెనీలు, ప్రభుత్వరంగ బ్యాంకులు, వైద్య నియంత్రణలు తదితర అంశాల్లో వెలుగు కనిపిస్తున్నది.

ప్రభుత్వం చేపట్టే భారీ కార్యక్రమాలకు ఎంత టి సమర్థమైన మౌళిక వసతులు ఉన్నప్పటికీ అందులో చిన్న లోపము న్నా లక్ష్యం నెరవేరదు అన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. కానీ మోదీ హామీ ఇచ్చినట్లుగా ప్రభుత్వం వ్యవస్థాగతంగా సంస్కరణలు తీసుకురావటంలో అశక్తతను చూపుతున్నది. పైన ఉదహరించిన వార్తాకథనాలు కేంద్ర ప్రభుత్వ రాజకీయ దుర్బలతను దాని పరిమితమైన దృష్టిని, కార్యక్రమాల అమలు సామర్థ్యాన్ని తెలుపుతున్నాయి. తాజా బడ్జెట్ వెనుక ఉద్దేశాలు, ప్రభుత్వ హామీలకు ప్రమాణంగా కనిపిస్తున్నాయి. ఈ బడ్జెట్ ప్రభుత్వం గతంలో చెప్పిన మాటలతో పోల్చితే చాలా బలహీనంగా, అసంబద్ధంగా ఉన్నది.

బుద్ధుడు సందేశాలు



నిర్మితమైనవన్నీ అశాస్వతమే

శ్రావస్తిలోని అనాథ పిండకుని జేత వనంలో బుద్ధుడు మరొక సందర్భంలో నివసించడం జరిగింది. అప్పుడాయన నిర్వాణాన్ని గురించి ప్రసంగించి బౌద్ధ సన్యాసుల మనస్సులను ఉత్తేజపరిచాడు. ఆ శ్రమణులు ఉపదేశాన్ని అర్థం చేసుకొని, ఆలోచించి ఆమోదించి ఆనందించారు. కానీ ఒక సోదరునికి ఒక సందేహం తల ఎత్తింది. లేచి బుద్ధునికి నమ స్కరించి, నేనొక ప్రశ్న అడగవచ్చునా, అన్నాడు. అనుమతి లభించినాక అతడిలా అడిగాడు. "నిర్మితమైనవన్నీ అశాశ్వతమైన వనీ, సంఘటితమైనవన్నీ దుఃఖానికి గురికాక తప్పదనీ, సంయోగం చెందిన వాటన్నిటికి ఆత్మ లేదని బుద్ధుడు బోధించాడు. అయితే శాశ్వతానందాన్నిచ్చే నిర్వాణం ఎలా సాధ్యం?" ఆ ప్రశ్నకు బుద్ధుడు గంభీరంగా ఇలా సమాదానమిచ్చాడు. "ఓ శ్రమణులారా! భూమిగాని, నీరుగాని, గాలిగాని, వేడిగాని ఏమీ లేని స్థితి ఒకటి ఉంటుంది. ఆ స్థితిలో అనంతాకాశంగాని అనంత చైతన్యంగాని ఉండవు. శూన్యం కూడా ఉండదు. ఎరుకగాని ఎరుకలేమిగాని లేవు. ఈ ప్రపంచం, ఆ లోకం, సూర్యుడు, చంద్రుడు ఏమీ లేని స్థితి అది. అదే అవ్యక్తం.

"ఓ శ్రమణులారా ఆ స్థితిని నేను రావడం అనను, పోవడం అనను. నిలబడటం అనను. చావు అనను, పుట్టుక అనను. అది స్థిరత్వం లేనిది. మార్పు చెందనిది. అది శాశ్వతం, సనాతనం. దానికి ఆదిలేదు. అంతం లేదు. అక్కడే దుఃఖాలన్నీ అంతయ్యేది. దీని సారాంశాన్ని గ్రహింపు చేసుకోవడం కష్టం. సత్యం తేలికగా బోధపడదు. అది తెలుసుకోగలిగినవాడు, విషయాలన్నీ మాయ, శూన్యం అని గ్రహించిన వాడు కోరికలను జయించగలడు. "ఓ శ్రమణులారా! పుట్టనిది, ప్రారంభం లేనది, వ్యక్తం కానిది, నిర్మాణం కానిది ఒకటి ఉన్నది. అదే గనుక లేకపోతే పుట్టుక, ప్రారంభం, సృష్టి, నిర్మాణం గల ప్రపంచ నుంచి తప్పించు కొనడం సాధ్యం కాదు. పుట్టుక, ప్రారంభం, సృష్టి నిర్మాణం లేనిది ఒకటి ఉన్నది కాట్టి తప్పించుకొనడానికి వీలు అవుతున్నది."

శుద్ధోదనుడు

బుద్ధుని పేరు ప్రతిష్టలు దేశమంతటా వ్యాప్తి చెందాయి. కపిలవస్తులో శుద్ధోదనునికి తన కుమారుని ఉనికి తెలిసింది. వెంటనే దూత ద్వారా ఒక సందేశం పంపాడు. "నేను ముసలి వాణ్ణి అవుతున్నాను. చనిపోయేలాగో నా కుమారుని చూడాలని ఉంది. బుద్ధుని బోధనల వలన ఇతరులందరూ ప్రయోజనం పొందు తున్నారు. కాని అతని తండ్రికి, బంధువులకు ఆ భాగ్యం కలుగలేదు" అన్నదే ఆ సందేశం.

దిన ఫలాలు

శనివారం -24-2-2018

మేషం: గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. సంఘంలో గౌరవప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆకస్మిక ధన లాభం పొందుతారు. వాహనయోగం ఉంది.

కర్కాటకం: నూతన వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రులతో కలిసి విందువినోదాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

వృషభం: మిత్రులతో ఏర్పడిన విభేదాలను పరిష్కరించుకుంటారు. ఆర్థిక ఒడిదొడుకుల నుంచి బయటపడతారు. ఉద్యోగులకు స్థానచలనం ఉంది. విలువైన వస్తులాభం ఉంది.

మిథునం: ఆకస్మిక ప్రయాణాలు ఉంటాయి. నూతన మిత్రులు పరిచయమవుతారు. వివాదాలకు దూరంగా ఉండటం ఉత్తమం. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలి.

కర్కాటకం: నూతన వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రులతో కలిసి విందువినోదాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

సింహం: కుటుంబ సమస్యలు పరిష్కారం కావడంతో ప్రశాంతత పొందుతారు. కీలక నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలను తీసుకుంటారు. మిత్రుల నుంచి కీలక సమాచారం.

కన్య: బంధువులతో ఏర్పడిన విభేదాలను పరిష్కరించుకుంటారు. అనారోగ్య సమస్యలు ఎదురైనా వాటిని అధిగమిస్తారు. దీర్ఘకాలిక రుణాల నుంచి బయటపడతారు.

తుల: ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నా అవసరానికి డబ్బు అందుతుంది. బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. సంతానానికి ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

వృశ్చికం: ప్రముఖులను కలుసుకుంటారు. రాజకీయ, కళా రంగాల వారికి సన్మానయోగాలు ఉన్నాయి. ఆస్థి వివాదాలకు పరిష్కారమవడంతో లబ్ది పొందుతారు.

ధనస్సు: వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు. కొత్తకార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. బంధువుల వల్ల ఎదురైన ఒత్తిడి నుంచి బయటపడతాయి.

మకరం: కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వస్తుంది. విలువైన వస్తువులు, వస్త్రాలను కొనుగోలు చేస్తారు. మిత్రులతో కలిసి విందువినోదాలలో పాల్గొంటారు.

కుంభం: ముఖ్యమైన పనులు నిదానంగా సాగుతాయి. వివాదాలకు దూరంగా ఉండటం ఉత్తమం. ఆరోగ్యం విషయంలో, వాహనాల నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి.

అందం



తేమ పెంచే రాయి..

చర్మంపై పేరుకుపోయిన మృతకణాలు తొలగించడానికి ప్యూమిస్‌రాయిని వాడుతుంటాం. ఈ రాయిని మరికొన్ని రకాలుగా కూడా ఉపయోగించుకోవచ్చు. అదెలాగంటే..

- పాదాలకు పగుళ్లు ఉన్నప్పుడు వాటిని అలాగే వదిలేస్తే ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంది. అందుకే కనీసం వారానికి రెండు సార్లయినా పాదాలను కనీసం పది నిమిషాలు నీళ్లలో ఉంచి ప్యూమిస్ రాయితో రుద్ది చూడండి. ఇలా చేయడం వల్ల పాదాలపై పేరుకున్న మృతకణాలు తొలిగిపోతాయి.
- పాదాలమీద కొన్ని చోట్ల చర్మం బరకగా మారి దద్దుర్లలాంటివి వస్తాయి. వాటివల్ల నడుస్తున్నప్పుడు నొప్పి కూడా ఉంటుంది. అలాంటప్పుడు సమస్య ఉన్న ప్రాంతంలో ఈ రాయితో రుద్దితే అక్కడున్న చర్మం రాలిపోయి ఇంతకుముందులా మృదువుగా మారిపోతుంది.
- ప్యూమిస్ రాయితో మర్దనా చేయడం వల్ల రక్తప్రసరణ మెరుగవుతుంది. దాంతో నిర్జీవంగా ఉన్న చర్మం ఆరోగ్యవంతంగా మారుతుంది.
- ముక్కుపై బ్లాక్‌హెడ్స్ రావడం మామూలే. ఈ సమస్య మరీ ఎక్కువగా ఉన్నప్పుడు ప్యూమిస్ రాయితో రుద్దితే కాస్త ఫలితం ఉంటుంది.
- చర్మం పొడిగా మారి పొలుసులుగా ఊడిపోతుంటే కొద్దిసేపు సబ్బునీళ్లలో నానబెట్టిన ప్యూమిస్‌రాయి రుద్ది చూడండి. చర్మం మృదువుగా తయారవుతుంది.



టమాటా పేస్టును ముఖానికి వేసి 15 నిముషాల తరువాత చల్లని నీటితో కడగాలి. కడిగిన తరువాత మీ ముఖము ప్రకాశవంతముగా మెరుస్తుంది. ఒకసారి వాడిన తరువాత దీని ప్రభావము మీకే తెలుస్తుంది.

చరిత్రలో ఫిబ్రవరి 24



1810 : బ్రిటిష్ తత్వవేత్త మరియు శాస్త్రవేత్త హెన్రీ కేవిండిష్ మరణం (జ.1731).

1911 : ఆంధ్ర శిల్పి, ఆంధ్రభారతి వంటి పత్రికలకు సహాయ సంపాదకత్వం వహించిన నవలా రచయిత పిలకా గణపతిశాస్త్రి జననం (మ.1983).

1951 : ప్రతిభావంతుడైన సాహితీవేత్త, విద్యావేత్త, పండితుడు కట్టమంచి రామలింగారెడ్డి మరణం (జ.1880).

1980 : ఆంధ్ర షెల్లీ గా పేరుబడ్డ భావకవి దేవులపల్లి కృష్ణశాస్త్రి మరణం (జ.1897).

1984 : బాలానందం రేడియో అన్నయ్య న్యాయపతి రాఘవరావు మరణం (జ.1905).

1986 : ప్రముఖ కళాకారిణి రుక్మిణీదేవి అరండేల్ మరణం (జ.1904).

2013 : ప్రముఖ క్లారినెట్ విద్వాంసుడు షేక్ సాంబయ్య మరణం (జ.1950).

1948 : తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత జననం. జయలలిత (జ.ఫిబ్రవరి 24, 1948ఃమ.డిసెంబరు 5, 2016) ప్రముఖ రాజకీయనాయకురాలు మరియు తమిళనాడు రాష్ట్రానికి మే 2015 నుంచి డిసెంబరు 2016లో మరణించే దాకా ముఖ్యమంత్రిగా పనిచేసింది. అంతకు మునుపు 1991 నుంచి 1996, 2001 లో కొంతకాలం, 2002 నుంచి 2006 దాకా కూడా ముఖ్య మంత్రిగా పనిచేసింది. రాజ కీయాలలోకి రాకమునుపు తమిళం, తెలుగు, కన్నడ భాషల్లో సుమారు 140 సినిమాల్లో నటించింది. 1961 నుంచి 1980 వరకు ఎక్కువగా కథానాయికగా వివిధ రీతుల చిత్రాలలో, వైవిధ్యభరితమైన పాత్రలలో నటించింది. నాట్యంలో కూడా ఆమెది అందె వేసినచేయి. ఒకరకంగా తమిళ చిత్రసీమను మకుటం లేని మహారాణిగా కొద్దికాలం పాటు ఏలింది. తమిళనాడు ప్రాంతీయ రాజకీయ పార్టీ అయిన ఆల్ ఇండియా అణ్ణా ద్రావిడ మున్నేట్ర కళగం యొక్క సాధారణ కార్యదర్శి. ఆమె అభిమానులు ఆమెను పురట్చి తలైవి (విప్లవ నాయకురాలు) అని పిలుచుకుంటూ ఉంటారు. ఆమె నటిగా ఎం.జి.ఆర్ సరసన ఎన్నో చిత్రాలలో నటించింది. ఎం.జీ.ఆర్ రాజకీయాలలో ప్రవేశించిన తరువాత జయలలిత కూడా రాజకీయాల్లోకి వచ్చింది. 1984 నుంచి 1989 వరకు తమిళనాడు నుంచి రాజ్యసభ సభ్యురాలిగా ఎన్నికైంది. ఎంజీఆర్ మరణం తరువాత అతని వారసురాలిగా ప్రకటించుకున్నది. జానకి రామచంద్రన్ తరువాత ఆమె తమిళనాడు రాష్ట్రానికి ఎన్నికైన రెండో మహిళా ముఖ్యమంత్రి.

శ్రీవేంకటేశ్వర వైభవము

శంఖాభిషేకం తర్వాత క్షీరాభిషేకం

శ్రీ స్వామివారికి పురోబాగమున కూర్చునియున్న అధికారులు, అభిషేక కైంకర్యపరులు, అభిషేకదర్శన సేవాపరాయణులైన భక్తులు, భాగవతులు అందరు శ్రీవారితిరుముఖమండల దివ్యసౌందర్యమును బ్రహ్మాద్యాదులను ఇవ్వజాలిన కటాక్ష ప్రసారముగల వికసితపుండరీకములవంటి విశాలనేత్రముల దివ్యసౌందర్యమును, స్మితపూర్ణములగు గండస్థలముల దివ్యసౌందర్యమును, రుద్రేంద్రాదులచే స్తోత్రము చేయబడు నిరతిశయ సౌందర్య సౌకుమార్యాద్యనన్త గుణగుంభితమైన ఆ స్వయంవ్యక్త దివ్యస్వరూపమును సంసారసాగర సముత్తరణ సేతువులై ప్రసన్న జనతా శరణ వరణీయములగు దివ్య శ్రీపాదారవిందములను కన్నులార కాంచి మనసారస్మరించి శ్రీస్వామివారు శ్రీవైకుంఠమును వదలివచ్చినది మనకొరకేనని తలపోయుచూ పరమానంద సముద్రములో మునుంగుచూ తేలుచూ ఆనందమునకు మేరలేక ముక్తులవలె ఆనందము ననుభవించుచూ నమస్కరించుచూ అంజలి బంధములను చేయుచూ తన్మయులై మైమరచీయుందురు.

క్షీరాభిషేకము: ఆ సువర్ణ శంఖాభిషేకము పూర్తికాగానే క్షీరాభిషేకము ప్రారంభమగును. అర్చకుడు జియ్యంగారు ఇచ్చెడు క్షీరములతో నిండిన శంఖములను క్షీరములతో నిండిన పాత్రములను తీసుకుని తదేకధ్యానముతో శ్రీవారికి క్షీరాభిషేకము చేయుచుండును. వేదవేత్తలు వేదపారాయణ మును చేయుచుందురు. భక్తులు శ్రీవారి అభిషేక మహో త్సవమును దర్శించుచుందురు. ఆనందము ననుభవించు చుందురు.

ఇటుల రెండు గంగాళముల గోక్షీరములుపై విదముగా శ్రీవారికి అభిషేకము జరుగగా అభిషేకాన్తమునందు శ్రీవారి వైకుంత హస్తమునుండి వచ్చు క్షీరములను పాత్రమునకు సంగ్రహించెదరు. తరువాత భక్తులకు వినియోగము చేయబడును. శుద్ధోదకాభిషేకము: పిమ్మట శ్రీ స్వామివారికి శుద్ధోదకాభిషేకము జరుగుచుండ పరిచారకులు శ్రీవారి బంగారు బావినుండి శుద్ధోదకమును కలశములతో తెచ్చి గంగాళములనింపుచుందురు. ఇటుల కొంత సమయము జరిగిన తరువాత అభిషేకమును ఆపి వేసెదరు. వెంటనే అర్చకులు కేసరి బిళ్లలు చందనం బిళ్లలుగల పాత్రమును



తీసుకుని ఆ బిళ్లలను శ్రీవారి శ్రీహస్తమందు సమర్పించి వాటిని శ్రీవారి శ్రీహస్తరేఖాంకితములు చేసి తీసుకుని తరువాత అర్చకులు జియ్యంగార్లు, అధికారులు వారల యేర్పాటు ప్రకారం తీసుకొనెదరు. ఉద్వర్తనము: పిమ్మట అర్చకులు పరిమళ పాత్రమును తీసుకుని ఆ పరిమళమును శ్రీస్వామివారికి ఆ పాదకిరీట మును శరీరమందంతయు పూసి నలుగిడి శుద్ధోదకాభిషే కమును ప్రారంభించెదరు.

ఆ అభిషేకములో శ్రీస్వామివారి తిరుమేనునందలి పరిమళముతో కలిసి జారుచున్న అభిషేకోదకమును అవయవములవారిగాను ఆయుధములవారిగాను అర్చకులు పాత్రములకు సంగ్రహించి అర్చకులు, జియ్యంగార్లు అధికారులు తరువాత వారల యేర్పాటు ప్రకారం తీసుకొనెదరు. మరియు పరిమళచర్చితమగు శ్రీవారి వైకుంఠ హస్తము నుండి వచ్చు అభిషక పరిమళ తీర్థమును పాత్రమునకు సంగ్రహించి మాయావిమోచకమగు నా తీర్థమును తరువాత భక్తులకు వినియోగము చేయుదురు.

శ్రీలక్ష్మీహరిద్రభిషేకము: తిరిగి శ్రీవారికి శుద్ధోదకాభిషేకము జరుగును. అర్చకులు ఆ అభిషేకములో అనపాయినియై శ్రీవారి వక్షస్థలమునందు వేంచేసియున్న శ్రీలక్ష్మీ అమ్మవారికి హరిద్రాపాత్రములనుండి హరిద్రను తీసి సమర్పించి అభిషేకమును చేయుచుందురు.

ఈ సమయమున శ్రీవారి అభిషేక దర్శన సేవాపరాయణులగు వారలలో కొందరు శ్రీవారి వక్షస్థలమున దేదీప్యమానముగా వేంచేసి యున్న శ్రీలక్ష్మీ అమ్మవారి దర్శనమును కన్నులారచేసి పరమానంద భరితులై యుందురు. శ్రీస్వామివారు సువర్ణ నాగాభరణములతో యుండిరిగాన రుద్రావతారామా: శుక్రవారము అభిషేకము జరుగును గాన శక్త్యవతారమా: పద్మపీఠమునందుండిరి గాన బ్రహ్మావతారమా: లేక కుమారస్వామి అవతారమా: ఇటుల అనేక విధములుగా డోలాయ మానమానసులగు కొందరు తమ హృదయముల యందు చాలా కాలమునుంచి పాతుకొని యున్న తీరని సందేహములు గాఢమైన కళంకములు, దృఢమైన అభిమానములు అన్నియు పటాపంచలై శమించి పోవుటచే నందరు పరమ వైష్ణవులగుచుందురు. శ్రీస్వా మివారు గురువారము జగన్మోహనకరమగు పూలంగితో దర్శనమిచ్చి దర్శన సేవాపరాయణులయొక్క హృదయ భూములయందు భక్తిబీజములను నాటిరి గాన ఈనాడు శుక్రవారమున తమ అభిషేక సమయంలో పురుషకారభూ తురాలైన శ్రీలక్ష్మీ అమ్మవారితో సహా తమ స్వయంవ్యక్త దివ్య స్వస్వరూపదర్శనమిచ్చి ఆ దర్శనసేవా పరాయణులయొక్క హృదయభూముల యందు నాటిన భక్తిబీజములను తమ దయారసముతో నభిషేకముచేసి సక్రమముగా అంకురితములను గాను పల్లవితములగాను పుష్పితలములనుగాను ఫలితములను గాను చేయుచుందురు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
శనివారం 24-2-2018

ఎన్టీఆర్ గృహాల నిర్మాణానికి స్థల పరిశీలన



మల్కాపురం, న్యూస్‌లీడర్:
జీవీఎంసీ 48 వార్డు అచ్చి నాయుడు తోటలో ఎన్టీఆర్ గృహాలు నిర్మాణాలకు స్థలం, రోడ్డులను శుక్రవారం పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే పి.గణబాబు పరిశీలించారు. అనంతం ఆయన మాట్లాడుతూ తొందరలో అందరికి ఇల్లు వచ్చి ఏర్పాటు చేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో 48 వార్డు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి జైశంకర్, టిడిపి నాయకులు ఆర్ఆర్.రాజు, ఆది, తదితరులు పాల్గొన్నారు.

గ్రోయిన్లను పట్టించుకోకపోతే
నీరెలా అందుతుంది : మాజీ మంత్రి దాడి



కశింకోటలో గ్రోయిన్‌ను పరిశీలిస్తున్న మాజీ మంత్రి దాడి

కశింకోట, న్యూస్‌లీడర్:
మండలంలోని కశింకోటలోగల కాశీ గ్రోయిన్, వెదురుపర్తిలోగల గ్రోయిన్లను మాజీ మంత్రి దాడి వీరభద్రరావు అఖిలపక్ష పార్టీల నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దాడి మాట్లాడుతూ శారదానది, కాశీ గ్రోయిన్, వెదురుపర్తి గ్రోయిన్లు గతంలో సంభవించిన మూడు తుఫాన్లకు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. వీటిపై 1996లో చంద్రబాబు తుఫాన్ పరిశీలనకు వచ్చిన ప్పుడు హెలికాప్టర్‌లో నుంచి చూపించడం జరిగిందన్నారు. అప్పట్లో చంద్రబాబు 4 కోట్ల రూపాయలు మంజూరు చేశారని అప్పుడు ఇచ్చిన నిధులు తప్ప మరలా ఎప్పుడూ వీటి మరమ్మత్తుకు ఎటువంటి నిధులు మంజూరు కాలేదన్నారు. కాశీ గ్రోయిన్ కిందగల కాశీపాలెం, వెదురుపర్తి, పెదపాడు గ్రామాల్లోగల 1900 ఎకరాల రైతులు సాగుకింద ఉన్నారన్నారు. కానీ ఈ గ్రోయిన్లు దెబ్బతినడంతో రైతులకు నీరు అందడంలేదన్నారు. అలాగే వెదురుపర్తి గ్రోయిన్ 1100 వందల ఎకరాలు సాగులో ఉన్నాయని, వాటికి నీరు అందడంలేదన్నారు. కేంద్రం నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం మరమ్మత్తులు చేయడంలేదన్నారు. రైతులు కొన్నిచోట్ల పంటలువేసుకున్న రైతులు వర్షాధారంపై ఆధారపడి పంటలు పండించు కుంటున్నారు. బ్రిటీష్‌వారి కాలంలో నిర్మించిన కాలంలో నిర్మించిన ఈ గ్రోయిన్లను పట్టించుకోకుండా డ్యాంలు నిర్మించి కింది రైతులకు నీరందకుండా చేయడానికి ప్రయత్నిస్తు న్నారన్నారు. గ్రోయిన్లు దెబ్బతినడానికి కారణం ఇసుక మాఫీయా అన్నారు. అధికారుల అండదండలు కూడా ఇసుక మాఫీయాకు ఉన్నాయన్నారు. ఈ గ్రోయిన్లను తక్షణమే మరమ్మత్తులు చేయించాలని లేకుంటే అఖిలపక్షంతో పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.బాలకృష్ణ, వైఎస్ భద్రం, గంగుపాం నాగేశ్వరరావు, కాండ్రేగుల వెంకటరమణ, పందలనాయుడు, శ్రీరామమూర్తి, ముక్కా చంటిబాబు, కాండ్రేగుల నారాయణ, సనివాడ వెంకటరమణ, బలిరెడ్డి గోవింద, కోట రాము, వేగి దొరబాబు, బుద్దుడు, దాడి కృష్ణ, నాగు, రైతులు పాల్గొన్నారు.



వెదురుపర్తి గ్రోయిన్‌ను పరిశీలిస్తున్న దాడి

సమాజాభివృద్ధికి విద్యార్థి దశలోనే కృషి చేయాలి
ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు

ఎలమంచిలి, న్యూస్‌లీడర్:
విద్యార్థి దశలోనే సమాజాభివృద్ధి కోసం కొంత సమయాన్ని సేవ కోసం వినియోగించాలని ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు అన్నారు. ఎలమంచిలిలో గల గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవ సమావేశం శుక్రవారం కళాశాల వారు నిర్వహించగా ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉన్న ప్రతి ఒక్కరికి డిగ్రీ కళాశాలలో చదువుకున్న మూడు సంవత్సరాలు మరిచిపోలేని అనుభూతులు ఎదురవుతాయని ఈ దశలో విద్యార్థులు ఆలోచనలు భిన్నంగా ఉంటాయన్నారు. సమాజానికి సేవ చేయాలన్నా ఏది మంచి ఏది చెడు అనేది గ్రహించే సమయం ఇదేనన్నారు. ఎన్ఎస్ఎస్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు ఈ కళాశాల ద్వారా గ్రామాల్లో జరుగుతున్నాయన్నారు. ఈ కళాశాల నుంచి ఎంతో మంది ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డ ఘనత ఉందన్నారు. కళాశాల విద్యార్థుల ప్రతిభ పాటవాలను కళాశాల ప్రిన్సిపాల్ మలయాద్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏపీ జగన్నాథం, స్పెషల్ ఆఫీసర్ భాస్కరరాజు, ఎస్‌టివో కర్రి జోగినాయుడు, ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ నుంచి కట్టా రాఘవ, భాస్కరనాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు

24న మున్సిపల్ సమావేశం
67.5 కోట్లతో నిర్మిస్తున్న మంచినీటి ప్రాజెక్టు

ఎలమంచిలి, న్యూస్‌లీడర్: ఎలమంచిలి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శనివారం మున్సిపల్ కార్యాలయంలో జరగనున్నదని కమిషనర్ వేగి సత్యనారాయణ తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి అధ్యక్షతన ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ పరిధిలో గల స్వచ్ఛంద సంస్థలు, సీనియర్ సిటిజన్స్, విశ్రాంత ఉద్యోగులతో పాటు రెవెన్యూ, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్ తదితర విభాగాలకు చెందిన అధికారులను ఆహ్వానించి చర్చించడం జరుగుతుందన్నారు. 67.5 కోట్లతో నిర్మించనున్న మంచినీటి ప్రాజెక్టు వల్ల 2047 వరకు ప్రజల తాగునీటి అవసరాల సంబంధించిన విధి విధానాలను రూపొందించడం జరుగుతుందని కమిషనర్ సత్యనారాయణ అన్నారు.



మాట్లాడుతున్న ఎలమంచిలి మున్సిపల్ కమిషనర్ వేగి సత్యనారాయణ

విలువలతో కూడిన విద్యను అందిస్తున్నాం
ఓరుగంటి శ్రీనివాసరావు, అనకాపల్లి యోగా సెంటర్ చైర్మన్ బి. శ్రీనివాసరావు



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
రాష్ట్ర సేవా సమితి గుడిలోవ అనకాపల్లి శ్రీరామ నగర్‌లో గల మాధవ విద్యావిహార్ యుపి పాఠశాల (మాధవసదన్) 40వ వార్షికోత్సవాన్ని అనకాపల్లి యోగా సెంటర్ చైర్మన్ బి. శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సభకు ఓరుగంటి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుంచి ఈ పాఠశాలను ఉచితంగా నడుపుతున్నామన్నారు. ఈ పాఠశాలలోని విద్యార్థులందరికీ విలువలతో కూడిన విద్యనందిస్తున్నామన్నారు. ముఖ్యఅతిథి బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన శారీరక ప్రదర్శనలను నాకు గుబురుపాటు అని పించిందన్నారు. సమాజమంతా యోగా వైపు చూస్తున్న రోజుల్లో ఈ పాఠశాల విద్యార్థులు చక్కటి యోగాసనాలు ప్రదర్శించడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ ప్రాంతవాసులందరూ ఈ పాఠశాలలో పిల్లలను చదివిస్తే మంచి మార్పు వస్తుందన్నారు. బొట్టా చిన్నియాదవ్ మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుంచి ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు సామాజిక మార్పునకు కృషి చేస్తున్నారన్నారు. ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలకు ఎక్కువ రోజులు హాజరైన విద్యార్థులు యర్రంశెట్టి గీతామాధురి, కె. శ్రీనివాస్, జి.హేమంత్‌కు మార్, పి. శ్రీనివాసరాజు, సంపత్ దివ్య, సంపత్ భానుప్రకాష్, లక్కవరపు గణేష్ తదితరులను రిటైర్డు ఉపాధ్యాయుడు కట్టమూరి సూకరాజు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సహ ప్రాంత ప్రచారక్ ఆదిత్య, ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచారక్ వెంకటరమణ, ఎంఆెపి కొండలరావు, హిమశేఖర్ విద్యా సంస్థల కరస్పాండెంట్ కొణతాల జనార్థన్, బిహెచ్. దక్షిణామూర్తి, డీపీఎల్ సావిత్రి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూకల అప్పలరాజు, సిబ్బంది, పూర్వపు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ముందుగా పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఎస్సీలకు అన్యాయం చేస్తే ఊరుకోం

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్:
ఏపీఐఐసీ భూసేకరణలో భాగంగా శుక్రవారం కుంచంగిలో గ్రామసభ నిర్వహించారు. దీనిలో 134 ఎకరాల భూమిని సర్వే నంబరు 368,369 , 370, 372, 374ల్లో గల భూమిని ఏపీఐఐసీ ద్వారా భూసేకరణ చేయడం జరుగుతుందని ఆర్డీవో ఎం.వి. సూర్యకళ అన్నారు. దీనిపై అభ్యంతరాలు ఏమైనా ఉంటే తెలియజేయాలన్నారు. ఇంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం వెటర్నీ యూనివర్సిటీని మంజూరు చేసే ప్రతిపాదన ఉందని అవసరమైతే దానికి కూడా మరికొంత భూమిని సేకరిస్తామని ఆమె చెప్పారు. గ్రామసభలో పలువురు మాట్లాడుతూ దీనిలో ప్రధానంగా మెయిన్‌రోడ్డును అనుకొని 64 ఎకరాల భూమిని ఎస్సీలకు చెందిన 32 మందికి అన్యాయం జరుగుతుందని సుమారు 44 సంవత్సరాలుగా వివిధ రకాల ఫలసాయాలను చేసుకుంటున్నామని దీనిపై ఆధారపడి జీవిస్తున్నామని గ్రామస్థులు ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. కొండ మీద భూమికి, మెయిన్‌రోడ్డు మీద ఉన్న భూమి ఒకే విధంగా నష్టపరిహారం చెల్లించడం తగదన్నారు. కొండ వారన గల భూమికి 15 సంవత్సరాల క్రితం పట్టాలివ్వడం జరిగిందని, మెయిన్‌రోడ్డుకు అనుకొని ఉన్న మా భూమి 44 సంవత్సరాల క్రితం నుంచి ఉంది కాబట్టి నష్టపరిహారం చెల్లింపు విషయంలో దృష్టి సారించాలని గ్రామస్థులు కోరారు. దీంతో పాటు మరికొందరు రైతులు జీయోకాన్ సర్వే ద్వారా హద్దులు సరిగా లేకపోవడం వలన భూ విస్తరణలు పూర్తిగా తక్కువగా నమోదయ్యాయని దీనిపై అభ్యంతరాలు కొందరు తెలిపారు.
ఈ సందర్భంగా ఆర్డీవో సూర్యకళ మాట్లాడుతూ అభ్యంతరాలున్న వాటిపై తిరిగి సర్వే చేసి న్యాయం చేస్తామన్నారు. తహసీల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ డి. పట్టాదారులందరికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. అవసరమైతే ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అచ్చిబాబు, వీఆర్వోలు, సర్వేయర్లులతో పాటు టీడీపీ నాయకులు పల్లెల నాగేశ్వరరావు, పోల్నాటి జగ్గారావు, గ్రామ నాయకులు జి. ఈశ్వరరావు, జి. ప్రకాశరావు, చిందాద శంకరరావు, ఎన్. ఈశ్వరమ్మ గ్రామస్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీవో సూర్యకళ

ఎర్రంనాయుడుకు ఘన నివాళి



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్:
దివంగతనేత కేంద్రమంత్రి కింజరాపు ఎర్రంనాయుడు 61వ జయంతివేడుకలు బీసీ సమాఖ్య సంఘం కార్యాలయంలో పంజాబ్ హోటల్ దగ్గర ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా రాష్ట్ర బీసీ సమాఖ్య అధ్యక్షుడు దువ్వారపు రామారావు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్‌కు ఆయన చేసిన సేవలు ఎనలేనివన్నారు. అనంతరం ఆయన సేవలను కొనియాడుతూ, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ రాష్ట్ర కార్యదర్శి నరవ పైడిరాజు, దాసరి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనేటి సత్తిబాబు, నగర సంఘ అధ్యక్షుడు సాతబోయిన చిన అప్పారావు, మాజీ కార్పొరేటర్ కిలపర్తి గణేష్, రవిశంకర్, చిన్నంనాయుడు, వర్మరాజు, రమేష్ పాల్గొన్నారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ. 5 లక్షల 10వేల 29

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
దేమునిగుమ్మం వెంకటేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు జరిగింది. 72 రోజులకు ఐదు లక్షల 10వేల 29 రూపాయలు ఆదాయం లభించిందని ఆలయ కమిటీ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరాజు పర్యవేక్షణలో శ్రీవారి సేవకులు టీఎన్ఎస్ శర్మ, ధర్మకర్తలు సతీష్‌కుమార్, బూడిద అప్పారావు, పీలా అచ్యుత రామారావు, రీసు అప్పలాచారి, కూరాకుల భారతి, కొణతాల గణేష్, ఆలయ అర్చకులు గిరిబాబు, ప్రసాద్ పాల్గొన్నారు.



శ్రీవారి హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న దృశ్యం

వాడపాలెం పాఠశాలకు సైన్స్ లేబొరెటరీ వితరణ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్:
రుషికొండ వాడపాలెం ఉన్నత పాఠశాలలో సంత్ నిరంకారీ మిషన్ సైన్స్ లేబొరేటరీని ఏర్పాటు చేసింది. ఇక్కడ లేబొరేటరీ లేక 8, 9, 10 తరగతివిద్యార్థులు ప్రయోగాలకు దూరమవుతున్నారు. రుషికొండ మాజీ సర్పంచ్ చెన్నా దాస్ కృషి మేరకు సంత్ నిరంకారీ మిషన్ సుమారు రూ. 1.09 లక్షలతో భౌతిక, రసాయన శాఖ లేబొరేటరీ పరికరాలను సమకూర్చింది. ఈ ల్యాబ్‌ను గురువారం చెన్నా దాస్ ప్రారంభించారు. సంత్ నిరంకారీ మిషన్ సేవలను ప్రశంసించారు. మిషన్ సంయోజికులు ప్రేమ్‌జీ మిరిపురి మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధి తమ వంతు సహాయం ఉంటుందన్నారు. మిషన్ ప్రతినిధులు పివి రావు, సత్యనారాయణరాజు, బి వెంకటరావు, రుషికొండ అప్పారావు, గద్దిపిల్లి రాము, సురేంద్ర, హెచ్ఎం కనకరాజు పాల్గొన్నారు.

బోర్‌వెల్ ప్రారంభం



గోపాలపట్నం, న్యూస్‌లీడర్:
66వవార్డు వెంకటాపురంలో బోర్‌వెల్స్‌ను టిడిపి అధ్యక్షుడు బొడ్డేటి విజయ్‌కుమార్ ప్రారంభించారు. నగర టీడీపీ కార్యదర్శి దాడి వెంకట రమేష్ మాట్లాడుతూ వేసవి కాలన్నీ దృష్టిలో ఉంచుకుని, ముందుగానే నీటి ఎద్దడి లేకుండా ప్రజల దాహార్తిని తీర్చేందుకు పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు ఆదేశాల మేరకు ఎక్కడెక్కడ బోర్లు అవసరమో అక్కడ వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు శ్రీను, రమణ, మాలక్ష్మి, రామారావు, నర్సింగరావు వాటర్ సెక్షన్ గోవింద్ పాల్గొన్నారు.

ప్రజల అప్రమత్తతతోనే క్రైం రేట్ తగ్గుముఖం
క్రైం ఏసీపీ పాల్గుణరావు

ఎన్ఏడీ, న్యూస్‌లీడర్:
ప్రజల అప్రమత్తతతోనే క్రైం రేట్ తగ్గు ముఖం పడుతుందని క్రైం ఏసీపీ పాల్గుణరావు పేర్కొన్నారు. ఈమేరకు కంచరపాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన అస్సిటెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ క్రైంస్ నూతన కార్యాలయన్ని ఆయన ప్రారంభించారు. గతంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ స్టేషన్ సీసీఎస్ విభాగంలో ఉన్న ఈ కార్యాలయాన్ని ప్రజల సౌకర్యార్థం ఆర్. అండ్‌బి కూడలి వద్ద ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. నిత్యం క్రైం విభాగంలో ఉన్న స్టేషన్లో సమీక్ష సమావేశాలు నిర్వహించి క్రైం రేట్ తగ్గే విధంగా చర్యలు చేపడతామన్నారు. అంతకు ముందు నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పశ్చిమ జోన్ క్రైం సీఐ ఎస్.సాయి, ఎస్ఐలు రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



చంద్రన్న బీమా అందజేత



గోపాలపట్నం, న్యూస్‌లీడర్:
68వ వార్డు గోపాలపట్నం నర్సింహానగర్ ప్రాంతానికిచెందిన శీలం చంద్రశేఖర్ ఇటీవల అకస్మిక మృతిచెందాడు. ఆ కుటుంబానికి చంద్రన్న బీమా ద్వారా వచ్చిన రెండు లక్షల చెక్కును ప్రభుత్వ విప్ పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు, బంకు శేఖర్ ఇంటికెళ్లి స్వయంగా అందజేశారు. మృతుని శేఖర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.
66వ వార్డులో.. 66వ వార్డులో వెంకటాపురంలో చంద్రన్న బీమా ద్వారా ముందుగా వచ్చిన రూ. 5 వేలు నగదును మృతుడు శీరపు రాంబాబు కుటుంబానికి నగర తెలుగుదేశం కార్యదర్శి దాడివెంకట రమేష్ అందజేశారు. బీమా మిత్ర రాధ పాల్గొన్నారు.

కర్నాటక సాంస్కృతికోత్సవానికి నేహా, అక్షయ, సౌమ్యశ్రీ

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
కర్నాటక రాష్ట్రంలోని కదూరులో మార్చి ఒకటి నుంచి రెండ్రోజులు పాటు నటనం బాలనాట్య కేంద్రం సంస్థ నిర్వహిస్తున్న ఇంటర్‌స్టేట్ కల్చరల్ ఎక్స్‌ఛేంజ్ ప్రోగ్రాంకు అనకాపల్లికి చెందిన కండ్రెడ్డి నేహా అక్షయ, వాసిరెడ్డి శ్యామ సౌమ్యశ్రీలు హాజరవుతున్నారని స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ కొరియోగ్రాఫర్ ఆర్. నాగరాజ్ పట్నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉక్కునగరం డీపాల్ స్కూల్‌లో చదువుతున్న నేహా, సౌమ్యశ్రీలు ఆంధ్రప్రదేశ్ సాంస్కృతికశాఖ గుర్తింపు పొందిన కళాకారులు ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఇంటర్‌నేషనల్ ఫోక్‌లోర్ ఫెస్టివల్‌లో ఇండియన్ టీమ్ సభ్యులుగా పాల్గొని ఆంధ్రా, ఒడిస్సా, జానపద నృత్యాలను ప్రదర్శించారు. సుమారు 14 దేశాల నుంచి హాజరైన జానపద నృత్యకళాకారులు హాజరైన ఈ ఫెస్టివల్‌లో చక్కని హావభావాలతో ప్రదర్శనలిచ్చి మన్ననలను అందుకున్నారన్నారు. అదేవిధంగా బాల భవన్ సొసైటీ ఆఫ్ ఇండియా (న్యూఢిల్లీ) నిర్వహించిన జాతీయ యువ పర్యావరణ శాస్త్రవేత్తల సమ్మేళనం, విశాఖ ఉత్సవ్, ప్రపంచ పర్యాటక ఉత్సవాల్లో పాల్గొని నాగరాజ్ పట్నాయక్ నృత్య దర్శకత్వంలో పలు జానపద నృత్యాలను ప్రదర్శించి ప్రశంసలందుకున్నారు.



సౌమ్యశ్రీ



నేహ

ప్రజా మరుగుదొడ్లు ప్రారంభం



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్:
రవాణా శాఖ కార్యాలయంలో ప్రజా మరుగుదొడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు స్థానిక జీవీఎంసీ 39 వార్డ్ మర్రిపాలెం వద్ద ప్రజా మరుగుదొడ్లను ఉత్తర నియోజకవర్గం ఎం ఎల్ ఏ విష్ణు కుమార్ రాజు శుక్రవారం ప్రారంభించారు. హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారి సహకారంతో రూ "9.5 లక్షలతో డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి నిర్మించిన ఈ కార్యక్రంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉన్న రవాణా నిర్ణయాల నుంచి ఈ ప్రజా మరుగుదొడ్లు లేకపోవడంవల్ల ఇబ్బందులు పాలవుతున్న వారికి చాలా ఉపయోగకరమని పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటానికి ఎవరికి వారే ముందుకు రావాలని ఇది ఒక సామాజిక, వ్యక్తిగత బాధ్యతగా స్వీకరించాలన్నారు. ప్రజల ఆలోచనల్లో మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇది ఒక్కరోజుతో జరగదన్నారు. నిరంతరం అవగాహన పెంచుతునే ఉండాలన్నారు. ఎవరికి వారు ముందుకు వచ్చి స్వచ్ఛతలో పాలుపంచుకుంటేనే స్వచ్ఛ భారత్ సాధ్యమవుతోందన్నారు. ఇప్పటివరకు డీసీ ఐ 51 పాఠశాల్లో ఈ మరుగుదొడ్లను ఏర్పాటు చేసారని పేర్కొన్నారు. రవాణా శాఖ కార్యాలయాన్ని త్వరలో ఆధునికకరణ పనులు రూ.98 లక్షలతో చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓలు ఏ.హెచ్ ఖాన్, మహందాత వెంకటరామ రెడ్డి, జోన్ 4 జోనల్ కమిషనర్ రమణమూర్తి, ఏఎంహెచ్ఓ మురళీ మోహన్, ఏఇ ఈశ్వర గుప్తా, వార్డు బీజేపీ మహిళా అధ్యక్షురాలు పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.

అనకాపల్లి నుంచి కాశీ దివ్య దర్శనానికి బస్సులు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
అనకాపల్లి ఆర్టీసీ డిపో నుంచి ప్రతి ఆదివారం దక్షిణ కాశీ దివ్య దర్శనానికి బస్సులను నడపనున్నట్లు డిపో మేనేజర్ వి.ప్రవీణ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం జిల్లా శ్రీముఖలింగం ఆలయాన్ని దక్షిణ కాశీ ఆలయంగా పిలుస్తుంటారన్నారు. భక్తుల సౌకర్యార్థం దక్షిణ కాశీ దివ్యదర్శనానికి బస్సులను నడిపేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఉదయం ఐదు గంటలకు డిపో నుంచి బస్సు బయలుదేరి రాత్రి ఎనిమిదిన్నర గంటలకు తిరిగి అనకాపల్లికి చేరుకుంటుందన్నారు. అనకాపల్లి నుంచి అరసవెల్లి, శ్రీకూర్మం, శ్రీముఖలింగం, రామతీర్థాలు, విజయనగరం పైడితల్లమ్మ, రామనారాయణ ఆలయాలకు ఈ కార్యక్రమం రూపొందించామన్నారు. టిక్కెట్ ధర ఒక్కరికి 400 రూపాయలని తెలిపారు. అంతేకాకుండా వివాహాల మహోత్సవాలు సందర్భంగా స్పెషల్ బస్సులను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అవసరమైన వారు ఆర్టీసీ డిపో మేనేజర్‌ను లేక తమ సిబ్బందిని సంప్రదించాలని డిపో మేనేజర్ ప్రవీణ కోరారు.

ఆఫ్‌లైన్ శిక్షణా తరగతులు ప్రారంభం

ఎలమంచిలి, న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) వారి ఎలమంచిలి ఉషోదయ కేబీఆర్ డిగ్రీ కళాశాల ఏపీ ఎంప్లాయిబిలిటీ స్కిల్ సెంటర్ సౌజన్యంతో యువతీ యువకులలో ఉపాధి నైపుణ్యత పెంపొందించేందుకు గాను మూడు రోజులు ఆఫ్‌లైన్ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. అర్థామిటెక్ రీజనింగ్ అంశాలలో విద్యార్థులకు ప్రతిభ రావడానికి సరైన శిక్షణ ఇవ్వబడుతుందని కళాశాల చైర్మన్ కశిరెడ్డి బుచ్చిరాజు, కరస్పాండెంట్ కశిరెడ్డి భాస్కరరావు, ప్రిన్సిపాల్ రాఘవేంద్ర తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థినీ, విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు.

వివాదాస్పదంగా సంత తరలింపు

సింహాచలం, న్యూస్‌లీడర్:
సింహాచలం దేవస్థానానికి చెందిన బుధవారం సంత తరలింపు వివాదానికి దారితీసింది. దేవస్థానం బంక్‌కు ఆనుకొని ఉన్న ఈ మార్కెట్ సుమారు 80 సంవత్సరాలకు పైగా ఇక్కడే ఉంది. దేవస్థానం అధికారులు, సంత ప్రాంగణమంతా భారి గోడ రాత్రికి రాత్రే నిర్మించడంతో రైతులు, కూరగాయల వ్యాపారులు ఆందోళన చేసారు. వారికి వామపక్ష నాయకులు మద్దతు తెలిపారు. గోపాలపట్నం స్మశానం ప్రక్కకు చేపల మార్కెట్ తరలించడాన్ని అడ్డుకున్నారు. సంత ప్రాంగణంలో టెంట్ వేసి ధర్నా చేశారు. దీంతో దిగివచ్చిన దేవస్థానం 3 సంవత్సరాల వరకు సంత అక్కడ కొనసాగడానికి అనుమతి తెలిపారు.

25న జిల్లా బాడీబిల్డర్స్ జట్టు ఎంపిక

పెదగంట్యాడ, న్యూస్‌లీడర్ : మార్చి 11న పశిచమ గోదావరి జిల్లా ఏలూరులో నిర్వహించనున్న పదో రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో పాల్గొనే విశాఖ జిల్లా జట్టు ఎంపికను 25న నిర్వహించనున్నారు. పెదగంట్యాడలోని సత్య హెల్త్‌కేర్, రారాజు వ్యాయామశాల వద్ద ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, జిల్లా న్యూఫిటనెస్ బాడీబిల్డర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్. రాజారావు ఒక ప్రకటనలో తెలిపారు. 55 కేజీల నుంచి 85 కేజీల విభాగాల్లో ఎంపికలు జరుగుతాయన్నారు. మరిన్ని వివరాలకు చరవాణీ నంబరు 9885751762లో సంప్రదించాలని కోరారు.

జగన్ వల్ల తెలుగుజాతికే తలవంపులు

భవిష్యత్ తరాలు క్షమించవు : పయ్యావుల కేశవ్

(ప్రత్యేక ప్రతినిధి)



వైఎస్ జగన్మోహన రెడ్డి అవినీతి కుంభకోణాలు పదేళ్లయినా విడిచిపెట్టకుండా పడగలెత్తి వెంటాడుతున్నాయని శాసనమండలి చీఫ్ విప్ పయ్యావుల కేశవ్ అన్నారు. జగన్ అవినీతి స్కెలిటన్లు తవ్వినకొద్దీ బైటపడుతూనే ఉన్నాయని, తెలుగుజాతి ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో మంటగలిపారని తీవ్రంగా విమర్శించారు. టైటానియం కుంభకోణానికి సంబంధించి గతంలో జగన్ ఆత్మబంధువు కెవిపి రామచంద్రరావుకు అమెరికాకు చెందిన ఎఫ్ బిఐ నుంచి ఇంటర్నేషనల్ రెడ్ కార్నర్ నోటీసులు వచ్చిన విషయం తెలిసిందేనన్నారు. జగన్ అండ్ కో తప్పుడు పనుల వల్ల ఇప్పుడు మారిషస్ ప్రభుత్వం సాక్షాత్తూ దేశ ప్రధానికే నోటీసులు పంపిందని ఇది అత్యంత దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఇప్పటిదాకా రాష్ట్ర మంత్రులుగా, అధికారులుగా పనిచేసినవారిని కోర్టుల చుట్టూ తిప్పి, ఇప్పుడు కేంద్రంలో అధికారులను, మంత్రులను అంతర్జాతీయ కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి తీసుకువచ్చాడని, ఇదంతా జగన్ నిర్వాకమేనని ధ్వజమెత్తారు. మారిషస్ ప్రభుత్వం నుంచి మన ప్రధాని నరేంద్రమోడికి, ఆర్థికమంత్రికి, వాణిజ్య మంత్రి, న్యాయశాఖ, పట్టణాభివృద్ధి మంత్రులకు నోటీసులు వచ్చాయని మీడియా లో వచ్చిన కథనాలపై శాసనమండలి విప్ పయ్యావుల కేశవ్ ఈ విధంగా స్పందించారు. కంపెనీలను, ప్రభుత్వాలను, అధికారులను, పారిశ్రామికవేత్తలను, పెట్టుబడిదారులను జగన్ మోసం చేశాడని, దేశంలో కంపెనీలే కాదు చివరికి విదేశాల్లో కంపెనీలను కూడా మోసగించిన జగజ్జంత్రీ జగన్మోహన రెడ్డి మోసగాళ్లకు మోసగాడని పయ్యావుల దుమ్మెత్తిపోశారు. ఒక ముఖ్యమంత్రి కొడుకు నిర్వాకాలకు దేశ ప్రధానికే నోటీసులు రావడం, కేంద్రమంత్రులకు నోటీసులు రావడం, అంతర్జాతీయ న్యాయస్థానంలో ఆర్బిట్రేషన్‌కు విదేశాలు కేసులు వేయడం ప్రపంచ చరిత్రలోనే లేదని, జగన్మోహన రెడ్డి అవినీతి తీవ్రత చివరికి ప్రధానికే నోటీసులు ఇచ్చే దుస్థితికి చేరిందన్నారు. ఇటువంటి వ్యక్తి ప్రజా జీవితానికే అనర్హుడని, అయినా సిగ్గులేకుండా ఇంకా పాదయాత్రలు చేస్తూ ప్రజలను నమ్మించాలని చూడటం, విలువల గురించి, విశ్వసనీయత గురించి ఉపన్యాసాలు దంచడం సిగ్గుచేటని, జగన్ తన స్వార్థం కోసం తెలుగుజాతి తలవంచుకునేలా చేశాడని, భవిష్యత్ తరాలు అతనిని ఏ మాత్రం క్షమించవని ఆయన అసహనం వ్యక్తంచేశారు.

ఫ్లై యింగ్ ఫ్లాగ్ బ్యానర్ ఫిలిమ్ వర్కుషాపు



విజయనగరం, న్యూస్‌లీడర్: నటులకు, సాంకేతిక వర్గానికి ముందు శిక్షణ ఇచ్చే ఉద్దేశంతో ఎం.నవీన్ కుమార్, అఖిల్ ఖదంపల్లిలు జిల్లాలో మొదటిసారిగా సినిమా వర్క్‌షాపు నిర్వహించారు. ఇప్పటికే ఫ్లైయింగ్ ఫ్లాగ్ బ్యానర్ పై 6 లఘు చిత్రాలు తీసిన అనుభవం కలిగిన వీరు స్థానిక మున్నామైఖేల్ డాన్స్ అకాడమీలో నిర్వహించిన ఈ వర్క్ షాపునకు విశేష స్పందన లభించింది. కథారచయిత్రి గీతారాణి, మాటల రచయిత గౌతమ్ కుమార్, దినవహి జ్ఞానదీప్, ఛాయగ్రహకులు అశోకా దత్నేరు, సంగీతకర్త వంశీకాంత్ రేఖన, తదితరులు వారివారి రంగాల్లో మెలుకువలు వివరిస్తూ, అభినయానికి తగ్గ ప్రొఫైల్స్ ఎలా వుండాలో తెలిపారు. ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ హర్షవర్ధన్ నిర్మాణ వ్యయానికి సంబంధించిన అంశాలను వెల్లడించారు. నిర్వాహకుల తాజా లఘుచిత్రం ప్రొడక్షన్ 6. పాటల రచయిత ఎం.విజయభాస్కర్, గీతారాణి, సత్యలత నిర్మాణ సారధ్యంలో నిర్వహణ, దర్శకత్వం బాధ్యతలు వహిస్తున్న ఎం.నవీన్‌కుమార్, అఖిల్ ఖండవల్లిలకు తమ సహకారాన్ని అందించగా, సుమారు 25 మంది ఈ వర్క్‌షాపులో పాల్గొన్నారు.

వేసవి కాలానికి చేనేత వస్త్రాలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: చేనేత వస్త్రాలు శరీరానికి చల్లదనంతో పాటు ఆరోగ్యాన్నిస్తాయని విశాఖ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు అన్నారు. నగరంలోని కో ఆప్టెక్స్ షోరూంలో ఉగాది ప్రత్యేక ఆఫర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తమిళనాడు ప్రభుత్వం సేంద్రియ ఎరువులతో పండిన పత్తితో తయారైన చేనేతలను ప్రోత్సహించడం గొప్ప విషయమన్నారు. సేంద్రియ రంగులతో వస్త్రాలను తయారు చేయడం ద్వారా భారతీయ సనాతన సాంప్రదాయానికి జీవం పోసిందని వ్యాఖ్యానించారు. స్వాతంత్రోద్యమ సమయంలో స్వదేశీ నినాదంతో రూపొందించిన చేనేతలు మళ్ళీ అందుబాటులోకి ఈసుకు వచ్చేందుకు కో ఆప్టెక్స్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రకృతిలో సహజంగా లభించే రంగులతో రూపొందించిన వస్త్రాలు అన్ని రకాలుగా ఉపయుక్తమైనవని శ్రీనుబాబు అన్నారు. మార్చి నెలాఖరు వరకు ఆఫర్ ద్వారా రెండు కొంటే ఒకటి ఉచితం పథకం అమలులో ఉంటుందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రజలు లబ్ధి పొందడంతో పాటు చేనేతను ప్రోత్సాహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కో ఆప్టెక్స్ రీజనల్ మేనేజర్ అరుణ్ రాజన్, ప్రొడక్ట్ మేనేజర్ రమణి, హరి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

మార్చి 7న ఇన్‌స్పైర్ అవార్డ్స్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వే ఫౌండేషన్ అధ్వర్యంలో ఎంపవర్ ఉమెన్ 2018 పేరుతో రాష్ట్రస్థాయి కార్యక్రమం విజయవాడలో నిర్వహిస్తున్నామని వే ఫౌండర్ గంటా స్వామి అన్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆవిష్కరించి వీజేఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంటా స్వామిలు ఆవిష్కరిందారు. ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో 13 జిల్లాల నుండి వివిధ రంగాలలో ఉన్న మహిళల ప్రతిభను గుర్తించి ఈ కార్యక్రమం తలపెట్టడం అభినందనీయమని అన్నారు. మహిళా అభివృద్ధితోనే దేశాభివృద్ధి జరుగుతుందని, మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ మహిళల హక్కులు, భద్రత, సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు ఎప్పుడూ వే ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. గంటా స్వామి మాట్లాడుతూ మార్చి 7న సాయంత్రం 4 గంటలకు బందర్‌రోడ్డులో వున్న మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని విద్య, వైద్యం, న్యాయశాఖ, పోలీసుశాఖ, జర్నలిజం, పొలిటికల్, వాణిజ్యం, సాంస్కృతిక విభాగాల్లో మహిళలకు ఇన్‌స్పైర్ ఉమెన్ 2018 పేరిట అవార్డులతో సత్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వే ఫౌండేషన్ సభ్యులు జ్యోతి, జయలక్ష్మి, బొమ్మి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కబడ్డీ విజేతలు లయన్స్ స్టార్స్, బీవీకే



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశాఖ స్వర్ణభారతి స్టేడియంలో జరిగిన జిల్లా కబడ్డీ పోటీల్లో లయన్స్ స్టార్స్ జట్టు విజయాన్ని కైవసం చేసుకొంది. ఉత్కంఠ భరితంగా సాగిన పోరు చివరిలో లయన్స్‌స్టార్ ఆధిక్యాన్ని కనబరచి, వైజాగ్ కోల్ట్స్ జట్టుపై పైచేయి సాధించింది. మొల్లివానిపాలెం జట్టుపై విజయం సాధించిన జిబిఎస్ గంగవరం జట్టు మూడవ స్థానంలో నిలిచింది. మహిళల విభాగంలో ఉమావారియర్స్ జట్టుపై గెలిచిన బివికె జట్టు టైటిల్‌ను సొంతం చేసుకొంది. విజేతలకు స్థానిక శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ గణబాబు ట్రోఫీలను అందించారు. మాజీ శాసనసభ్యుడు మళ్ళ విజయప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా కబడ్డీ కోచ్‌గా సేవలందించి, పదవీ విరమణ పొందిన ఉమాశంకర్ ను జిల్లా కబడ్డీ సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు.

25 నుంచి ఆలిండియా టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఆలిండియా సీనియర్ టెన్నిస్ అసోసియేషన్, విశాఖపట్నం ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి 13వ ఆలిండియా సీనియర్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలు జరగనున్నట్లు టోర్నమెంట్ డైరెక్టర్, ఏపిఈపీడీసిఎల్ సిఎండి హెచ్ జె దొర తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, దేశవ్యాప్తంగా సుమారు 400 మంది ఈ టోర్నీలో పాల్గొంటారని, క్రీడాకారులందరికీ ఇక్కడ భోజన వసతి సదుపాయాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. విశాఖలోని ఆఫీసర్స్ క్లబ్‌లో మార్చి 3 వరకు పోటీలు జరుగుతాయన్నారు. గత 12 సంవత్సరాలుగా సంస్థ పోటీలను నిర్వహిస్తోందని, ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 24 లోపు నమోదు చేసుకోవాలని సూచించారు.



స్వచ్ఛంద సంస్థకు రూ 10 వేలు వితరణ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశాఖ పోర్టుట్రస్ట్ విశ్రాంత ఉద్యోగి రామకృష్ణారావు వన్‌టౌన్‌లోని శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థకు రూ. 10 వేల విరాళాన్ని అందజేశారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థకు తనవంతుగా చేయూతనివ్వాలని ఈ మొత్తాన్ని అందజేస్తున్నట్టు రామకృష్ణారావు పేర్కొన్నారు. తమ సంస్థకు ఆర్థిక సహాయాన్ని అందించడం పట్ల వివేకానంద సంస్థ హర్షం వ్యక్తం చేసింది. దాతలు ఈ విధంగా సహకారాన్ని అందించడం ద్వారా తమ సంస్థ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టగలదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణారావుకి సంస్థ నిర్వాహకుడు సూరాడ అప్పారావు ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా ఎల్లమాంబ తొలేళ్ల ఉత్సవం



విజయనగరం : స్థానిక మహారాజ సంగీత కళాశాల కూడలిలో ఉన్న ఎల్లమాంబ ఆలయం వద్ద గురువారం తొలేళ్ల ఉత్సవం ఘనంగా జరిగింది. కమిటీ అధ్యక్షుడు కిలారి పైడిరాజు, కమిటీ సభ్యులు ఆలయానికి అమ్మవారి దర్శనానికి వస్తున్న భక్తుల సౌకర్యార్థం ఆలయం చుట్టూ శాశ్వత ప్రాతిపదికన ఇనుప గేట్లతో ప్రహరీని ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం నుంచి అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. అనవాయితీ ప్రకారం శిరిమాను ఉత్సవం, భారీగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయం వద్ద అన్నదానం నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.

శ్రీకాకుళం పట్టణంలో రైల్వేస్టేషన్ నెలకొల్పాలి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: జిల్లా కేంద్రమైన శ్రీకాకుళం పట్టణంలో రైల్వే స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని శ్రీకాకుళం పట్టణ రైల్వేస్టేషన్ సాధన సమితి ఒక ప్రకటనలో కోరింది. ఈ మేరకు సమితి కార్యదర్శి డాక్టర్ గంజి ఆర్ ఎజ్రా ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రంలోని ఒక్క శ్రీకాకుళం జిల్లాలో మాత్రమే ముఖ్యపట్టణానికి రైల్వేస్టేషన్ సదుపాయం లేని పరిస్థితి ఉందని విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుతం శ్రీకాకుళానికి దగ్గరలోని ఆముదాలవలసకు మాత్రమే రైలు రవాణా సదుపాయం ఉందని పట్టణ ప్రజలు అక్కడి వరకు వెళ్ళడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాత్రి సమయాల్లో ఆముదాలవలసకు ఎటువంటి రవాణా సౌకర్యాలు లేనందున ప్రజలు సొంత ఏర్పాట్లు చేసుకోవలసి వస్తోందన్నారు. ముఖ్యంగా మహిళలు, ఉద్యోగస్తులు, విద్యార్థులకు తీవ్ర అసౌకర్యంగా ఉంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా మీదుగా పెద్ద సంఖ్యలో ఎక్స్‌ప్రెస్, సూపర్ ఫాస్ట్ రైళ్ళు ప్రయాణిస్తున్నా, శ్రీకాకుళం పట్టణానికి ఉపయోగం ఉండడంలేదన్నారు. శ్రీకాకుళం పట్టణానికి సమీపంలో రైల్వేస్టేషన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా చాలామంది ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. శ్రీకాకుళం పట్టణానికి రైల్వేస్టేషన్ వచ్చేలా చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని, దానిని అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ఎజ్రా ప్రకటనలో పేర్కొన్నారు.

ఘనంగా యర్రన్నాయుడు జయంతి



టెక్కలి,న్యూస్‌లీడర్: టెక్కలి యర్రంనాయుడు పార్క్ వద్ద కీ"శే, కింజరాపు యర్రం నాయుడు 61వ జయంతి సందర్భంగా టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యర్రం నాయుడు పార్టీ తరపున, వ్యక్తిగతంగా కూడా ప్రజలకు ఎంతగానో సేవలందించారని ఆయనను కొనియాడారు. అనంతరం టెక్కలి ఏరియా హాస్పిటల్‌లో రోగులకు పళ్ళు పెట్టారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ సుందరమ్మ, పురుషోత్తం, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బాగాది శేషగిరిరావు, జడ్పీటీసీ కర్ణిక సుప్రియ, ప్రెసిడెంట్ బెహరా కృష్ణవేణికాళీ, మండల వైస్ ప్రెసిడెంట్ హనుమంతు రామకృష్ణ, మామిడి రాము, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జోన్ 2 క్రైం ఏసీపీ కార్యాలయం ప్రారంభం



ఎన్ఏడీ,న్యూస్‌లీడర్: అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ క్రైమ్స్ జోన్- 2 కార్యాలయాన్ని క్రైమ్ ఏసీపీ పాల్గుణరావు ప్రారంభించారు. ఇదివరకు కమిషనర్ ఆఫ్ పోలీస్ స్టేషన్ సిసి ఎస్ విభాగములో లో ఉన్న ఈ కార్యాలయమును ఆర్ అండ్ బి జంక్షన్ ఎయిర్ పోర్టు పోలీస్ స్టేషన్ సమీపములో ప్రజలకు అందుబాటులో నగర పరిధి లో ఏర్పాటు చేసినట్లు ఏసీపీ పేర్కొన్నారు. ప్రారంభోత్సవానికి ముందుగా ఏసీపీ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రములో వెస్ట్ జోన్ క్రైమ్ సీఐ ఎస్ .సాయి , ఎస్ఐ రవి కుమార్, సిబ్బంది పాల్గున్నారు .

పథకాల అమలుపై కేంద్ర బృందం భేటీ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన కార్యక్రమాల అమలు తీరును పరిశీలించేందుకు కేంద్ర కమిటి బృందం భీమిలి మండలంలోని పెద నాగయ్యపాలెంలో సమావేశం అయ్యారు. మండలంలోని ఎంపిక చేసిన మూడు గ్రామాల్లో పథకాలను ఏ విధంగా అమలు చేయాలనే అంశంపై సభ్యులు చర్చించారు. ఈ భేటీలో డాక్టర్ ఎంపి బోరాయన్, నోడల్ అధికారి పి. శివప్రగాశన్, భీమిలి ఎంపీడీవో హరిప్రసాద్, డ్వామా అధికారి మల్లికార్జునరావు, డిఆర్‌డిఏ అధికారి బి. రమేష్, గ్రామ పెద్దలు, సర్పంచ్, ప్రజలు హాజరయ్యారు.

బాల్యం నుంచే ఆధ్యాత్మికత అలవరుచుకోవాలి



విజయనగరం : నేటి సమాజంలో విద్యా ర్థులకు చిన్నవయస్సునుండే ఆధ్యాత్మిక విలు వల అవశ్యకత వివరించాల్సి ఉందని రామ నారాయణం ప్రాజక్టు పరిపాలానాధికారి ఉమామహేశ్వరరావు అన్నారు. ప్రముఖ ఆధ్యా త్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో బీసెంట్ పాఠశాలకు చెందిన 100 మంది విద్యార్థులకు రామనారాయణంలో వివిధ ఘట్టాలపై గల చిత్రాలను చూపి, వాటి విశేషా లను వివరించి అనంతరం వ్రాత పరీక్షను నిర్వహించారు. విద్యార్థులలో నైతిక విలువలు పెంచేందుకు ఈపరీక్షలు ఎంతో దోహదపడ తాయని ఆయన అన్నారు. అనంతరం విజేత లైన విద్యార్థులకు బహుమతులను అందచే సారు. ఈ కార్యక్రమంలో ధ్యానం, దాని విలువలను బోధించే రాజు, సత్యనారాయణ మూర్తి, కెనరాబ్యాంకు గుప్తా, ఎం.వి. రమణ తదితరులు పాల్గొన్నారు.

టెక్కలిలో దళిత తేజం- తెలుగుదేశం కార్యక్రమం



టెక్కలి, న్యూస్‌లీడర్: టెక్కలి మండలంలో దళిత తేజం - తెలుగు దేశం కార్యక్రమం మండల ఎస్సీ సెల్ పేర మురళీధర్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో దళిత లు స్థితిగతులు తెలుసుకుని, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన వారికి అందించడంలో తెలుగుదేశం ప్రభుత్వం ముందుంటుందన్నారు. అదేవిధంగా నిరుపేదలకు ఎస్సీ కార్పొరేషన్ నుంచి చిన్నతరహా పరిశ్రమలు ద్వారా 35% సబ్సిడీ లోన్లు ఇప్పించడం , విద్యార్థుల లకు ఎన్టీఆర్ విద్యోన్నతి, విదేశాలలో చదవడానికి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ మట్ట పురు షోత్తం, రెయ్యి ప్రీతిష్, బెహర కాళీ, టీడీపీ మండల అధ్యక్షుడు బాగది శేషగిరిరావు, వైస్ ప్రెసిడెంట్ హనుమంతు రామకృష్ణ, ఎంపీటీసీ మామిడి రాము,దండాసి, దల్లి ప్రసాద్ హాజరయ్యారు


అలరించిన ఇంద్రజాల ప్రదర్శన



విజయనగరం : ఈ నెల 23న ప్రపంచ ఇంద్రజాల దినోత్సవం సందర్భంగా ఎలయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఇంద్రజాల ప్రదర్శన జరిగింది. ఈ వేడుకల్లో ప్రముఖ ఇంద్రజాలికులు సి. హెచ్. శ్యామ్, శ్రీనివాసపండిట్, ఎస్. కె. సలీమ్‌లు చేసిన ఇంద్రజాల ప్రదర్శనలు అలరించాయి.

విధుల్లో నిర్లక్ష్యం సహించం

జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్



విజయనగరం : విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ హెచ్చరించారు. కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరం నుండి మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మురుగుదొడ్ల నిర్మాణాలు, ఉపాధి హామీ పనులు, గృహ నిర్మాణాలు, నాడెప్, క్రీడా మైదానాలు, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు నిర్మాణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణాలు జాప్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్దేశించిన లక్ష్యాలు సాధించలేని హౌసింగ్ ఇంజనీర్లపై ఎటువంటి చర్యలు తీసుకున్నారని హౌసింగ్ పిడిని ప్రశ్నించారు. హౌసింగ్ శాఖ పనితీరువల్లే జిల్లాకు చెడ్డపేరు వస్తుందని అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో 5, 6 ఏళ్ల నుండి ఒకేచోట పనిచేయడం వలన హౌసింగ్ ఇంజనీర్లు సక్రమంగా పనిచేయడం లేదని అటువంటి వారిని బదిలీ చేయడానికి ఫైల్ సిద్ధం చెయ్యాలని పిడిని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖలో ఎస్ఇ పోస్టు ఖాళీగావున్న ఇంజనీరింగ్ అధికారులు సమర్థవంతంగా పనిచేసి ప్రతిరరోజు 3.5 కిలోమీటర్లు పూర్తి చేస్తున్నారని అభినందించారు. మెరకముడిదాం, సీతానగరం, జి.ఎల్.పురం, బొబ్బిలి, పాచిపెంట, బొండపల్లి, గరుగుబిల్లి మండలాల్లో ఉపాధిహామీ కూలీలకు కనీస వేతనం అందటం లేదని అన్నారు. వారం రోజుల నుండి ఎఫ్‌టిఓ జనరేట్ చెయ్యటం లేదని ఆర్నమెంట్‌లా కూర్చుంటారా అని గ్రామ ప్రత్యేకాధికారులను ప్రశ్నించారు. మరుగుదొడ్ల నిర్మాణాలు సెకండ్ ఎఫ్‌టిఓ జనరేట్ చెయ్యలేదని మండల ప్రత్యేకాధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సక్రమంగా పనిచెయ్యడం లేదని నిర్లక్ష్యం ప్రదర్శించే సూపర్‌వైజర్లపై చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ పిడిని ఆదేశించారు. ఆర్‌డిఓలు ఎన్ఆర్‌జిఎస్, ఓడిఎఫ్‌పై సమావేశాన్ని నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్-2 కె.నాగేశ్వరరావు, జిల్లా రెవిన్యూ అధికారి ఆర్.ఎస్.రాజ్‌కుమార్, జిల్లా పరిషత్ సిఇఓ టి.వెంకటేశ్వరరావు, డ్వామా పిడి బి.రాజగోపాల్, ఎస్‌డిసి ఆర్. శ్రీలత, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఎన్.వి. రమణమూర్తి, జిల్లా పంచాయతీ అధికారి బి. సత్యనారాయణ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి కె. సునీల్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గనుల నిర్వహణ గిరిజనులకే...

మంత్రి ఆర్.వి.సుజయ్‌కృష్ణ రంగారావు వెల్లడి



విజయనగరం : రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో లభించే ఖనిజాల తవ్వకానికి సంబంధించిన నిర్వహణ బాధ్యతలను ఆ ప్రాంత గిరిజనులకే పూర్తిగా అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా వున్నట్టు రాష్ట్ర గనులశాఖ మంత్రి ఆర్. వి.సుజయ్‌కృష్ణ రంగారావు వెల్లడించారు. గనుల తవ్వకం ద్వారా గిరిజనుల ఆదాయాలను పెంచే ఉద్దేశ్యంతోనే గనుల నిర్వహణ బాధ్యతలు వారికి అప్పగిస్తున్నట్టు మంత్రి చెప్పారు. గనుల తవ్వకం చేపట్టే గిరిజనులు ముందుగా ఒక సొసైటీగా ఏర్పడి ముందుకు వస్తే వారికి వారు నివసించే ప్రాంత పరిసరాల్లోని గనులను అప్పగిస్తామని, గనుల నిర్వహణలో వారికి తమ శాఖ అధికారుల నుండి పూర్తి సహకారం అందించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. సాలూరు మండలం పెదశెలగాంలో విలేజ్ రికన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్ అనే సంస్థ ఆధ్వర్యంలో ఎన్.టి.ఆర్.గ్రామీణ్ పథకంలో నిర్మించిన సలభై నివాస గృహాల సముదాయాన్ని మంత్రి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెదశెలగాం గిరిజనులు తమ పరిసరాల్లోని గనులను నిర్వహించేందుకు ముందుకు వస్తే అనుమతులు ఇస్తామన్నారు. గిరిజనులకు గనుల తవ్వకాల్లో అవసరమైన సాంకేతిక సహకారాన్ని, నైపుణ్యాన్ని గనుల శాఖ అందిస్తుందని చెప్పారు. గిరిజనులంతా ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ జీవన ప్రమాణాలు మెరుగుపరచుకొనే ప్రయత్నం చేయాలన్నారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని తమ జీవనాన్ని మెరుగుపరుచుకొనే దిశగా గిరిజనులు చైతన్యవంతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం

శనివారం 24-2-2018

ట్రూడో కుటుంబాన్ని కలిసిన మోదీ



ఢిల్లీ:
కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోను భారత ప్రధాని నరేంద్ర మోదీ కలిశారు. ట్రూడో కుటుంబం వారం రోజుల పర్యటన నిమిత్తం భారత్ వచ్చింది. వారు భారత్‌కు వచ్చిన ఆరు రోజుల తర్వాత మోదీ వారిని కలిశారు. ఈరోజు ఉదయం రాష్ట్రపతి భవన్‌లో ట్రూడో కుటుంబానికి ఘన స్వాగతం లభించింది. కారులో నుంచి దిగగానే ట్రూడోతో మోదీ కరచాలనం చేసి ఆలింగనం చేసుకున్నారు. ట్రూడో సతీమణితో కరచాలనం చేసి అనంతరం వారి పిల్లలను దగ్గరకు తీసుకున్నారు. తర్వాత గ్రూప్ ఫోటో దిగారు. ఈ సందర్భంగా ట్రూడో సైనికుల గౌరవ వందనం స్వీకరించారు.

ఇరువురు నేతలు ఈరోజు ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొంటారు. కెనడాలో సిక్కు ఉగ్రవాదం గురించి, ఉగ్రవాద నిర్మూలనలో పరస్పర సహకారంపై వీరు చర్చించే అవకాశం ఉంది. అలాగే ఇరు దేశాల మధ్య వాణిజ్యం, రక్షణ, పౌర అణు సహకారం, అంతరిక్షం, వాతావరణ మార్పులు,, సహజ వనరులు, విద్య తదితర రంగాల్లో పరస్పర సహకారానికి సంబంధించిన అంశా లపై చర్చించనున్నారు. ముంబయిలో కెనడా ప్రధానితో విందుకు ఖలిస్తాన్ ఉగ్రవాది జస్పాల్ అత్వాల్‌ను ఆహ్వానించడం, ఆయన ట్రుడో సతీమణితో ఫొటో దిగడం చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే.

కెనడా ప్రధాని కుటుంబంతో సహా భారత్ విచ్చేయగా మోదీ వారిని ఆహ్వానించడానికి విమానాశ్రయానికి వెళ్లకపోవడం, గుజరాత్ పర్యటనకు కూడా వెంట వెళ్లకపోవడంపై పలు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మోదీ నిన్న ట్విటర్‌లో ట్రూడోతో సమావేశం కోసం ఎదురుచూస్తున్నానని, వారి పిల్లలను కలవడానికి ఆసక్తిగా ఉందని తెలుపుతూ 2015లో ట్రూడో, వారి కుమార్తె ఎల్లాతో దిగిన ఫొటోను పోస్ట్ చేశారు.

జీడిమెట్లలో భారీ అగ్ని ప్రమాదం..

జీడిమెట్ల :
నగరంలోని జీడిమెట్ల పారిశ్రామికవాడలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రాంరెడ్డి నగర్‌లోని స్యూటిక్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో అనూహ్యంగా భారీ పేలుడు సంభవించి పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. ఈ ఘటనలో దాదాపు ఐదుగురు సిబ్బందికి మంటలు అంటుకున్నాయి. అయితే, వెంటనే స్థానికులు పోలీసులకు, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో రంగంలోకి దిగిన ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా యత్నిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి మొత్తం ఎనిమిది అగ్నిమాపక వాహనాల్లో వచ్చిన సిబ్బంది రంగంలోకి దిగి మంటలు అంటుకున్న ఐదుగురుని రక్షించారు. వారిని వెంటనే సమీప ఆస్పత్రి తరలించారు. ఈ ఘటన ధాటికి ఆ ప్రాంతం నుంచి దాదాపు రెండు కిలోమీటర్ల భారీగా పొగలు అలుముకున్నాయి. ఇంకొందరు కంపెనీలో పనిచేస్తున్న సిబ్బంది మంటల్లో చిక్కుకున్నారని సమాచారం. ఈ ప్రమాదంలో పెద్ద మొత్తంలో ఆస్తినష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో స్థానికులు భయందోళనకు గురయ్యారు.



ఫైర్ కంట్రోల్‌లోకి వచ్చింది
ఈ ఘటనపై అగ్నిమాపక సిబ్బంది అధికారులు స్పందించారు. 'ఫైర్ అంతా కంట్రోల్‌లోకి వచ్చింది. మొత్తం 8 వాహనాలతో కంట్రోల్ చేస్తున్నాం. ప్రస్తుతం ఫైర్ ఫైటింగ్ మాత్రమే చేస్తున్నాం. ఐదుగురుని కాపాడి వారిని ఆస్పత్రికి తరలించాం. ప్రమాదానికి కారణాలపై తర్వాత వివరాలు అందిస్తాం. ప్రస్తుతం ఓ ట్రక్కు మంటలు మాత్రమే అదుపులోకి రావాల్సి ఉంది. అది ఓ అరగంటలో అదుపులోకి వస్తుంది. అందులో హెచ్‌సీఎల్ ఉన్నట్లు చెబుతున్నారు. అయితే, అది పెద్ద ప్రమాదమేమి కాదు' అని వారు తెలిపారు.

మార్చి నుంచి ఎన్నికల బాండ్ల అమ్మకాలు



ఢిల్లీ:
రాజకీయ పార్టీలకు వచ్చే విరాళాల ప్రక్రియను పారదర్శకంగా చేయాలనే ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల విధానం మార్చి నుంచి అమల్లోకి రాబోతుంది. రాజకీయ పార్టీలకు విరాళాలు ఇవ్వాలనుకునే వ్యక్తులు/ సంస్థలు ఎవరైనా ఎన్నికల బాండ్లను కొనుగోలు చేయచ్చు. ఈ ఏడాది మార్చి 1 నుంచి పది రోజుల పాటు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) బ్యాంకుల్లో ఎవరైనా ఈ ఎన్నికల బాండ్లను కొనుగోలు చేసుకోవచ్చు. బాండ్లను కొన్న రోజు నుంచి పదిహేను రోజుల పాటు ఇవి చెల్లుబాటు అవుతాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రకటనను విడుదల చేసింది.

ఎస్‌బీఐకి చెందిన నాలుగు బ్యాంకుల్లో ఈ ఎన్నికల బాండ్లు అందుబాటులో ఉంటాయి. గత సాధారణ లేదా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఒక శాతం ఓట్లు సాధించిన రాజకీయ పార్టీలకు మాత్రమే ఈ బాండ్లలో సొమ్మును చెల్లిస్తారు. ప్రామిసరీ నోట్లను పోలి ఈ బాండ్లు ఉంటాయి. బాండ్లలో పేర్కొన్న మొత్తం రాజకీయ పార్టీలకు చెందిన బ్యాంకు ఖాతాల్లో పడేంత వరకు ఆ నగదుపై హక్కులు దాతకే ఉంటాయి. ఈ బాండ్లను ఒకరు లేదా గ్రూపుగా కూడా కొనుగోలు చేయవచ్చు. బాండ్లను కొనుగోలు చేసే వ్యక్తులు బ్యాంకు వద్ద కేవైసీ నిబంధనలను పూర్తి చేయాల్సి ఉంటుంది.

కాళేశ్వరం ప్రాజెక్టుపై పిటిషన్ కొట్టివేత

ఢిల్లీ :
తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కాళేశ్వరం ప్రాజెక్టుకు అడ్డంకులు తొలగిపోయాయి. ప్రాజెక్టుపై దాఖలైన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ముంపు గ్రామాల్లో సరైన చర్యలు చేపట్టకుండా పనులు చేస్తున్నారని సుప్రీంకోర్టులో హయత్‌ఉద్దీన్ అనే వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు.. చెన్నై బెంచ్ నుంచి ఢిల్లీకి ఎందుకు వచ్చారని పిటిషనర్‌ను ప్రశ్నించింది. ఈ సందర్భంగా పిటిషనర్‌పై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఫోరం హంటింగ్ చేస్తున్నారా అంటూ మందలించింది. కేసు దాఖలులోనే ఆలస్యం చేశారని పేర్కొంది. ఒక చోట కాకపోతే మరోచోటికి వస్తారా? అని ప్రశ్నించింది. కేసు విచారణకు అర్థం కాదంటూ తిరస్కరించింది. పిటిషనర్ ఆలోచన సరిగా లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది.



హరీశ్‌రావు హర్షం
సుప్రీం తీర్పుపై మంత్రి హరీశ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. కేసు వాదనలను ఆయన స్వయంగా పరిశీలించారు. పిటిషన్‌ను కొట్టివేసిన విషయాన్ని సీఎం కేసీఆర్‌కు ఫోన్ చేసి వివరించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. హరిత ట్రిబ్యునల్, సుప్రీంకోర్టులో కేసులు వేస్తూ కాంగ్రెస్ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకునేందుకు యత్నించారని మండిపడ్డారు. చివరికి న్యాయమే గెలిచిందని ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్ట్‌ను అడ్డుకోవాలని కాంగ్రెస్ నేతలు చేసిన కుట్రలకు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని.. వాటిని సరైన సమయంలో బయటపెడతామని అన్నారు. ఈ తీర్పు నేపథ్యంలో తాము ఇంకా కష్టపడి పనిచేసి.. ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూస్తామని చెప్పారు.

రామ్ గోపాల్ వర్మకు స్వల్ప ఊరట



హైదరాబాద్ : జీఎస్టీ వీడియో, మహిళలను కించపరి చిన కేసులో దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు స్వల్ప ఊరట లభించింది. ఆయన విచారణను మార్చి మొదటి వారానికి వాయిదా వేస్తున్నట్లు సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీసులు తెలిపారు. గత శనివారం రామ్ గోపాల్ వర్మ సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ బ్రాంచ్ పోలీసుల ఎదుట హాజరైన విషయం తెలిసిందే. ఈ సందర్భంలో వర్మను మూడు గంటలపాటు ప్రశ్నించిన అధికారులు.. ఆయన ల్యాప్ ట్యాప్‌ను, ఫోన్‌ను స్వాధీన పరుచుకున్నారు.

వాటిని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు పంపగా ఆ నివేదిక ఇంకా అందలేదు. ఈ నేపథ్యంలోనే వర్మ విచారణను వాయిదా వేసినట్లు తెలిపారు. నేడు(శుక్రవారం) ఆయన మళ్లీ అధికారుల ఎదుట హాజరు కావాల్సి ఉండగా.. మార్చి మొదటి వారం పిలవనున్నట్లు సీసీఎస్ పోలీసులు తెలిపారు.

భాగస్వామ్య సదస్సుల ఫలాలు ఎన్నటికో...?

పూర్తికాని 2016, 2107నాటి సీఐఐ ఒప్పందాలు
అరకొరగానే ప్రాజెక్టు పనులు, అందని ఉపాధి అవకాశాలు



(ప్రత్యేక ప్రతినిధి)
2016, 2017లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన భాగస్వామ్య సదస్సుల్లో ఏ ఒప్పందాలు ఇంత వరకూ పూర్తిస్థాయిలో అమలుకాలేదు. ఎవ్వరికీ ఉపాధి లభించ లేదు. ఈ లెక్కన తాజాగా వైజాగ్‌లో భారత పరిశ్రమల సమాఖ్యతో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సు ఫలాలు 2019 సాధారణ ఎన్నికలలోపు పూర్తవడం కష్టతరమే..! కోట్ల వ్యయంతో నిర్మించే ఈ భాగస్వామ్య సదస్సులు త్వరితగతిన అమలుద్వారానే రాష్ట్ర ప్రగతి సాధ్యమని పలువురు పేర్కొంటున్నారు. గత రెండు సదస్సులకు సంబంధించిన ఒప్పందాలలో జరుగుతోన్న సగం పనులు ఇంకా సగం నిర్మాణ దశలోనే ఉన్నాయి. 2016లో జరిగిన భాగస్వామ్య సదస్సులో రూ.3,44,201 కోట్ల పెట్టుబడులు, 7,03,727 మందికి ఉపాధి లభించే సంస్థల ఏర్పాటుకు సంబంధించి 290 అవగాహన ఒప్పందాలు(ఎంఓయు) జరగగా వాటిలో 65.17 శాతం సంస్థలు, 44.26 శాతం పెట్టుబడులకు సంబంధించి పనులు ఇంకా ఇప్పటికీ జరుగుతూనే ఉన్నాయి. 2017లో జరిగిన సదస్సులో 14,96,513 మందికి ఉపాధి కల్పించే రూ.7,65,994 కోట్ల పెట్టుబడులతో స్థాపించే ప్రాజెక్టులకు సంబంధించి 586 అవగాహన ఒప్పందాలు జరిగాయి. వాటిలో 39.76 శాతం ప్రాజెక్టులు, 33.86 శాతం పెట్టుబడులకు సంబంధించిన పనులు ఇంకా నిర్మాణదశలోనే ఉన్నాయి. సదస్సులో కాకుండా 11,28,340 మందికి ఉపాధి లభించే రూ.3,15,713 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు చేసే ప్రాజెక్టులకు సంబంధించి జరిగిన 941 ఒప్పందాలలో 53 శాతం ప్రాజెక్టులకు సంబంధించి 38 శాతం పెట్టుబడులతో పనులు జరుగుతూనే ఉన్నాయి. రెండు సదస్సులు కలుపుకుని పారిశ్రామిక విభాగంలో 8,74,658 మందికి ఉపాధి లభించే రూ.2,92,300 కోట్ల పెట్టుబడులతో ప్రారంభించే ప్రాజెక్టులకు సంబంధించి 178 ఒప్పందాలలో 54 శాతం ప్రాజెక్టుల్లో 57.80 శాతం పెట్టుబడులతో పనులు జరుగుతున్నాయి. ఈ అన్ని ప్రాజెక్టులలో కొన్ని నిర్మాణ దశలో, మరి కొన్ని యంత్రాల అమర్పే దశలో, ఇంకొన్ని ప్రారంభించే దశలో ఉన్నాయని పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డినే చెప్పారు. రాష్ట్రంలో సముద్రతీరం అధికంగా ఉండటం, వ్యవసాయ ఉత్పత్తులు పెరగడం వల్ల ఆశాజనకంగా ఉన్న ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి సంబంధించిన రెండు సదస్సులలో 88,793 మందికి ఉపాధి కల్పించే రూ.9,702 కోట్లతో ప్రారంభించే ప్రాజెక్టులకు సంబంధించి 243 ఒప్పందాలు జరిగిన వాటిలో 62 శాతం ప్రాజెక్టులు 65 శాతం పెట్టుబడులతో నిర్మాణదశలో ఉన్నాయి. ఈ రంగం అభివృద్ధి చెందడం వల్ల అటు రైతులకు గిట్టుబాటు ధర, ఇటు వినియోగదారులకు నాణ్యమైన ఆహారపదార్థాలు లభిస్తాయని ఆశతో ఎదురుచూస్తున్నారు.

3న ఇంటర్ జోజోస్ తైక్వాండో పోటీలు

మంత్రి గంటా కప్ పేరిట నిర్వహణ
ట్రోపీలు ఆవిష్కరించిన మంత్రి గంటా, ఎంపీ హరిబాబు



విశాఖపట్నం, ఫిబ్రవరి :
భీమిలీ నియోజకవర్గం పరిధిలో మంత్రి గంటా శ్రీనివాసరావు కప్ పేరిట మార్చి 3న ఇంటర్ జోజోస్ తైక్వాండో చాంపియన్ షిప్ పోటీలను ఆనంద్: తైక్వాండో క్లబ్ మధురవాడలో నిర్వహించనుంది. దీనికి సంబంధించిన ట్రోఫీలను శుక్రవారం జీవీ ఎంసీ ప్రధాన కార్యాలయంలో మంత్రి గంటా, విశాఖ పార్లమెంట్ సభ్యులు కంభంపాటి హరిబాబు, జీవీ ఎంసీ కమిషనర్ హరినారాయణన్ , వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గంటా మాట్లాడుతూ క్రీడలకు టిడిపి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఇటీవల జాతీయ పతకాలు సాధించిన పలువురు క్రీడాకారులను మంత్రి అభినందించారు. కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు బి. ఆనందరావు, వాకర్స్ క్లబ్ ప్రతినిధి ఎం.భారతి , చంటిబాబు, బి.జగదీష్, వెంకట అప్పారావు, టిడిపి నేతలు చిక్కాల విజయ్, మన్యాల సోంబాబులు పాల్గొన్నారు. తైక్వాండో రాష్ట్ర కార్యదర్శి అచ్యుత రెడ్డి, జిల్లా కార్యదర్శి అచ్చెంనాయుడు ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించనున్నారు.

పాక్‌పై ట్రంప్ అసంతృప్తి..



వాషింగ్టన్:
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాకిస్థాన్ విషయంలో అసంతృప్తిగా ఉన్నారని శ్వేతసౌధం వెల్లడించింది. ఉగ్రవాదుల నిర్మూలనపై పాకిస్థాన్ తీసుకుంటున్న చర్యలపై ట్రంప్ ఏమాత్రం సంతృప్తిగా లేరని వైట్‌హౌస్ డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ రాజ్ షా తెలిపారు. పాకిస్థాన్ ఉగ్రవాదులకు స్వర్గధామంగా ఉందని, ఉగ్రవాద నిర్మూలనకు పాక్ ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని ఆరోపిస్తూ ఇటీవల అమెరికా.. పాక్‌కు సాయాన్ని నిలిపేసిన సంగతి తెలిసిందే. ఉగ్రవాద వ్యతిరేక చర్యలు చేపడితేనే నిధులిస్తామని స్పష్టం చేసింది. అయినప్పటికీ పాక్ ప్రవర్తన ఏమాత్రం సంతృప్తికరంగా లేదని తెలిపారు. అమెరికా లేవనెత్తిన అంశాలపై పాక్‌లో పెద్దగా పురోగతి కనిపించడంలేదని రాజ్ షా పేర్కొన్నారు. వైట్‌హౌస్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో విలేకరులు అడిగిన ప్రశ్నకు రాజ్‌షా ఈ విధంగా సమాధానమిచ్చారు. తమ యంత్రాంగానికి పాక్‌తో సంబంధాల విషయంలో కొంత స్పష్టత వచ్చిందని, పాక్ చర్యలకు తగిన సమాధానం చెప్పాలని నిర్ణయించినట్లు చెప్పారు.

అఫ్ఘానిస్థాన్‌లో అమెరికా తమ భాగస్వాములతో కలిసి పనిచేస్తోందని, అక్కడ ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పోరాడుతున్నామని తెలిపారు. వందలాది ఉగ్రవాదులను హతమార్చామని, అక్కడ ఐసిస్ ప్రభావం తగ్గుతోందని షా పేర్కొన్నారు. అమెరికా దక్షిణాసియా పాలసీలో పాకిస్థాన్‌కు అవకాశమిస్తున్నామని మరో న్యూస్ కాన్ఫరెన్స్‌లో పెంటగాన్ వెల్లడించింది. స్థానిక భద్రత విషయంలో పాకిస్థాన్ మరిన్ని చర్యలు తీసుకునేందుకు అవకాశముందని రక్షణ శాఖ సెక్రటరీ తెలిపారు. ఇది పాకిస్థాన్‌కు గొప్ప అవకాశమని పెంటగాన్ ప్రెస్ అధికార ప్రతినిధి దానా వైట్ తెలిపారు.

నీరవ్ ఖరీదైన వాచీలు స్వాధీనం



ముంబయి:
పంజాబ్ నేషనల్ బ్యాంకులో రూ.11,400కోట్ల భారీ మోసానికి పాల్పడ్డ ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ ఆస్తులపై ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టరేట్ సోదాలు కొనసాగుతున్నాయి. రూ.44కోట్ల విలువ చేసే నీరవ్ బ్యాంకు డిపాజిట్లు, షేర్లను ఈడీ జప్తు చేసింది. అలాగే విదేశాల నుంచి దిగుమతి చేసిన అత్యంత ఖరీదైన వాచ్‌లను పెద్ద మొత్తంలో అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిన్న ఈడీ నీరవ్, ఆయన మామ ఛోక్సీలకు చెందిన దాదాపు రూ.100కోట్ల విలువైన ఆస్తులను, రోల్స్ రాయిస్ ఘోస్ట్, మెర్సిడెజ్ బెంజ్, పోర్షే పనామెరాతో పాటు తొమ్మిది అత్యంత విలాసవంతమైన కార్లను జప్తు చేసిన సంగతి తెలిసిందే.

పీఎన్‌బీలో భారీ కుంభకోణానికి పాల్పడ్డ నీరవ్ విదేశాలకు పారిపోయిన సంగతి తెలిసిందే. ఈ కేసుపై సీబీఐ, ఈడీ దర్యాప్తు చేస్తున్నాయి. ఈడీ నుంచి అందిన సమన్ల ప్రకారం నీరవ్ గురువారం ఈడీ ఎదుట హాజరై వాంగ్మూలం ఇవ్వాల్సి ఉండగా ఆయన హాజరుకాలేదు. తన పాస్‌పోర్ట్ నిలిపివేయడం, వ్యాపార లావాదేవీల పెండింగ్ వల్ల రాలేకపోతున్నానని వెల్లడించారు. దీంతో అధికారులు ఆయనకు మరో అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ఈ నెల 26న ముంబయిలో తమ కార్యాలయంలో హాజరుకావాలని ఈడీ ఆదేశించింది.

పకడ్బందీగా ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామ్స్-2018

అమరావతి:
ఈ నెల 28 నుంచి మార్చి 19 వరకు జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామ్స్-2018 పకడ్బందీగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేపట్టినట్లు ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డు విద్యామండలి చైర్మన్ బి.ఉదయలక్ష్మి ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా 1423 పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, ఆయా ప్రాంతాలల 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఆమె తెలిపారు. పరీక్షా కేంద్రాన్ని తెలుసుకునేందుకు ఓ యాప్‌ను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. 10,26,891 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 5,09,898 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 5,16,993 మంది మొత్తం జనరల్, ఒకేషనల్ కోర్సుల విద్యార్థులు ఉన్నారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు నిర్దేశించిన సమయంలో చేరుకునే విధంగా ఏపీఆర్టీసీని సర్వీసులు నడపాల్సిందిగా కోరినట్లు వివరించారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు జరిగే ఈ పరీక్షకేంద్రాలకు అర్థగంట ముందుగానే చేరుకునేవిధంగా విద్యార్థులు సిద్ధం కావాలన్నారు. జ్ఞానభూమి. ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని వెల్లడించారు. టోల్ ఫ్రీ నెంబర్ 18002749868, కంట్రోల్ రూమ్ 0866-2974130, ఫ్యాక్స్ నెంబర్ 0866-2970056 అందుబాటులో ఉంచామన్నారు. కాపీలు, మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడిన విద్యార్థులను 8 పరీక్షల నుంచి డీబార్ చేయడంతో పాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ ఉదయలక్ష్మి వెల్లడించారు.

ఆ వివరాలు చంద్రబాబునే అడగండి



విజయవాడ :
ప్రత్యేక హోదా అనే మాట ఎవరైనా అంటే వారిని జైలులో పెడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా హెచ్చరించారని బీజేపీ ఎమ్మెల్సీ, సీనియర్ నేత సోము వీర్రాజు అన్నారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై ప్రత్యేక హోదా విషయంలో నిలదీస్తున్న సమయంలో చంద్రబాబు ఈ మాటలు అన్నారని గుర్తు చేశారు. మిత్రపక్షమైన బీజేపీపై సవాల్ చేస్తున్నామని చంద్రబాబు ప్రకటించిన నేపథ్యంలో.. వివిధ సందర్భాల్లో ప్రత్యేక హోదాపై చంద్రబాబు చేసిన ప్రకటనలు సోము వీర్రాజు మీడియాకు బహిర్గతం చేశారు. శుక్రవారం విజయవాడ ప్రెస్ క్లబ్‌లో సోము వీర్రాజు మాట్లాడుతూ వివిధ పత్రికల్లో వచ్చిన వార్తలను మీడియాకు చూపించారు.

'ప్రత్యేక హోదా అంటే జైలుకే అని చంద్రబాబు అన్నారు. హోదాతో ఒరిగేదేం లేదు. హోదా రాకపోతే నష్టం 3వేల కోట్లేనని తెలుగుదేశం పెద్దలకు సీఎం చంద్రబాబు చెప్పారు. ఇది మేం నమ్మాం. రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం చాలా విశ్వసించింది. కానీ, ఇప్పుడు జైలుకు ఎవరు వెళ్లాలి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ధర్మయుద్ధం జరుగుతుంది. మీ కాళ్లకు మొక్కుతున్నాను.. ఈ విషయాలపై మీడియా మిత్రులు సీఎం చంద్రబాబును ప్రశ్నించండి. హోదాతో ఒరిగేదేం లేదని, మనమే ఎక్కువ సాధించామని, ఏ రాష్ట్రానికైనా ఎక్కువ వచ్చాయా అని చంద్రబాబు అన్నారు. ఇవన్నీ కూడా ఈనాడులో వచ్చిన కథనాలే. ఆధారాలుంటే రండి చెప్పండి అని అన్నారు.. ఇప్పుడు ఆ మాటలు ఏమయ్యాయి?

ఆరోజు ప్రత్యేక హోదాకోసం ఉద్యమం చేస్తున్న ప్రతిపక్షాలకు సవాల్ అన్న చంద్రబాబు ఈ రోజు మాత్రం మిత్రపక్షాలకు సవాల్ అని అంటున్నారు. ప్యాకేజీకి చట్టబద్ధత వచ్చిందని, దానికి కేబినెట్ తీర్మానం చేశారు. ప్యాకేజీ ఇచ్చినందుకు అసెంబ్లీలో ధన్యవాద తీర్మానం చేశారు. త్రికరణ శుద్ధిగా చంద్రబాబు చెప్పిన మాటలు సత్యాలు అని నమ్మాం. ఈ విషయాలు అడగాల్సిన ధర్మం మీడియా మిత్రులకు ఉంది. ఎవరైనా ఆందోళన చేస్తే చట్టం తన పనితాను చేస్తుంది అన్నారు. ఇప్పుడు ఆందోళన చేస్తుంది చంద్రబాబే. చంద్రబాబుకు ఆ చట్టం వర్తించదా. తేదీల వారిగా ఆయన ఏమేం చెప్పారో అవన్నీ ప్రకటించే ప్రయత్నం చేస్తున్నాను. ప్రత్యేక హోదాపై చంద్రబాబు ఎనిమిది ప్రకటనలు చేశారు. సుజనా చౌదరి కూడా కేంద్రం అన్నీ ఇచ్చింది.. ఇంతకంటే ఎక్కువగా కేంద్రాన్ని అడగలేం. ఈ వార్త ఆంధ్రజ్యోతిలో వచ్చింది. ప్రత్యేక హోదాకు రాయితీలకు సంబంధం లేదు.. ఒక వేళ ఇచ్చినా ఈ ఏడాది మార్చి వరకే ఉంటుందని సుజనా చౌదరీ చెప్పారు.. మీడియా ఈ విషయాలపై కూడా వారినే ప్రశ్నించాలి.

10.9.2016న వార్త ప్రకారం హోదాకు సమానంగా ఇచ్చిన ప్యాకేజీ తీసుకోవద్దా.. ప్రతిపక్షాల నిరసనలకు ప్రజలు సహకరించవద్దు అని చంద్రబాబు అన్నారు. పోలవరం 2018నాటికే పూర్తి చేస్తామని చంద్రబాబు అన్నారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలి. ప్యాకేజీపై అసెంబ్లీలో చంద్రబాబు ధన్యవాద తీర్మానం చేశారు. అప్పుడు మాట్లాడింది నిజమా ఇప్పుడు మాట్లాడింది నిజమా? చంద్రబాబు హోదా వద్దు? ప్యాకేజీనే ముద్దు అన్నారు. ప్రత్యేక హోదాపై వైఎస్ జగన్ ఉద్యమం చేస్తుంటే దానికి మద్దతివ్వొద్దని చంద్రబాబు అన్నారు. ఒక్కసారిగా ఇప్పుడు చంద్రబాబు వైఖరిలో ఎందుకింత మార్పు వచ్చింది. హోదా ఇచ్చిన రాష్ట్రాల్లో అభివృద్ధి లేదని స్వయంగా చంద్రబాబే చెప్పారు. ఈ విషయాలు అన్నీ కూడా అసెంబ్లీలో, బయటా మాట్లాడారు' అని పలు విషయాలను ఆధారాలతో సహా సోము వీర్రాజు మీడియా ముందు పెట్టారు.


సీఎంతో ఆంధ్రాబ్యాంకు ఎండీ భేటీ



అమరావతి:
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును శుక్రవారం ఉండవల్లిలోని సీఎం నివాసంలో ఆంధ్రా బ్యాంకు ఎండీ కులభూషణ్ జైన్ కలిశారు. ఆంధ్రప్రదేశ్‌లో తమ శాఖలు, సేవలు విస్తృతపరచనున్నట్లు సీఎంకు ఆంధ్రాబ్యాంకు ఎండీ తెలిపారు. ప్రభుత్వం తరపున అన్ని సహాయసహకారాలు అందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

అవినీతి దేశాల్లో మన ర్యాంకు 81

2016లో 79వ స్థానం
అవినీతి స్కోరులో మార్పు లేదు... 40



ప్రపంచ దేశాల్లో అవినీతి పరంగా భారత్ రెండు స్థానాలు కిందకు జారింది. 2016లో 176 దేశాల జాబితాలో 79వ స్థానంలో ఉన్న భారత్ 2017 ప్రపంచ అవినీతి సూచీలో 81వ స్థానానికి వెళ్లిపోయింది. ఈ సారి 180 దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి. ఈ వివరాలను బెర్లిన్ కేంద్రంగా పనిచేసే ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ సంస్థ విడుదల చేసింది. లంచాలు, మీడియా స్వేచ్ఛ విషయంలో భారత్ ఆసియా పసిఫిక్ ప్రాంతంలోనే దారుణ స్థితిలో ఉన్నట్టు ఈ సంస్థ ప్రకటించడం గమనార్హం. భారత్, ఫిలిప్పీన్స్, మాల్దీవుల్లో జర్నలిస్టులు, ఉద్యమకారులు, ప్రతిపక్ష నేతలు, దర్యాప్తు సంస్థల ఉద్యోగులను బెదిరించడం, కొన్ని సందర్భాల్లో చంపడం వంటి పరిస్థితులున్నట్టు పేర్కొంది. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ అవినీతికి 1 నుంచి 100 వరకు స్కోరు కేటాయించింది. 0 అనేది అత్యంత అవినీతికి నిదర్శనం. 100 అనేది ఈ విషయంలో అత్యంత మెరుగైన స్థానానికి కొలమానం. భారత్ స్కోరు 40. గతేడాదితో పోలిస్తే ఏ మాత్రం మారలేదు. 2015లో మాత్రం 38. న్యూజిలాండ్, డెన్మార్క్ 89, 88 స్థానాలతో మెరుగైన స్థితిలో ఉన్నాయి. సిరియా, దక్షిణ సూడాన్, సోమాలియాలో అవినీతి దారుణంగా ఉంది. వీటి స్కోరు వరుసగా 14, 12, 9 గా ఉంది. చైనా స్కోరు 41.

సంచలన వార్తా పత్రిక
లీడర్
8
విశాఖపట్నం
శనివారం 24-2-2018

రీసెంట్ గా బాలీవుడ్ లో వచ్చిన ప్యాడ్ మ్యాన్ చిత్రం అందరిని ఆకట్టుకోవడంలో సక్సెస్ అయ్యింది. సినిమాకు కలెక్షన్స్ కూడా బాగానే అందుతున్నాయి. అక్షయ్ కుమార్ మరో ప్రయోగంతో సక్సెస్ అయ్యాడని సినీ ప్రముఖులు ప్రశంసలను కురిపిస్తున్నారు. అయితే ఈ సినిమాలో అక్షయ్ తో పాటు రాధికా ఆప్టే - సోనమ్ కపూర్ కూడా నటించారు.

ఏడుస్తూనే క్లారిటీ ఇచ్చింది

సోనమ్ స్పెషల్ క్యారెక్టర్ చాలా వర్కౌట్ అయ్యింది. అయితే సోనమ్ చేసిన స్పెషల్ రోల్ నిడివి చాలా వరకు తగ్గించేశారని ముందే కొన్ని కామెంట్స్ వచ్చాయి. అయితే ఆ విషయంపై ఆ బ్యూటీ కూడా క్లారిటీ ఇచ్చింది. ఓ విధంగా పాజిటివ్ గానే స్పందిస్తూ.. నా పాత్రను ఎక్కువగా కట్ చేశారని లోలోపల ఏడ్చేసింది. రీసెంట్ గా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో సోనమ్ కపూర్ తన పాత్ర గురించి తెలియజేసింది. సినిమా నిడివి సమయం చాలా ఎక్కువైంది. ఏ సన్నీ వేషాలను తీసెయ్యాలనే ఆలోచనతో చిత్ర యూనిట్ చివరికి తన పాత్రలను కట్ చేసిందని తెలిపింది.

జాగ్రత్తపడుతోన్న కాజల్



హీరోయిన్ గా క్రేజ్ ప్లస్ గుర్తింపు సంపాదించుకున్న తొలి రోజుల్లోనే రిబ్బన్ కటింగులు.. లాంఛింగ్ ఈవెంట్ల ఆఫర్లు వచ్చేయడం సహజం. కొత్తగా ఎవరైనా క్లిక్ అయితే.. వారితో మాల్స్ కానీ.. షాప్స్ కానీ ఓపెనింగ్స్ చేయించడం చూస్తూనే ఉంటాం. కానీ టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ మాత్రం ఇలాంటి వాటికి చాలాచాలా దూరంగా ఉంటూ వచ్చింది. తనను బ్రాండ్ అంబాసిడర్ గా ఎంచుకుని లాంగ్ టెర్మ్ కాంట్రాక్టులు చేసుకున్నవారికి ప్రచారం చేసేది. అంతే తప్పు.. సింగిల్ డే ఈవెంట్.. ఓసారి రిబ్బన్ కటింగ్ చేయడాలు.. ఒక్క ప్రెస్ మీట్ తో ముగిసే కార్యక్రమాలను కాజల్ ఎంకరేజ్ చేసేది కాదు. మొన్నమొన్నటి వరకూ చందమామ ఇదే స్టాండర్డ్స్ మెయింటెయిన్ చేసింది. కానీ ఇప్పుడు ఈమె యాంగిల్ మార్చేసింది. తాజాగా ఓ ఫేమస్ టాల్కం పౌడర్ కంపెనీ ఏర్పాటు చేసిన లాంఛింగ్ ఈవెంట్ కు అటెండ్ అయింది కాజల్. అక్కడ తగినంత గ్లామర్ కూడా ఒలకబోసింది. అమ్మడి డ్రెసింగ్ కూడా ఆకట్టుకునేలా అద్భుతంగా ఉంది. కొన్ని రోజుల క్రితం ఓ కాఫీ షాప్ ఓపెనింగ్ లో కూడా కాజల్ అగర్వాల్ కనిపించింది. పెద్ద బ్రాండ్స్ అయినా.. ఇలా సడెన్ గా చిన్న ఈవెంట్స్ లో కనిపించడానికి కారణం ఏంటో అంతు చిక్కడం లేదు.

కంగన రాజసం అదిరింది



గౌతమీపుత్ర శాతకర్ణితో సూపర్ సక్సెస్ అందుకున్న దర్శకుడు క్రిష్ బాలీవుడ్ క్వీన్ కంగనా రౌనత్ తో మణికర్ణిక తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. హిందీలో రూపొందుతున్న ఈ మూవీ సౌత్ లో అన్ని బాషల్లోను డబ్బింగ్ రూపంలో రాబోతోంది. ఇప్పటి దాకా ఫస్ట్ లుక్ కూడా రిలీజ్ చేయని యూనిట్ లీక్స్ రూపంలో అప్పుడప్పుడు కొన్ని సాంపిల్స్ వదులుతునే ఉంది. వీరనారి ఝాన్సీ లక్ష్మి బాయ్ జీవిత కథ ఆధారంగా రూపొందుతున్న ఈ మూవీ ఇప్పటికే కీలక భాగం షూటింగ్ పూర్తి చేసుకుంది. యుద్ధ సన్నివేశాల్లో పాల్గొన్న సమయంలో కంగనా గాయాల పాలు కావడంతో కొంత జాప్యం జరిగింది కాని' లేకపోతే షూటింగ్ ప్రారంభం నాడు ప్రకటించిన ఏప్రిల్ లోనే ఇది విడుదలకు సిద్ధంగా ఉండేది. ఇందులో కంగనా లుక్ పై చాలా ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం రాజస్తాన్ లో షూటింగ్ జరుపుకుంటున్న మణికర్ణిక ఆన్ ది సెట్ ఫోటో ఒకటి బయటికి వచ్చి వైరల్ అవుతోంది. అందులో కంగనా రౌనత్ మెరూన్ రెడ్ శారీలో ఖరీదైన నగలు ఒంటిపై దిగేసుకుని చాలా ఠీవిగా నడి చొస్తున్న స్టిల్ చూస్తుంటే సినిమాలో చాలా విష యమే ఉన్నట్టు కనిపిస్తోంది.

బాహుబలి కథకులు రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్ మణి కర్ణిక కథను అందించారు. వాస్తవ గాధను ఆధారంగా చేసుకుని సినిమాటిక్ డ్రామాను దానికి జోడించి మంచి హిస్టారి కల్ కమర్షియల్ మూవీగా దీన్ని రాసినట్టు టాక్. ప్రస్తుతం జైపూర్ బికనీర్ లాంటి ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకుంటున్న మణికర్ణిక తెలుగు తమిళ్ తో పాటు మలయాళంలో కూడా విడుదల అవుతుంది. రేస్ గుర్రం విలన్ రవి కిషన్ ఇందులో కీలక పాత్ర వహిస్తున్నాడు. ఆగష్టు 15 ఇండిపెండెన్స్ డే రోజు విడుదల చేసే ఆలోచనలో ఉంది మణికర్ణిక యూనిట్. అదే రోజు అక్షయ్ కుమార్ గోల్డ్ ఇప్పటికే ప్రకటించారు కాబట్టి దీని గురించి ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. రజనికాంత్ 2.0 కూడా అదే తేది మీద కన్నేసాడు కాని అది దీపావళికి షిఫ్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. మణికర్ణికగా కంగనా వీర రాజసాన్ని చూడాలంటే ఆగష్టు దాకా వెయిట్ చేయాల్సిందే.

దూసుకెళ్తున్న ఐశ్వర్య రాజేష్



కోలీవుడ్‌లో వరసగా నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యాక్టర్ ఐశ్వర్య రాజేష్. తన నటనతో చేస్తున్న ప్రతి పాత్రకూ ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తూ పెద్ద డైరెక్టర్లందరి దృష్టిని ఆకర్షి స్తోంది. కాక ముట్టై.. ధర్మదురై లాంటి సినిమాల్లో ఆమె నటన విమర్శకులను మెప్పించింది. ఆమెకు అవార్డులను సైతం తెచ్చిపెట్టింది. ఐశ్వర్య రాజేష్ రాబోయే సినిమాలో క్రికెటర్ గా కనిపించనుంది. ఓ మహిళా క్రికెటర్ కథతో తెరకెక్కే సినిమా కోసం ఆమె ఇప్పుడు బ్యాట్ పట్టుకుని ప్రాక్టీస్ మొదలు పెట్టింది. ఏ పాత్ర కైనా నూటికి నూ టొక్క శాతం న్యా యం చేస్తుం దనే గుర్తి ంపు ఉన్న ఐశ్వ ర్య రాజేష్ ఈ సి నిమా లో క్రీడా కారి ణిగా కని పించ డాని కి తగిన ప్రాక్టీస్ చేసే పనిలో పడి ంది. అరుణ్ రాజా కామరాజ్ ఈ సినిమా ను డైరెక్ట్ చేస్తున్నాడు. ప్రస్తు తం కోలీవుడ్ లో చాలా బిజీగా ఉండే హీరోయిన్లలో ఐశ్వర్య పేరు ముందే ఉంది. డైరెక్టర్ మణిరత్నం తాజాగా షూటింగ్ చేస్తున్న నవాబ్ సినిమాలో ఐశ్వర్య ఓ కీలక పాత్రం చేస్తోంది. ఈ మూవీలో ఆమె అరవింద్ స్వామి జ్యోతిక, శింబు, అరుణ్ విజయ్, అదితిరావ్ హైదరి వంటి హేమా హేమీలందరితో కలిసి నటించ బోతోంది.

బ్రాహ్మిణ్ భామగా డిజె గాళ్



డీజే - దువ్వాడ జగన్నాధం మూవీలో హీరో అల్లు అర్జున్ లవర్ పాత్రలోనే కనిపించింది పూజా హెగ్డే. కానీ ఈ చిత్రంలో ఆమెది ఫుల్ ఫ్లెడ్జెడ్ గ్లామర్ రోల్. డీజేలో ఆరబోసిన అందాలు ఈమెకు ఓ రేంజ్ ఇమేజ్ తెచ్చిపెట్టాయి. అలాగని వాటికే స్టిక్ అయిపోకుండా.. ఛాలెంజింగ్ పాత్రలకు సై అంటోంది ఈ బ్యూటీ. అప్పుడు బ్రాహ్మణ అబ్బాయితో ఆన్ స్క్రీన్ ప్రేమాయణం ఆడిన అనుభవంతో.. ఇప్పుడు పూర్తి స్థాయిలో తనే బ్రాహ్మల అమ్మాయి పాత్రలో నటించేస్తోంది. ప్రస్తుతం శ్రీవాస్ దర్శకత్వంలో బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా రూపొందుతున్న సాక్ష్యం చిత్రాన్ని పూర్తి చేసేస్తోంది పూజా హెగ్డే. ఈ చిత్రంలోనే ఆమె బ్రాహ్మిన్ భామగా కనిపించనుంది. ఈ రోల్ ను ఆమెను దృష్టిలో పెట్టుకునే డైరెక్టర్ డిజైన్ చేయడం విశేషంగా చెప్పుకోవాలి. అటు సాంప్రదాయాన్ని.. ఇటు కొత్త తరాన్ని మేళవించిన తీరుగా ఆమె పాత్ర ఉంటుందట. సాక్ష్యంలో పూజా హెగ్డే డ్రెస్సులు కూడా హైలైట్ అవుతాయని తెలుస్తోంది. వెస్ట్రన్.. ఇండియన్ స్టైల్స్ ను మిక్స్ చేసి.. నీతు లుల్లా డిజైన్ చేసిన కాస్ట్యూమ్స్ అద్భుతంగా ఉంటాయట. ఈ చిత్రం విడుదల తర్వాత పూజ కాస్ట్యూమ్స్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అవుతాయని అంటున్నారు. సాక్ష్యంతో పాటు మహేష్ బాబు- వంశీ పైడిపల్లి కాంబినేషన్ లోను.. ఎన్టీఆర్- త్రివిక్రమ్ కాంబోలో వస్తున్న మూవీలోను పూజా హెగ్డే హీరోయిన్ గా నటిస్తోంది.

ప్రభాస్ అలా ఎలా ఒప్పేసుకుంటాడు?



'బాహుబలి' లాంటి మెగా ప్రాజెక్టు తర్వాత ప్రభాస్ ఇమేజ్ ఎక్కడికో వెళ్లిపోయింది. ఆ ఇమేజ్ కు ఏమాత్రం తగ్గని స్థాయిలో 'సాహో' సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. దీని తర్వాత 'జిల్' ఫేమ్ రాధాకృష్ణ దర్శకత్వంలో ఓ సినిమా చేయడానికి కమిటయ్యాడు ప్రభాస్. ఇంకా ప్రభాస్ ఏదో బాలీవుడ్ సినిమా చేస్తాడన్న ప్రచారమూ జరిగింది. ప్రభాస్ కోసం ఇంకా చాలామంది స్టార్ డైరెక్టర్లు లైన్లో ఉన్నారు. ఇలాంటి తరుణంలో తమిళ డ్యాన్స్ డైరెక్టర్ రాజు సుందరం ప్రభాస్ తో ఓ సినిమా చేయడానికి ట్రై చేస్తున్నాడని.. కథ నచ్చడంతో యంగ్ రెబల్ స్టార్ కూడా ఆ సినిమాకు ఓకే చెప్పే అవకాశాలున్నాయని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కానీ నిజంగా ప్రభాస్ ఈ సినిమాకు ఓకే చెబుతాడా అంటే సందేహమే. ఎందుకంటే రాజు సుందరం ఇంతకుముందు తమిళంలో 'ఏగన్' అనే సినిమా తీశాడు. అది ఫ్లాప్ అయింది. అతను ఆ తర్వాత తెలుగులో 'కిరాక్ పార్టీ' చేయాల్సింది. కానీ స్క్రిప్టు దశలో సుందరం పని తీరు నచ్చక అతడికి టాటా చెప్పేశారు. ఇక డ్యాన్స్ డైరెక్టర్ టర్న్డ్ డైరెక్టర్ రాఘవ లారెన్స్ దర్శకత్వంలో ప్రభాస్ నటించిన 'రెబల్' ఫలితమేంటో తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభాస్.. రాజు సుందరంను ఎలా నమ్మి సినిమా చేస్తాడన్నది ప్రశ్నార్థకం. ప్రభాస్ కు ఇప్పుడున్న ఇమేజ్ ను డీల్ చేయడం రెగ్యులర్ డైరెక్టర్లకే కష్టం.

ప్రియాంక గౌనుపై రభస



స్టార్ హీరోయిన్ల హాట్ ఫొటో షూట్లు అప్పుడప్పుడు వివాదాస్పదం కావడం మామూలే. ప్రియాంక చోప్రా కూడా ఇందుకు మినహాయిం పేమీ కాదు. గతంలోనే ఆమె ఫొటో షూట్లు కొన్ని వివాదాస్పదమయ్యాయి. తాజాగా ఆమె చిత్రాలతో రూపొందిన క్యాలెండర్ ఒకటి వివా దం రాజేసింది. నిజానికి ప్రియాంక ఎప్పుడూ కనిపించేంత హాట్ హాట్ గా ఏమీ కనిపించలేదు ఈ ఫొటోల్లో. కొంచెం గ్లామరస్ గా మాత్రమే కనిపిస్తోందామె. కాకపోతే ఆ ఫొటోలు పొందు పరిచింది అస్సాం టూరిజం శాఖ రూపొం దించిన క్యాలెండర్లో కావడమే వివాదానికి కారణమైంది. ప్రియాంకను అస్సాం టూరిజంకు ప్రచార కర్తగా నియమించారు. హాలీవుడ్ స్థాయికి ఎదిగిన ప్రియాంకను అస్సాం పర్యాటక ప్రచారకర్తగా నియమించడం పట్ల అక్కడి ప్రభుత్వం గర్వంగా ప్రకటనలు చేస్తుండగా.. ప్రతి పక్ష కాంగ్రెస్ పార్టీ నేతలు మాత్రం విమర్శలు గుప్పిస్తున్నాయి. ప్రియాంకతో సంప్రదాయ దుస్తులు వేయించకుండా.. ఇలా గ్లామరస్ గౌన్లు వేయించడమేంటంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. దీని వల్ల అస్సాం రాష్ట్ర పరువు పోయిందంటూ పెద్ద ప్రకటనలే చేస్తున్నారు నాయకులు. ఐతే ప్రియాంక చోప్రా ప్రపంచ వ్యాప్తంగా పేరు సంపాదించిందని... ఆమె గ్లోబల్ స్టార్ అని అందుకే ఆమెను ప్రచార కర్తగా పెట్టుకున్నామని ఆమె డ్రెస్సింగ్ వల్ల అస్సాంకు చెడ్డ పేరంటూ ఏమీ రాదని అధికార భాజపా నేతలు అంటున్నారు.

కవితతో గుండె పిండేసిన రేణు



మనసు మీద పడే ముద్రలు కొన్ని అంత తేలిగ్గా పోవు. కొందరిని ఒకలా చూసే అభిమానం.. వారి పాలిట ఎంత శాపంగా మారుతుందో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ మాజీ సతీమణి రేణు దేశాయ్ ను చూస్తే ఇట్టే అర్థమవుతుంది. అధికారికంగా పవన్ కల్యాణ్ మాజీ భార్యగా రేణు మారిపోయినప్పటికీ.. పవన్ అభిమానులకు మాత్రం ఇప్పటికి వదినమ్మగా మిగిలిపోయింది. ఆ అభిమానం ఇప్పుడామె స్వేచ్ఛకు సంకెళ్లుగా మారింది. మూడో పెళ్లితో పవన్ తనదైన జీవితాన్ని తాను జీవించేస్తుంటే.. రేణు మాత్రం అందుకు భిన్నంగా జ్ఞాపకాల బందీఖానాలో జీవిస్తున్నారని చెప్పాలి. మరో పెళ్లి చేసేసుకొని.. మరో ఇద్దరు పిల్లల తండ్రిగా పవన్ ప్రమోషన్ పొందితే.. రేణు మాత్రం తన ఇద్దరి పిల్లలే ప్రపంచంగా బతుకుతోంది. సినిమాల్లో ఎంట్రీ.. అంతలోనే సంచలన విజయాలు.. ఆ వెంటనే పవన్‌తో సహజీవనం.. పిల్లలు.. పెళ్లి.. ఇలా చిత్ర విచిత్రంగా సాగుతున్న రేణు జీవితంలో విడాకుల పర్వం రావటం.. ఆమె తీవ్ర ప్రతికూల పరిస్థితుల్ని ఎదుర్కోవటం తెలిసిందే. ఒంటరిగా ఉండటం ఎంత కష్టమో.. ప్రాక్టికల్ గా అదెంత ప్రాబ్లమ్ అన్నది తాను తీవ్ర అనారోగ్యానికి గురైనప్పుడు చోటు చేసుకున్న ఉదంతాల గురించి ఆమె చెబితే.. అయ్యో పాపం అనకుండా ఉండలేని పరిస్థితి. అదే సమయంలో పవన్ మాజీ సతీమణిగా సంకెళ్లు వేసి.. ఆమె స్వేచ్ఛకు అభిమాన బంధీఖానాలో ఉంచేస్తున్న వైనం కొందరు తప్పు పడుతున్నా.. రేణు విషయంలో పవన్ అభిమానులు మాత్రం వెనక్కి తగ్గటం లేదు. మొత్తంగా గతమనే జ్ఞాపకాల్లో బతికేస్తున్న ఆమె తాజాగా మనసులోని భావాలకు అక్షర రూపం ఇచ్చారు. ఒక చిట్టి వీడియోలో తన భావోద్వేగాన్ని పంచుకునే ప్రయత్నం చేశారు. ఆవేదనతో కూడిన ఆమె భావోద్వేగం పవన్ అభిమానుల్ని మాత్రమే కాదు.. అందరి మనసుల్ని టచ్ చేసేలా ఉందని చెప్పక తప్పదు. టచ్చింగ్ గా ఉన్న ఆమె జ్ఞాపకాల వీడియోను ఆమె షేర్ చేశారు. అందులో ఏముందంటే..

"నా జ్ఞాపకాలన్నింటినీ చూసుకుంటు న్నాను. ఆయన మాటలు - పదాలు - ఆయన పేరు చెక్కిన కలం నా జ్ఞాపకాల్లో ఉన్నాయి. కమ్ముకున్న హిమం కరిగిపోయి మళ్లీ ఆ జ్ఞాపకాలు కళ్లెదుట నిలిచాయి. విధి ఎంత బలీయమైనది. మనసు లోతుల్లో పాతుకుపోయిన జ్ఞాపకాలన్నింటినీ మళ్లీ తట్టిలేపింది" "ఆ జ్ఞాపకాల్ని తిరిగి చూసుకుంటే తుప్పు పట్టిన కలం - దానిపై రాసుకున్న పేరు తుడిచిపెట్టుకుపోయాయి. ముక్కలైన హృదయం నేను రాసుకున్న లేఖల కాగితపు ముక్కలు కన్పించాయి" అంటూ రేణు తన చిట్టి కవితతో గుండెలు పిండేసింది. అయితే.. ఆమె రాసుకున్న జ్ఞాపకాలన్ని పవన్ కల్యాణ్ గురించేనన్న వ్యాఖ్యను పలువురు చేస్తున్నారు. ఆమె పోస్ట్ చేసిన పొట్టి వీడియో ఇప్పుడు వైరల్ గా మారింది.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**

సంచలన వార్తాపత్రిక
లీడర్ విశాఖ రూరల్
విశాఖపట్నం
శనివారం 24-2-2018

25న నవోదయ నమూనా పరీక్ష

రావికమతం, న్యూస్‌లీడర్: ఈ నెల 25న రావికమతం హైస్కూల్‌లో నవోదయ నమూనా పరీక్ష నిర్వహిస్తున్నట్లు రామానుజ ఇనిస్టిట్యూట్ మేథమెటిక్స్ అండ్ సైన్స్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆ రోజు 9 గంటలకు ఈ పరీక్ష 4, 5 తరగతుల విద్యార్థులకు నిర్వహిస్తామన్నారు. ఆసక్తి గల విద్యార్థులు రూ.100 చెల్లించి పాల్గనవచ్చునని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు రామచంద్రరాజు తెలిపారు.

తోటాడ పంచాయతీలో అధ్వానంగా పారిశుద్ధ్యం

రోడ్లపైనే ప్రవహిస్తున్న మురుగునీరు

రోగాల బారిన పడుతున్న ప్రజలు -పట్టించుకోని పంచాయతీ పాలకవర్గం



తోటాడలో రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

మునగపాక, న్యూస్‌లీడర్:
మండలంలోని తోటాడ పంచాయతీలో పారిశుధ్యం అధ్వానంగా తయారు అయింది. ముఖ్యంగా ఇక్కడగల గవర్ల అనకాపల్లి, తోటాడ ప్రాంతాల్లో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ నదులను తలపించే విధంగా ఉన్నాయి. ఇక్కడ మురుగునీటి కాలువలున్నా వాటిలోని చెత్తా చెదారం పేరుకుపోయి ఉంది. దీనిని తొలగించే కార్యక్రమం పంచాయతీ సిబ్బంది, పాలకవర్గం పట్టించుకోకపోవడంతో ఇళ్లలోని వాడుక నీరంతా రోడ్డుపైనే ప్రహిస్తుంది. దీంతో రాకపోకలు సాగించేందకుకూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువల్లోని పూడికలు చాలాకాలంగా తీయకపోవడంతో ఈ పరిస్థితి దాపురించింది. దీంతో మురుగు ఇళ్ల ముందే తాండవం చేయడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతుంది. అదే విధంగా ఈ ప్రాంతంలో మురుగునీరు పేరుకుపోవడంతో ఇటీవల ఈ ప్రాంతంలోని పలువురు డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధుల బారినపడిన సంఘటనలు చోటుకున్నాయి. అయినా సంబంధిత అధికారులుగానీ, పంచాయతీ వారుగానీ ఇప్పటి పట్టించుకున్న పాపాన పోలేదు. ఇక్కడ ఇంత దారుణంగా పరిస్థితి ఉండడంతో మరిన్ని వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని ఇక్కడ నివసిస్తున్న ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు, పంచాయతీ పాలకవర్గం స్పందించి తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుకుంటున్నారు.



గవర్ల అనకాపల్లిలో రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

ప్రత్యేక హోదా సాధనకు ప్రజల నుంచి ఉద్యమం

మాజీ మంత్రి, ఉత్తరాంధ్ర చర్చావేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ

చోడవరం, న్యూస్‌లీడర్
ప్రత్యేక హోదా సాధనకు రాజకీయ పార్టీల వల్ల కాకుండా ప్రజల నుంచి చైతన్యం రావాలని ఉత్తరాంధ్ర చర్చావేదిక కన్వీనర్, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అన్నారు. శుక్రవారం చోడవరం జవహర్‌క్లబ్ ఆవరణలో వివిధ కళాశాలల విద్యార్థులు, వివిధ పార్టీనాయకులతో జనఘోష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హోదా సాధనకు ప్రజల నుంచి ఉద్యమం రావాలని, రాజకీయ పార్టీల నాయకుల వల్ల సాధ్యం కాదన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజి ఇస్తామని హామీ ఇచ్చి ఇంత వరకు అమలు చేయలేదన్నారు. 15వేల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజిని కేంద్ర ప్రభుత్వం తక్షణం ప్రకటించాలని, ఆంధ్రప్రదేశ్‌ను కేంద్ర ప్రభుత్వం పన్నుల రాయితీతో కూడిన ప్రత్యేక హోదా మంజూరు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చి కొన్ని సంవత్సరాలు గడిచిన తర్వాత ప్రత్యేక ప్యాకేజి ఇస్తామన్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం సైతం అంగీకరించడంతో ప్రత్యేక ప్యాకేజి ఇస్తుందని ఇప్పటి వరకు ఎదురు చూసినా రాష్ట్ర ప్రజలకు నిరాశే మిగిలిందన్నారు. అయితే ప్రత్యేక ప్యాకేజి వలన రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చెందడంతో పాటు పరిశ్రమలు ఏర్పడి నిరుద్యోగులకు ఉపాధి కలుగుతుందన్నారు. తక్షణమే ప్రత్యేక హోదాను ప్రకటించాలని పార్టీలకు అతీతంగా ప్రజలంతా కలిసి ఉద్యమించాలన్నారు. అలాగే విశాఖపట్నం రైల్వేజోన్ తక్షణమే ఏర్పాటు చేయాలని, దీని వల్ల రవాణా సౌకర్యం మెరుగుపడి నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించడంతో పాటు మన రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. గిరిజన విద్యవిశ్వవిద్యాలయం ఉత్తరాంధ్రలో ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే హైకోర్టు బెంచ్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని విశాఖ మెట్రోరైలు పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు పనులను వెంటనే ప్రారంభించాలని, రాష్ట్ర బడ్జెట్‌లో ఉత్తరాంధ్రకు 15శాతం నుండి 20శాతం వరకు నిధులు కేటాయించాలన్నారు. ప్రత్యేక హోదా వస్తే ఇవన్నీ వస్తాయన్నారు. విద్యార్థులకు కొంత మేర అవగాహన ఉన్నప్పటికీ వీటిని సాధిస్తే కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించేందుకు నియోజకవర్గ కేంద్రంలో జనఘోష కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. అంతకు ముందు పొత్తూరు జంక్షన్‌లో మానవహారంగా ఏర్పడి ప్రత్యేక 2దా సాధనకు వెంటనే కేంద్ర ప్రభుత్వం హామీ ఇవ్వాలని నినాదాలు చేశారు. అనంతరం పాదయాత్రగా జవహర్‌భవన్‌కు చేరుకున్నారు. అక్కడ వివిధ పార్టీల నాయకులు, పలు కళాశాల విద్యార్థులతో మాట్లాడిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మలసాల కిశోర్, చీడికాడ జెడ్పీటీసీ సత్యవతి, జనార్ధనరావు, సిపిఎం నాయకుడు అప్పలరాజు, కాంగ్రెస్ నాయకులు శ్రీను, వైసిపి నాయకులు ఆనంద్, బద్దేటి సూర్యనారాయణ, జగన్, వివిధ మండలాల నాయకులు, పట్టణంలోని విద్యార్థి, ఉషోదయ, గాయత్రి కరస్పాండెంట్, పలు పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉత్తరాంధ్ర చర్చావేదిక కన్వీనర్, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ

దారకొండకు తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు

సీలేరు, న్యూస్‌లీడర్:
జీకే వీధి మండలం దారకొండ రామాలయం గ్రౌండ్‌వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభకు సుమారు 3వేల మంది కాంగ్రెస్ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి, డీసీసీ అధ్యక్షులు పసుపులేటి బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రాభివృద్ధి కుంటుపడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీలేరు, దారకొండ, గుమ్మరేవుల, దారకొండ పంచాయతీల్లో కాంగ్రెస్ హయాంలో ఎంతో అభివృద్ధి చేపట్టామన్నారు. సీలేరులో ఐటీఐ, జూనియర్ కాలేజీ, ప్రభుత్వ ఆసుపత్రి, బాలికల పాఠశాల, దారకొండ నుంచి గుమ్మరేవులరోడ్డు కమ్యూనిటీ హాలు దుప్పలవాడలో కరెంటు సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. టీడీపీ ప్రభుత్వం ఇంతవరకు గిరిజనులకు ఎటువంటి గృహాలు మంజూరు చేయలేదన్నారు. రహదారులు, తాగునీరు వంటి కనీస అవసరాలుకూడా టీడీపీ హయాంలోనే జరగలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన కారణంగా కాంగ్రెస్ ఓటమి చవిచూసిందతప్ప టీడీపీఖ ప్రజలకు మోజు లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

'అమ్మ నాన్నలకు అనంతకోటి వందనాలు'

నర్సీపట్నం, న్యూస్‌లీడర్
నర్సీపట్నం శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో "అమ్మ నాన్నలకు అనంతకోటి వందనాలు" కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంస్థ ప్రిన్సిపాల్ మండ సూర్యనారాయణమూర్తి జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తల్లి దండ్రుల గొప్పదనాన్ని వివరిస్తూ ఉమ్మడి కుటుంబం యొక్క ఉపయోగాలను, ప్రాముఖ్యను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు., అంతరించిపోతున్న సంబంధ భాంద్యవ్యాలు, ఉమ్మడి కుటుంబ విధానాలు పునరుద్ధరించేందుకు స్మార్ట్‌లివింగ్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల ఫ్యామిలీ బ్లిస్ పేరిట విద్యార్థులకు పలు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులు, అమ్మమ్మ, తాతయ్యలకు కాళ్లు కలిగి పాదపూజ చేసి ఆశీర్వచనాలు తీసుకున్నారు. సభలో పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యార్థులు చేసిన కృత్యాలు ప్రసంగాలు మనసుకు హత్తుకున్నాయని ఈ రోజును తాము జీవితంలో మర్చిపోలేమంటూ కంటతడి పెట్టుకున్నారు. చిన్నారులకు బహుమతిలిచ్చి కౌగిలింతల్లో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో డీన్ సిహెచ్.సంతోష్, ఇన్‌చార్జ్ సురేంద్ర, ప్రైమరీ ఇన్‌చార్జ్ మైథిలి, ప్రీప్రైమరీ ఇన్‌చార్జ్ సత్యప్రభ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, భారీ సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యార్థులు

సంపూర్ణ పారిశుద్ధ్యానికి సహకరించాలి

గొలుగొండ, న్యూస్‌లీడర్
ప్రతి ఒక్కరూ సంపూర్ణ పారిశుద్ధ్యానికి సహకరించాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ అన్నారు. మండలంలో కొత్తపయల్లవరంలో గురువారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. గ్రామంలో సంపూర్ణ పారిశుధ్యానికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారాన్ని అందించాలన్నారు. బహిరంగ మల విసర్జన రహిత గ్రామంగా మార్పు చేయడానికి ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సువర్ణరాజు, సర్పంచ్ జల్లి కొండమ్మ, ఎంపిటిసి శెట్టి వరహాలమ్మ, ఐసిడిఎస్ అదనపు పిఒ జివి.రమణి, ఎంఇఒ నాగేంద్ర, గ్రామ పెద్దలు కొల్లు రాంబాబు పాల్గొన్నారు.

కుచించుకు పోతున్న అంగన్‌వాడీ భవనం

పరిశీలించిన ఎంపీపీ గౌరిలక్ష్మి



అంగన్‌వాడీ కేంద్రంను పరిశీలిస్తున్న ఎంపీపీ గౌరిలక్ష్మి

మునగపాక, న్యూస్‌లీడర్:
మండలంలోని పాత నాగవరంలో గ్రామంలోగల అంగన్‌వాడీ కేంద్రం భవనం నిర్మించి ఏడాది తిరగకముందు భవనంలోని ఫ్లోరింగ్ కిందకు దిగిపోయింది. దీంతో ఈ కేంద్రంలోని పిల్లలకు ఇబ్బందులు తప్పడంలేదు. భవనం నిర్మించి ఏడాదికూడా గడవక ముందే భవనం ఈ పరిస్థితిలో ఉండంటే మరి దీనిని నిర్మించిన కాంట్రాక్టర్ తీరు, దీనిని పర్యవేక్షించిన అధికారుల తీరు ఏ విధంగా చెప్పకోవచ్చు. ఈ భవనాన్ని ఎంపీపీ దాసరి గౌరిలక్ష్మి శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించేందుకు విచ్చేశారు. దీనిలో భాగంగా ఇక్కడి భవనం పరిస్థితిని చూసి ఆశ్చర్యపోయారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆమె తెలిపారు. ఏడాది గడవక ముందే భవనం ఈ దుస్థితికి చేరుకోవడం చాలా బాధాకరమని, దీనిపై తగిన చర్యలు తీసుకునేలా అధికారులతో చర్చిస్తామన్నారు. అలాగే కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. పిల్లలకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. పిల్లలకు అందుతున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి అప్పారావు, ఆశా వర్కర్, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ కరుణ తరంగణి చెక్కులు పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న చైర్మన్ రమణారావు

కశింకోట, న్యూస్‌లీడర్:
మృతి చెందిన ఆర్ఈసీఎస్ వినియోగదారుల కుటుంబాలకు అందించే ఎన్టీఆర్ కరుణ తరంగణి చెక్కులను శుక్రవారం ఆర్ఈసీఎస్ చైర్మన్ మలసాల రమణరావు చేతులమీదుగా పంపిణీ చేశారు. కశింకోట సెక్షన్ కార్యాలయంవద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో 30 మందికి ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున మొత్తం లక్షా50వేల రూపాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మలసాల రమణారావు మాట్లాడుతూ సంస్థలో పనిచేసే అధికారులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పనిచేయాలన్నారు. అలాగే వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేగి గోపీకృష్ణ, ఏఈ ప్రకాష్, డీపీ కోటి, పంచదార్ల సూరిబాబు, వేగి వెంకటరావు, ఆదారి నర్సింగరావు, సిదిరెడ్డి సూర్యనారాయణ, నాగరాజు, మలసాల కుమర్‌రాజా తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడి సంతోషిమాత ఆలయం



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మాడుగుల, న్యూస్‌లీడర్:
మండలంలోని కేజేపురం జంక్షన్‌లో శుక్రవారం ఉదయం శ్రీ సంతోషిమాత ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ చైర్మన్ కాళ్ల అమ్మతల్లి నాయుడు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కశింకోటకు చెందిన పెంటకోట రవీంద్ర, పుష్పలత దంపతులు 17వారాలపాటు ఉద్యాపక ప్రత్యేక పూజలు నిర్వహించి 18వ వారం పూర్తిచేశారు. ఈ సందర్భంగా ఆలయానికివచ్చే భక్తులకు పెంటకోట రవీంద్ర దంపతులు అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కేజేపురంతోపాటు చుట్టుపక్కల గ్రామాలకుచెందిన మహిళలు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు.

'న్యాయవాదుల చర్య అమానుషం'

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: కర్నూలు జిల్లా న్యాయవాదులను అరెస్టు చేయడం ప్రభుత్వం తీసుకున్న చర్య అమానుషమని న్యాయవాది, ఎక్స్ బార్ మెంబర్, బీజేపీ మండల మాజీ సెక్రటరీ బివీఎస్ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ చర్య న్యాయ వ్యవస్థకు గొడ్డలిపెట్టు అని పేర్కొన్నారు. వెనుకబడిన ప్రాంతంగా ఉన్న రాయలసీమకు హైకోర్టు ఏర్పాటు చేయడంలో తప్పులేదని, అలాగే ఒక హైకోర్టు బెంచిని ఉత్తరాంధ్ర రాజధాని అయిన విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలన్నారు. అన్ని కార్యాలయాలను అమరావతిలో ఏర్పాటు చేయడం భావ్యం కాదని, ఇది అభివృద్ధికి అడ్డుపడుతుందని న్యాయవాది బివీఎస్ ప్రసాద్ అభిప్రాయపడ్డారు.

ఎం.కోడూరులో పారిశుధ్య పనులపై పంచాయతీ సభ్యుల ఆగ్రహం


మాడుగుల, న్యూస్‌లీడర్: మండలంలోని ఎం.కోడూరు గ్రామంలో గత ఐదారు నెలల నుంచి మురికి కాలువల్లో పూడికతీత పనులు చేయడంలేదని గ్రామానికి చెందిన 1,2,3,4 వార్డు సభ్యులు పదాల అప్పలనాయుడు, కలిమి కాసులమ్మ, బుడతల రమణమ్మ, చీరాల పద్మలు ఆరోపించారు. పంచాయతీ సిబ్బంది పూర్తిగా పట్టించుకోవడంలేదని, రాత్రిపూట లైట్లుకూడా వెలగడంలేదని వారు విలేకరులకు తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళుతున్నామన్నారు. కాలువల్లో పూడికతీత తీయకపోవడం వల్ల దోమలు బాగా పెరిగిపోయి అనారోగ్యం పాలవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



పశువులకూ ఆధార్

బిల్లలోని నంబర్ ఆధారంగా ఆన్‌లైన్‌లో పశువు పూర్తి సమాచారం

రావికమతం, న్యూస్‌లీడర్: మనుషులకే కాదు...పశువులకూ ఆధార్ నెంబర్ కేటాయించే వినూత్న కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. పశు సంజీవని పథకంలో భాగంగా ఇనాఫ్ పేరుతో పాడి ఆవులు, గేదెలకు 12 అంకెలతో కూడిన పసుపురంగు బిల్ల(ట్యాగ్)ను అమర్చే కార్యక్రమానికి గత ఏడాది జూన్‌లో కేంద్రం శ్రీకారం చుట్టింది. ఇనాఫ్ పేరుతో మొబైల్ యాప్‌ను కూడా రూపొందించి కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియపరుస్తోంది. ట్యాగ్‌లోని 12 అంకెల ఆధారంగా పశువు పూర్తి సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఆ పశువు ఎప్పుడు ఎక్కడ పుట్టింది, ఏ జాతికి చెందినది. దాని యాజమాని ఎవరు, ఇంత వరకు ఎన్ని ఈతలు ఈనింది. ఎన్ని పాలు ఇస్తుంది. ఏమైనా జబ్బులు సోకి చికిత్స పొందినదా, ఎంత విలువ చేస్తుంది ఇలా పశువులకు సంబంధించి పూర్తి సమాచారం అందులో పొందుపరుస్తారు. ఎవరైనా పశువును కొనాలనుకుంటే దానికున్న నంబర్ ఆధారంగా పెద్దగా వ్యయప్రయాసాలు లేకుండానే ఆన్‌లైన్‌లో వివరాలు తెలుసుకోవచ్చు. ఈ పథకం పూర్తిస్థాయిలో అమలైతే పశువుల చోరీకి, వాటిని చూపించి అక్రమ పద్ధతిలో రాయితీలు, బీమా పొందటం కుదరదని అలాంటి వాటికి బ్రేక్ పడటం ఖాయమంటున్నారు. పశువులకు సోకే వ్యాధుల నివారణకు మందులు, పోషక విలువలు కలిగిన దాణా, పశుగ్రాసం బీమా సాయం ఇక మీదట పశువుకు తగిలించిన బిల్లలోని నంబర్ ఆధారంగానే జరుగుతాయని అధికారులు తెలిపారు. పరిమితికి మించి మందులు, దాణా, పశు గ్రాసం యాజమాని పొందే అవకాశం ఉండదు. బీమా సాయం కూడా ఒకసారి మించి తీసుకునే వీలుండదు.



పొద్దు తిరుగుడు పువ్వు పంటపై రైతుల అవగాహన



పొలంబడి కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

మునగపాక, న్యూస్‌లీడర్:
మండలంలోని చూచుకొండ గ్రామంలో పంటపొలాల్లో రైతులకు పొద్దు తిరుగుడు పువ్వు పంటపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాధికారిణి సీహెచ్ నాగసాయి పావని ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. రైతులకు పంటపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు, సలహాలు అందజేశారు. దీనిలో భాగంగా తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి ఏ విధంగా సాధించాలి, మిత్ర పురుగును ఏ విధంగా సంవరక్షించుకోవాలి, పక్షుల బెడద నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు నాగసాయి పావని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోనే మస్కా పనులు

పాడేరు, న్యూస్‌లీడర్:
ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సిన టెండరు పనులు అధికారుల పర్యవేక్షణా లోపం వనల లోపభూయిష్టంగా జరుగుతున్నాయి. మండలకేంద్రంలోనే పరిస్థితి ఇలా ఉంటే మారుమూల ప్రాంతాల్లో జరిగే పనులు ఎంత పారదర్శకంగా జరుగుతాయనే సందేహాలు వ్యక్తమవు తున్నాయి. పాడరు మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖకు సంబందిం చిన భవనం ఏడాదిన్నర కాలంగా టెండరు ప్రక్రియ ముగించుకున్నప్పటికీ నిర్మాణానికి నోచుకోలేదు. అయితే ఇటీవల కాలంలో బాలారిష్టాలను దాటుకుని నిర్మాణానికి కావలసిన అనుమతులు లభించడంతో గుత్తేదారు నిర్మాణపు పనులను ప్రారంభించారు. అయితే ఈ పనుల పర్యవేక్షణ విశాఖనుండి జరుగుతుండడంతో పనులు ఇష్టారాజ్యంగా జరుగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. భవనానికి సంబందించి ఫ్లింత్‌బీమ్ వేయడానికి సిద్ధం చేస్తుండగా ఫౌండేషన్ ఏవిధంగా వేసినా భవనానికి ఎటువంటి ఇబ్బంది ఉండదనే వాదన ఇక్కడ వినిపిస్తోంది. ఈ విషయమై గుత్తేదారుని ప్రశ్నించగా మట్టిమీద కాకుండా మెటల్‌పై ఫ్లింత్‌బీమ్ వేయడం మంచిదనే ఉద్దేశ్యంతో మాస్ కాంక్రీట్ వేసామని చెబుతున్నారు. ఇందుకు సంబందించిన ప్రమాణాలు (1.4.8) పాళ్లు వేయాల్సి ఉందని చెబుతున్నారు. అయితే ఈ ప్రమాణాలు ఇక్కడ పాటింపబడ్డాయా లేదానే విషయం మాత్రం ధృవీకరించలేకపోవడం గమనార్హం. ఈ విషయమై వ్యవసాయశాఖ ఎ.డి.ని సంప్రదించగా పక్కనే భవన నిర్మాణమవుతున్నా ఈ నిర్మాణపు వ్యవహారం అంతా వ్యవసాయ శాఖ ఇంజనీరింగ్ అధికారులదేనని చెప్పుకొచ్చారు. ఇదే విషయమై సంబధిత శాఖ డి.ఇ.ఇ.ని వివరణ కోరగా పనులు పారదర్శకంగానే జరుగుతున్నాయని, సంబందిత అసిస్టెంట్ ఇంజనీర్ పనులకు హాజరవుతున్నారని తెలిపారు. నిర్మాణ పరంగా లోపాలుంటే వాటిని సవరించే దిశలో చర్యలు చేపతామని పేర్కొన్నారు.



ఫ్లింత్‌బీమ్ అడుగున వేసిన నాణ్యతలేని మెటల్ కాంక్రీట్

ప్రముఖ చిత్రకారుడు సత్యనారాయణకు ఘన సత్కారం


మునగపాక, న్యూస్‌లీడర్: ప్రముఖ చిత్రకారుడు, గురుస్వామి సంబారు సత్యనారాయణ(స్వాతీ ఆర్ట్స్)దంపతులను అయ్యప్పస్వామి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో దేవాలయ ప్రాంగణంవద్ద ఘనంగా సత్కరించారు. సత్యనారాయణ ఆర్టీసీలో పనిచేస్తూ పదవి విరమణ చేయడంతో మునగపాక పెద్ద మదుంవద్దగల అయ్యప్ప దేవాలయంవద్ద గ్రామస్థులు, స్నేహితులు సత్కరించారు. సత్యనారాయణ సుమారు 20 ఏళ్లుగా అయ్యప్ప మాలధారణ వేసుకొని అయ్యప్ప ఆలయంవద్ద ప్రతీ ఏడాది నిర్వహించే భారీ అంబలం పూజకు అందరినీ ఆకర్షించే సెట్‌కూడా తయారు చేస్తుంటారు. ఆయన అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మొల్లేటి సత్యనారాయణ, పెంటకోట రాము, బి.శివకిరణ్, ఆదారి కాశీబాబు, వేగి వీరునాయుడు, వెలగా శ్రీను, ఆదారి కన్నారావు ఉన్నారు.



సత్యనారాయణ దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

ఈ చెట్టే గిరిజనుల బస్‌షెల్టర్

మాడుగుల, న్యూస్‌లీడర్:
గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయాలని ఆ ప్రాంత గిరిజనులు కోరుతున్నారు. మండలంలోని దిబ్బారు, ఎల్ పొన్నవోలు, జి.కొత్తపల్లి, రావిపాలెం, సిరిపురం, మల్లిపాడు, చిలకమామిడి, తేరిబంద గ్రామాలకు చెందిన గిరిజనులు, విద్యార్థులు ఇదేదారిలో ప్రయాణాలు సాగిస్తారు. బస్‌షెల్టర్ ఏర్పాటు చేయక పోవడంతో ఈ చెట్టునీడన కూర్చొని ప్రయాణాలు సాగిస్తున్నారు. ఇప్పటికైన ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని గిరిజనులు కోరుతున్నారు.



చెట్టుకింద కూర్చున్న గిరిజనులు